




# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 39 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 2 నవంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-




## ఇస్రో భారీ ప్రయోగం

- భారీ ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో సిద్ధమైంది
- 4,410 కిలోల అత్యంత బరువైన సీఎమ్ఎస్-3 ఉపగ్రహం నేడు కక్ష్యలోకి..
- 'బాహుబలి' ద్వారా అమలుచేసిన అతిపెద్ద మిషన్లలో ఇది ఐదోవది కానుంది
- ప్రతిష్ఠాత్మకమైన చంద్రయాన్-3 మిషన్ ఇందులో ఒకటి.

6

## సాయుధ పోరాటం.. విఫల మార్గం

- పరిస్థితులు మారాయి.. ప్రధాన స్రవంతిలో కలవండి
- మావోయిస్టులకు మల్లోజుల వీడియో సందేశం

# గుడి మెట్లపై దారుణం



- శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట
- 9 మంది మృతి.. 25 మందికి తీవ్ర గాయాలు
- మృతుల్లో ఎనిమిది మంది మహిళలు, బాలుడు
- కార్తిక ఏకాదశి సందర్భంగా 15వేల మంది రాక
- వెళ్లడానికి, తిరిగి రావడానికి ఒకటే దారి కావడంతో ప్రమాదం
- ఆలయం మెట్ల మార్గంలో తొక్కిసలాట



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**
శ్రీకాకుళం జిల్లాలో ఘోర విషాదం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది మరణించగా, 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఎనిమిది మంది మహిళలు, ఓ బాలుడు ఉన్నారు. కార్తిక ఏకాదశి సందర్భంగా స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో ఉదయం నుంచి ఆలయం కిటకిటలాడింది. భక్తులంతా ఒకేసారి ఆలయంలోకి ప్రవేశించే క్రమంలో ఉదయం 11.45 గంటలకు తోపులాట జరిగి.. అది తొక్కిసలాటకు దారితీసింది. హరిముకుంద పండా అనే వ్యక్తి నిర్మించిన - మిగతా2లో



# వాళ్లది రక్తపాతం.. మాది జలపాతం



- సుపరిపాలనకు సహకరించండి
- ఐదేళ్ల విధ్వంసకర పాలనను గాడిలో పెడుతున్నాం
- దేన్నైనా వాయిదావేస్తా.. పింఛన్లను మాత్రం ఆపను
- వైసీపీ ఫేక్ పార్టీ.. తప్పుచేసినోళ్లు తప్పించుకోలేరు
- టెక్నాలజీ సాయంతో తుఫాన్‌ను ఎదుర్కొన్నాం
- నాడు టెలికాం విప్లవం తెచ్చా.. నేడు నాది ఏఐ బాట
- ఇప్పటికే రాష్ట్రానికి 10 లక్షల కోట్ల పెట్టుబడులు
- రాయలసీమకు రాబోయే కాలంలో మరిన్ని కంపెనీలు
- సత్యసాయి ఉత్సవాలు ఘనంగా జరిపిస్తాం
- సత్యసాయి జిల్లా పెద్దన్నవారిపల్లి ప్రజావేదికలో సీఎం
- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్ల పంపిణీ

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**
సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే అజెండాగా పనిచేస్తున్న ప్రభుత్వానికి సహకరించాలంటూ ప్రజలను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. "గుజరాత్‌లో ఒకే పార్టీ ప్రభుత్వం 25 ఏళ్లుగా అధికారంలో ఉంది. అందుకే అక్కడ అభివృద్ధి సజావుగా సాగుతోంది. మన రాష్ట్రంలో నేను సీఎంగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని గత వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసింది. ఐదేళ్లపాటు ధ్వంసమైన వ్యవస్థలను మేమిప్పుడు గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నాం' అని వివరించారు. సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా.. శ్రీసత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం తలుపుల మండలం పెద్దన్నవారిపల్లిలో శనివారం నిర్వహించిన ప్రజావేదికకు చంద్రబాబు హాజరయ్యారు. ముందుగా మేడా - మిగతా2లో



### అనుకోకుండా పెద్దఎత్తున భక్తులు రావడంతోనే తొక్కిసలాట

- మృతుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.17 లక్షల చొప్పున ఆర్థికసాయం
- తీవ్రంగా గాయపడిన ఒక్కొక్కరికి రూ.3.50 లక్షలు
- ప్రైవేటు ఆలయాలపై నిరంతర పర్యవేక్షణ
- తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి నారా లోకేశ్

2

## తొక్కిసలాట కలచివేసింది



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**
కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కి సలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. 'కార్తిక ఏకాదశి సంద ర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట మూలంగా తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను. ఈ విషాదకర ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొం టుంది. ఆలయాల్లో క్యూలైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవదాయ శాఖ అ?ధికారులకు సూచిస్తున్నాం. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలి' అని పవన్ పేర్కొన్నారు.



# నక్సలిజం త్వరలోనే అంతం

- మావోయిస్టుల సిద్ధాంతంతో అధోగతే
- వారు లొంగిపోతుండటం శుభపరిణామం
- రాజ్యాంగాన్ని స్వీకరించి, శాంతి మార్గంలో నడుస్తుండటం హర్షణీయం
- ఛత్తీస్‌గఢ్ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడి
- రాష్ట్ర అసెంబ్లీ నూతన భవనం ప్రారంభం

6

## ఉచిత పంటల బీమాతో రైతులకు శ్రీరామ రక్ష

- అది రద్దు చేయడం బెటర్ మేనేజ్‌మెంట్ అవుతుందా బాబూ?
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజం
- మోంథా తుపానుతో సుమారు 15 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం.. బీమాలేని ఆ రైతులకు దిక్కెవరు?
- మా హయాంలో ఉచిత పంటల బీమాతో 54.55 లక్షల మంది రైతులకు రూ.7,802 కోట్ల పంట నష్ట పరిహారం
- ఇప్పుడు సొంతంగా ప్రీమియం కట్టుకోవడంతో కేవలం 19 లక్షల మంది రైతులే పంటల బీమా పరిధిలోకి
- మరి మిగిలిన రైతుల పరిస్థితి ఏమిటి బాబూ?
- ఆర్బీకేలు నిర్వీర్యం.. ఈ -క్రాప్, ఇన్‌పుట్ సబ్సిడీని నీరుగార్చారు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**
మోంథా తుపాన్ మేనేజ్‌మెంట్‌లో సీఎం చంద్రబాబు మాటలు పిట్టల దొరని మైమరపిస్తున్నాయని వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రైతులకు శ్రీరామరక్షలా నిలిచే ఉచిత పంటల బీమాను రద్దు చేయడం.. ఆర్బీకేల నిర్వీర్యం.. ఈ -క్రాప్ వ్యవస్థ, ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే ఆ సీజన్‌లోనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే విధానాన్ని నీరుగార్చి రైతు - మిగతా2లో



# ఉచిత పంటల బీమాతో రైతులకు శ్రీరామ రక్ష

-మొదటిపేజీ తరువాయి

వెన్ను విరగ్గొట్టడం బెటర్ మేనేజ్‌మెంట్ అవుతుందా? అని సీఎం చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. తుపానులైనా.. వరదలైనా.. కరువైనా.. వైపరీత్యాల నుంచి రైతులను ఆదుకోవడంలో ప్లానింగ్ అంటే ఇదీ అని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసి భరోసాగా నిలిచిందని గుర్తుచేస్తూ శనివారం తన 'ఎక్స్' ఖాతాలో వైఎస్ జగన్ పోస్టు చేశారు. అందులో ఆయన ఏమన్నారంటే.. ' చంద్రబాబు గారూ.. తుపాను పరిస్థితులను గొప్పగా మేనేజ్‌మెంట్ చేశానంటూ మీకు మీరే గొప్పలు చెప్పుకోవడం పిట్టలదొర మాటల్లా ఉన్నాయి. తుపానైనా, వరదలైనా, కరువైనా.. అలాంటి వైపరీత్యాల వల్ల నష్టపోకుండా, రైతు కుటుంబాలకు శ్రీరామ రక్షగా, భద్రతగా నిలిచే ఉచిత పంటల బీమా పథకాన్ని రద్దు చేయడం బెటర్ మేనేజ్‌మెంట్ అవుతుందా? మీరు అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా రద్దు చేసి రైతుల గొంతు కోయడం వాస్తవం కాదా? ఇది మీ తప్పిదం కాదా? మోంథా తుపాను కారణంగా సుమారు 15 లక్షల ఎకురాయిల్లో పంటలకు నష్టం వాయిటిల్లింది. పంటల బీమాయిలేని ఇంత మంది రైయితులకు ఇప్పుడు దిక్కెమిురు? మరి మీది ఏరకంగా మంచి మేనేజ్‌మెంట్ అవుితుంది?

' మా ప్రభుత్వ హయాంలో 84.8 లక్షల మంది రైతులు ఉచిత పంటల బీమా పరిధిలో ఉన్నారు. ఇందులో 54.55 లక్షల మంది రైతులు రూ.7,802 కోట్ల మేర పంట నష్ట పరిహారం అందుకున్నారన్నది వాస్తవం కాదా? ఇలాంటి విపత్తుల వేళ 'ఉచిత పంటల బీమా' రైతులకు శ్రీరామరక్ష కాలేదా?

' ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తమకు తాముగా ప్రీమియం కట్టుకోవడంతో కేవలం 19 లక్షల మంది రైతులు మాత్రమే పంటల బీమా పరిధిలో ఉన్నారు. ఇక మిగిలిన రైతుల పరిస్థితి ఏమిటి? అయినా సరే మీరు అద్భుతంగా పని చేశానని చెప్పుకోవడానికి సిగ్గుగా లేదా? వీరందరికీ గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాదిరిగా ఈ%–%క్రాప్, ఉచిత పంటల బీమా జరిగి ఉంటే ఈ విపత్తు సమయంలో ఎంతో భరోసాగా ఉండేది కదా?

' మీ 18 నెలల కాలంలో సుమారు 16 సార్లు ప్రతికూల వాతావరణం, వైపరీతాల్యలతో రైతులు నష్టపోయారు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని బకాయి పెట్టారు! ఒక్క పైసా కూడా పంట నష్ట పరిహారం కింద ఇవ్వలేదు. మరి మీరు చేసింది మంచి మేనేజ్‌మెంట్ ఎలా అవుతుంది?

' ఆర్బీకేలను నిర్వీర్యం చేశారు. ఈ %–% క్రాప్ వ్యవస్థను, ఏ సీజన్‌లో నష్టం జరిగితే ఆ సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే విధానాన్ని నీరుగార్చారు. ఉచిత పంటల బీమాను రద్దు చేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో పంటల పెట్టుబడికి తోడుగా నిలిచిన 'రైతు భరోసా' స్కీమ్‌ను మీరు రద్దు చేశారు. అన్నదాతా సుఖీభవ కింద ఏటా రూ.20,000 చొప్పున ఈ రెండేళ్లకు రూ.40,000 ఇవ్వాల్సి ఉండగా చివరకు కేవలం రూ.5,000 మాత్రమే ఇచ్చి రైతుల వెన్ను విరగ్గొట్టారు. ఇది మంచి ప్లానింగ్ అంటారా? మీకు ప్లానింగ్ ఉంటే ఇలా చేస్తారా?

' తుపాను పరిస్థితులను మీరు గొప్పగా మేనేజ్ చేసి ఉంటే 8 మంది ఎందుకు చనిపోయారు? ఇంత దారుణమైన ప్లానింగ్ వల్ల చనిపోయినా, రైతులు మరణించినా మీలో ఏ కోశానా మంచి చేయాలన్న ఉద్దేశం కనబడదు. అన్నీ అబద్ధాలే. అన్నీ లేనిపోని గొప్పలు చెప్పుకోవడమే.

**ప్లానింగ్ అంటే ఇదీ..!**

' దశాబ్దాలుగా వ్యవసాయ రంగంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారంగా మా ప్రభుత్వంలో విప్లవాత్మక నిర్ణయాలు!

' దేశంలోనే తొలిసారిగా ఆర్బీకేల ఏర్పాటు. విత్తనం నుంచి పంట విక్రయం దాకా రైతులకు అండగా, వారి చేయిపట్టుకుని నడిపించే వ్యవస్థ.

' ప్రతి గ్రామంలో అగ్రికల్చర్ అసిస్టెంట్, గ్రామ%–%వార్డు సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థతో ఆర్బీకేలను మిళితం చేయడం.

' దేశంలోనే తొలిసారిగా ఉచిత పంటల బీమాతో రైతుకు భరోసా. మళ్లీ సీజన్ వచ్చే నాటికి రైతుల చేతికి పంట నష్టపరిహారం.

' ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే, ఆ సీజన్ ముగిసేలోగా రైతుకు ఇన్‌పుట్ సబ్సిడీ.

' దేశంలోనే తొలిసారిగా రైతు సాగుచేసే ప్రతి పంటనూ ఈ%–%క్రాప్ చేయడం. పంట నష్టం జరిగితే శరవేగంగా ఎన్యుమరేషన్ పూర్తి చేసి ఈ%–%క్రాప్ డేటా ఆధారంగా రైతులను ఆదుకోవడం.

' రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ద్వారా సీఎం యాప్ (కాంప్రహెన్సివ్ మానిటరింగ్ ఆఫ్ అగ్రికల్చర్, ప్రైస్, అండ్ ప్రొక్యూర్‌మెంట్)తో గిట్టుబాటు ధరలు రాని రైతులను ఆదుకోవడం. వెంటనే ఆర్బీకేల పరిధిలో పంటల కొనుగోలు చేస్తూ వారికి అండగా నిలవడం.

' ప్లానింగ్ అంటే ఇదీ చంద్రబాబూ! వీటన్నింటినీ మీరు పథకం ప్రకారం నాశనం చేశారు. మరి మీది మంచి మేనేజ్‌మెంట్ ఎలా అవుతుంది? మీది ముమ్మాటికీ ఇన్ సెన్సిట్ అండ్ ఇన్ కాంపిటెంట్ గవర్నెన్స్. మీది మంచి ప్లానింగ్, మంచి మేనేజ్‌మెంట్ అని చెప్పుకుంటున్నారంటే దాని అర్థం.. లేని దానికి గొప్పలు చెప్పుకోవడం, ఫోటో షూట్లు, పబ్లిసిటీ మాత్రమే!!

# వాళ్లది రక్తపాతం..మాది జలపాతం

-మొదటిపేజీ తరువాయి

రెడ్డెమ్మ ఇంటికి వెళ్లి, ఆమెకు వితంతు పింఛన్‌ను ఆయన పంపిణీ చేశారు. అదే గ్రామానికి చెందిన మేడా మల్లయ్యకు వృద్ధాప్య పింఛన్ అందించారు. వారి కుటుంబాల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వద్దకు చేరుకుని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..

**పేదల పెన్నిధి.. పీ-4**

"నేను ఏ కార్యక్రమాన్నైనా వాయిదా వేస్తానుగానీ, ఒకటో తేదీన పేదలకు పింఛన్లు ఇచ్చే కార్యక్రమాన్ని మాత్రం ఆపబోను. ఏడాదికి పింఛన్ల కోసం రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం పింఛన్ల కోసమే రూ.50,764 కోట్లు వెచ్చించాం. ఇది దేశంలోనే ఒక రికార్డు. ఇందులో 59 శాతం మంది మహిళలు ఉండగా, వారికి రూ.29,951 కోట్ల విలువైన పింఛన్లు అందించాం. రాష్ట్ర జనాభా 4.93 కోట్లలో 13 శాతం మందికి పింఛన్లు ఇస్తున్నాం. ఇది పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామని చెప్పేందుకు ఇదే నిదర్శనం. పీ–4 ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నాం.."

**ముందు కంటే మెరుగ్గా సేవలు..**

"రాష్ట్రాన్ని పునర్నిర్మించి, పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడ్డాయి. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నాం. నిద్ర లేచినప్పటినుంచీ నేను ప్రజలగురించే ఆలోచిస్తా. అభివృద్ధి చేస్తేనే సంక్షేమ కార్యక్రమాల అమలుకు డబ్బులు వస్తాయి. సుపరిపాలన చేస్తేనే మనకొచ్చే ఆదాయం పెరుగుతుంది. అప్పుడే సంక్షేమ పథకాలను సజావుగా ఇచ్చే అవకాశం ఉంటుంది. ప్రతి నెలా ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమం నిర్వహిస్తున్నాం. 'ముందు కంటే ఇప్పుడు మెరు గ్గా పింఛన్లు వస్తున్నాయా..? లేదా..?' (ఈ ప్రశ్న సీఎం వేసినప్పుడు..వస్తున్నాయని ప్రజలు బదులిచ్చారు) ఎక్కడ పింఛన్ ఇచ్చారు...ఏ టైమ్‌లో ఇచ్చారనేది నేరుగా కంప్యూటర్‌లో వస్తుంది. అదేరోజు సాయం త్రం ఐవీఆర్ మెసేజ్ కూడా పంపిస్తున్నాం."

**ఒక్క చెరువూ తెగలేదు..**



"ఈ ఏడాది భారీవర్షాలు కురిసినా, ఒక్క చెరువు కూడా తెగలేదు. కానీ, గత ఐదేళ్లలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది. గుండ్లకమ్మలో గేట్లు పని చేయలేదు. పులిచింతలలో గేట్లకు కందెన వేయలేని పరిస్థితి ఉండేది. ఇప్పుడు 95 శాతం రిజర్వాయర్లు జలాలతో కళకళలాడుతున్నాయి. రాయలసీమను రతనాల సీమ చేస్తానని ఆరోజే చెప్పా. అదే పట్టుదలతో ముందుకు వెళుతున్నా. మన పెద్దవాళ్లు దేవాలయాలను కట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆధునిక దేవాలయాలకు ప్రాధాన్యమిస్తూ నీటి వ్యవస్థలపై దృష్టి సారించింది. రాయలసీమకు నీళ్లు ఇవ్వవచ్చునని మొట్టమొదట ఆలోచించిన నేత ఎన్టీఆర్. ఆయన ఆలోచనలను అమలు చేస్తున్నాం. హంద్రీనీవా ద్వారా 6 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తున్నాయి. ఒక వ్యక్తి 'నా రాయలసీమ' అంటాడు. కానీ, గత ఐదేళ్లలో సొంత నియోజకవర్గం పులివెందులకు ఆయన నీళ్లు ఇవ్వలేకపోయారు. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత పులివెందుకు నీళ్లు ఇచ్చాం. వారిది గొడ్డలిపోటు...పులివెందులో రక్తపాతం. మనది హంద్రీనీవా..పులివెందుకు జలపాతం. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. తిరుపతి వద్ద స్పేస్ సిటీ ఏర్పాటుచేస్తున్నాం. రాయలసీమకు రానున్న కాలంలో పెద్ద ఎత్తున కంపెనీలు వస్తున్నాయి. నేను ఎన్నడూ రాగద్వేషాలతో పరిపాలన చేయను. అయితే, ప్రజలకు హాని కలిగిస్తే మాత్రం ఎలాంటి వ్యక్తినైనా ఢీకొడతాను. ముఠా నాయకులను రాయలసీమలో అణిచివేశాం. హైదరాబాద్‌లో మతవిద్వేషాలను, తీవ్రవాదాన్ని పూర్తిగా నియంత్రించాం. అందుకే నాపై అలిపిరిలో క్లైమోర్ మైన్స్ పేల్చారు. వివేకానంద రెడ్డి హత్య విషయంలో నిందను అప్పట్లో సీఎంగా ఉన్న నాపై వైసీపీ నేతలు వేశారు. వైసీపీ.. ఒక ఫేక్ పార్టీ. వాళ్ల జీవితమే ఫేక్. తుఫాను నా వల్లనే వచ్చిందట! ఇంతకుమించిన ఫేక్ ప్రచారం ఉంటుందా? కర్నూలులో బస్సు ప్రమాదం జరిగితే ప్రభుత్వంపై బురద చల్లాలని చూశారు. మరో ఘటనలో కమ్మ, కాపుల మధ్య కుల విద్వేషాలు రగిల్చేలా ఫేక్ ప్రచారం చేశారు. వైసీపీకి ఓ కరపత్రం ఉంది. ఓ చానల్ కూడా ఉంది. కానీ ఆ వ్యక్తి(జగన్) బయటకొచ్చి 'మాకు చానల్ లేదు.. పేప ర్ లేదు' అంటూ ఫేక్ ప్రచారం చేస్తుంటాడు. తప్పు చేసినవాళ్లు శిక్ష అనుభవించక తప్పదు. చిత్తూరు మేయర్ దంపతుల హత్య కేసులో కోర్టు ఉరిశిక్ష విధించడమే దీనికి రుజువు." అని చంద్రబాబు హెచ్చరించారు.

# మహిళా సంఘాలకు సాధికారత దిశగా అడుగులు

విజయవాడ

దేశంలోనే అత్యధిక మహిళా పొదుపు సంఘాలు ఉన్న రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ కీలక నిర్ణయాలు తీసుకునేలా చర్యలు తీసుకుంటోంది. మహిళా సాధికారత దిశగా కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన అడుగు వేస్తోంది. పొదుపు సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మెప్మా డ్వాక్రా సభ్యుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించింది. మహిళా సంఘాలకు కేవలం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా అత్యాధునిక డిజిటల్ శిక్షణ ఇవ్వనున్నారు. వారికి సులభతరమైన రుణాల మంజూరు చేయనున్నారు. మార్కెటింగ్ కోసం బ్రాండింగ్ రూపొందిస్తారు. సంపూర్ణ పారదర్శకతను అందించే వాట్సప్ సేవలతో ఒక సమగ్ర ప్యాకేజీ సిద్ధం చేశారు. మహిళల వ్యాపారాలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా, వారి ఉత్పత్తులు ఈ–కామర్స్ వేదికలపై అమ్ముడుపోయేలా పథకాలకు రూపకల్పన చేస్తున్నారు. సాధారణంగా స్వయం సహాయక బృందాలు కేవలం పొదుపు, పరస్పర రుణాలు తీసుకోవడంపై దృష్టి పెడతాయి. కొత్త ప్లాన్ ప్రకారం ప్రతి సంఘ సభ్యురాలు తమ వ్యాపార సామర్థ్యాన్ని పెంచుకోవడానికి వీలుగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగపడే 8 రకాల సేవల్ని మెప్మా అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారు. అందులో అత్యంత ప్రత్యేకమైనది 'ప్రజ్ఞ వర్చువల్ ట్రైనింగ్ అకాడమీ'. ఈ అకాడమీ ద్వారా మహిళా సభ్యులకు డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అత్యంత కీలకమైన అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ మొత్తం 12 రకాల ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల రూపంలో అందుబాటులో ఉంది.21వ శతాబ్దంలో వ్యాపారం చేయాలంటే డిజిటల్ నైపుణ్యాలు చాలా అవసరం. డబ్బును నిర్వహించడం, ఆన్‌లైన్‌లో మార్కెట్ చేయడం, నగదు లావాదేవీల నిర్వహణ వంటి అంశాలపై అవగాహన ఉండాలి. వారు కేవలం చిన్న యూనిట్‌లను నడపడమే కాక, ఆధునిక వ్యాపార ప్రపంచానికి సరితూగేలా తీర్చిదిద్దడం ఈ 'ప్రజ్ఞ' లక్ష్యం. ఈ ఆన్‌లైన్ కోర్సులు పూర్తి చేయడం ద్వారా, సంఘ సభ్యులు స్వయం ఉపాధికి సంబంధించిన 12 రకాల అవకాశాలను అందిపుచ్చుకునే వీలుకలుగుతుంది. శిక్షణతోనే ఈ పథకం ఆగడం లేదు. శిక్షణ పూర్తయిన వెంటనే, మహిళా పారిశ్రామికవేత్తలకు తమ వ్యాపారాలను స్థాపించడానికి వీలుగా బ్యాంకు రుణాలు మంజూరు చేస్తారు. ఈ రుణాలను ఉపయోగించి యూనిట్లు స్థాపించిన మహిళ, కనీసం పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడేలా కార్యక్రమాన్ని రూపొందించారు. అంటే, లక్ష మంది పారిశ్రామికవేత్తలు తయారైతే, వారు ప్రత్యక్షంగా పది లక్షల మందికి ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుంది. మహిళా సంఘాల సభ్యులు తయారు చేసే ఉత్పత్తులకు తరచుగా ఎదురయ్యే అతిపెద్ద సమస్య మార్కెటింగ్. నాణ్యమైన బ్రాండింగ్ లేకపోవడం కూడా ఇబ్బందిగా ఉంటోంది. ఈ లోపాన్ని సరిదిద్దేందుకు ప్రభుత్వం 'అవని బ్రాండింగ్ మాన్యువల్' అనే ప్రత్యేక విధానాన్ని రూపొందించింది. 'అవని' ద్వారా మెప్మా సభ్యుల ఉత్పత్తులన్నింటికీ ఈ–కామర్స్ వేదికలపై ఒకే రకమైన బ్రాండింగ్, ప్యాకింగ్ విధివిధానాలు రూపొందించారు. ఈ కొత్త విధానం ద్వారా మహిళల ఉత్పత్తులు ఒక ప్రొఫెషనల్ లుక్‌ను సంతరించుకోనున్నాయి. ఇలా చేయడం వల్ల ఆ ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు వస్తుంది. ఒకే రకమైన బ్రాండ్‌తో మార్కెట్‌లోకి వెళ్లడం వల్ల, వినియోగదారుల్లో కూడా ఆ ఉత్పత్తులపై విశ్వాసం పెరుగుతుంది.

## గుడి మెట్లపై దారుణం

-మొదటిపేజీ తరువాయి

ఈ ఆలయాన్ని నాలుగు నెలల కిందటే ప్రారంభించారు. ఇప్పటివరకు ఏరోజూ 2వేలకు మించి భక్తులు రాలేదు. మంచిరోజు అన్న భావనతో ఒక్కసారిగా 15వేల మందికిపైగా తరలివచ్చారు. ఆలయంలోకి వెళ్లడానికి, తిరిగి రావడానికి 12 అడుగుల మెట్ల మార్గమే ఉంది. అక్కడ స్టీల్ రెయిలింగ్ ఏర్పాటుచేశారు. వెళ్లేవారు, బయటకు వచ్చేవారి తాకిడి తట్టుకోలేక రెయిలింగ్ విరిగిపోయింది. దాంతో మెట్లపై నుంచి భక్తులు ఒకరిపై ఒకరు పడిపోయారు. పడిపోయిన రెయిలింగ్ కింద కొందరు ఇరుక్కుపోయారు. తొక్కిసలాటలో భక్తులు కాళ్ల కింద నలిగిపోయి ఊపిరాడక విలవిల్లాడిపోయారు. ఆలయ ఆవరణలో వారి హాహాకారాలు మిన్నంటాయి. ఘటనా స్థలంలోనే ఏడుగురు, ఆసుపత్రిలో మరో ఇద్దరు చనిపోయారు. గాయపడిన వారిలో చాలామందికి కాళ్లు, చేతులు విరిగిపోయాయి. స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని టెక్కలి, శ్రీకాకుళం ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రులకు పలాస ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందజేస్తున్నారు.

**బాధితులకు అచ్చెన్న ఓదార్పు**

విషయం తెలియగానే నందిగాం మండలంలో పింఛన్ల పంపిణీలో ఉన్న మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడి ఓదార్చారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆలయం వద్ద కన్నీటి పర్యంతమయ్యారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి వివరాలు తెలుసుకుని.. సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

**ఏప్రిల్‌లోనే ప్రారంభం.. అంతలోనే విషాదం**

పలాస, న్యూస్‌టుడే: కాశీబుగ్గలోని విజయ వేంకటేశ్వరాలయాన్ని 'ఉద్దానం చిన్న తిరుపతి'గా పిలుస్తారు. దీన్ని కాశీబుగ్గకు చెందిన హరిముకుంద పండా తన ఎస్టేట్‌లోని 12.40 ఎకరాల్లో నిర్మించారు. ఓసారి తిరుపతి వెళ్లినప్పుడు శ్రీవారి దర్శనం సరిగ్గా జరగలేదు. దాంతో తానే ఆలయం కట్టాలనుకుని.. 2017లో పునాది వేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 30న ఆలయాన్ని ప్రారంభించారు. 2వేల మంది సామర్థ్యం ఉన్న ఈ ఆలయానికి ఏకాదశి సందర్భంగా 15వేల మందికి పైగా రావడంతో తోపులాట చేసుకుంది. ఘటన జరిగాక ఆలయ ఆవరణలోనే ఉన్న 92 ఏళ్ల హరిముకుంద పండాతో కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు.

## అనుకోకుండా పెద్ద ఎత్తున భక్తులు రావడంతోనే తొక్కిసలాట

శ్రీకాకుళం

ఊహించని విధంగా పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతోనే తొక్కిసలాట జరిగిందని మంత్రి లోకేశ్ తెలిపారు. దుర్ఘటన జరిగిన వెంటనే ఆయన హుటాహుటిన కాశీబుగ్గకు చేరుకున్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, హోంమంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం పలాస సీహెచ్‌సీకి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. తర్వాత అక్కడే విలేకర్లతో మాట్లాడుతూ.. 'ఈ దేవాలయాన్ని 92 ఏళ్ల పండా సొంత నిధులతో నిర్మించారు. స్థానిక అధికారులు, పోలీసులకు ఇంతమంది వస్తారని తెలియదు. సాధారణంగా ఉదయం 6–12, మధ్యాహ్నం 3గంటల నుంచి దర్శనాలకు అనుమతిస్తున్నారు. ఉదయం వెళ్లాల్సిన భక్తులు ప్రవేశమార్గంలో వెళ్లారు. రద్దీ అనూహ్యంగా పెరగడంతో 11.30కు గుడి లోపలకు వెళ్లే మార్గం మూసేశారు. లోపల ఉన్న భక్తులు దర్శనం చేసుకొని బయటకు వస్తుండగా, బయట ఉన్నవారిలో కొందరు లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించారు. రాకపోకలకు ఒకే మార్గం ఉండడంతో తోపులాట జరిగింది. పై మెట్లమీద ఉన్నవారు కిందకు పడిపోయారు' అని తెలిపారు.

**అందర్నీ అప్రమత్తం చేశాం**

"భక్తులు ఎక్కువగా వచ్చే ఆలయాల్లో బ్యారికేడ్ల ఫౌండేషన్ ఆరు అంగుళాల వరకు వేస్తారు. కానీ, ఇక్కడ రెండున్నర అంగుళాలే వేశారు. బ్యారికేడ్ల తర్వాత నేరుగా కాంక్రీట్ ఉంది. అటువైపు పడినవారు ఇబ్బంది పడ్డారు. కొంతమంది చనిపోయారు. నాకు విషయం తెలియగానే మొదట ఎమ్మెల్యే శిరీష, తర్వాత మంత్రి అచ్చెన్నాయుడికి ఫోన్ చేశాను. అధికారులతో మాట్లాడాను. అందరూ యుద్ధప్రాతిపదికన ప్రాంగణానికి వచ్చి బాధితులను ఆస్పత్రులకు తరలించారు. ఘటన జరిగినప్పుడు సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో ఉన్నారు. కదిరిలో ల్యాండ్ అవ్వగానే ఆయనతో మాట్లాడాను. అప్పట్నుంచి సీఎం ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని కార్యాలయానికి తెలియజేశాం" అని వెల్లడించారు. కేంద్ర సాయంతో కలిపి రూ.17లక్షల పరిహారం:"తొక్కిసలాటలో మరణించిన తొమ్మిది మంది భక్తుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 లక్షలు, కేంద్రం రూ.2 లక్షలు కలిపి రూ.17 లక్షల చొప్పున ఆర్థికసాయం అందిస్తాం. తీవ్రంగా గాయపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.3 లక్షలు, కేంద్రం ఇచ్చే రూ.50 వేలు కలిపి రూ.3.50 లక్షలు ఇస్తాం. మృతుల కుటుంబాలకు మట్టిఖర్చుల కింద రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తాం. చనిపోయిన వారిలో ముగ్గురు తెదేపా సభ్యులున్నారు. వీరికి అదనంగా ప్రమాద బీమా కింద పార్టీ తరఫున రూ.5లక్షల చొప్పున ఇస్తాం" అని తెలిపారు.

**ప్రైవేటు ఆలయాల నిర్వహణకు ఎస్‌ఓపీ**

"రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాలన్నింటి కార్యక్రమాలు, గతంలో ఎంతమంది భక్తులు వచ్చారు, రాబోయే రోజుల్లో ఎంతమంది వస్తారో ముందే వివరాలు సేకరించాలని కలెక్టర్లు, ఎస్పీలను సీఎం చంద్రబాబు ఆదేశించారు. దేవాదాయశాఖ కింద ఉన్న ఆలయాలకు ఒక వ్యవస్థ ఉంటుంది. ప్రైవేటు ఆలయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎస్‌ఓపీ రూపొందించాలని సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటన తర్వాత భవిష్యత్తు కార్యాచరణపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకుంటుంది. గుడిలో ఎక్కడా సీసీ కెమెరాలు లేవు. ఘటన జరిగినప్పుడు లోపల ఎంతమంది ఉన్నారో ఎవ్వరూ చెప్పలేకపోతున్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం, ఉచిత బస్సుప్రయాణంతోనూ భక్తులు ఎక్కువగా వచ్చారు" అని వెల్లడించారు.

## ఇంచార్జీల కోసం కసరత్తు

విజయవాడ

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్వరలోనే ఇక నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులను నియమిస్తారని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులున్నారు. అయితే గత ఎన్నికల్లో నాడు మంత్రులుగా ఉన్న వారిని ఎమ్మెల్యేలను నియోజకవర్గాలను మార్చి కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. అయితే అలాంటి నియోజకవర్గాలకు వెళ్లి 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన నేతలు తమకు ఎన్నికల సమయంలో కేటాయించిన కొత్త నియోజకవర్గాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. జగన్ మాట కాదనకుండా కొందరు వెళుతున్నా మనస్ఫూర్తిగా అక్కడ క్యాడర్ తో మమేకం కావడం లేదు. ఈ విషయాలన్నీ వైసీపీ అధినేత దృష్టికి వచ్చినట్లు తెలిసింది. చాలా నియోజకవర్గాల్లో క్యాడర్ కు అందుబాటులో లేకపోవడం, కేవలం తనతో జరిగే సమావేశాలకు మాత్రమే హాజరవుతున్నారని గుర్తించారు. దీంతో క్యాడర్ కూడా అయోమయంలో పడింది. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే ఏడాది ఆరంభంలోనే జరగనున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ కూడా ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభమయింది. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులు యాక్టివ్ గా లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో సరైనోళ్లకు టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉండదు. ఎవరో ఒకరికి సీట్లు కేటాయిస్తే పార్టీ రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. . క్యాడర్ కూడా తమకు స్థానిక సంస్థల్లో అవకాశం దక్కుతుందని భావిస్తేనే యాక్టివ్ గా ఉంటారు. కానీ వారికి ఏ రకమైన హామీ ఇచ్చే నేత చాలా నియోజకవర్గాల్లో లేరు. అందుకే క్యాడర్ కూడా కొంత అయోమయంలో ఉంది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం, 02 నవంబర్ 2025

www.viswamvoice.com



రంపచోడవరం కేంద్రంగా

## ప్రత్యేక గిరిజన జిల్లాను ఏర్పాటు చేయాలి : సిపిఎం




**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలవరం నిర్వాసితులు, గిరిజనప్రాంత ప్రజల ప్రయోజనార్థం, ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక గిరిజన జిల్లాను ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం చింతూరు సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ చింతూరు డివిజన్, రంపచోడవరం డివిజన్, పోలవరం డివిజన్లను కలుపుకొని రంపచోడవరం కేంద్రంగా గిరిజన జిల్లాను ఏర్పాటు చేస్తానని గత ఎన్నికల్లో ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఈ ప్రాంతాన్ని తీసుకువెళ్లి తూర్పుగోదావరిలో కలిపి ఆలోచన దుర్మార్గమని అన్నారు. ఏజెన్సీ ప్రాంత హక్కులు చట్టాలు ఇప్పటికే కాల రాయబడుతున్నాయని, మరలా ఈ ప్రాంతాన్ని అల్లూరి నుండి విడదీసి తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని మంత్రుల బృందం చర్చించడం దుర్మార్గమని అన్నారు. ప్రత్యేక జిల్లా ఏర్పాటు ద్వారానే గిరిజన ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని, పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అవుతాయని, ఆదివాసీల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రంపచోడవరం చింతూరు పోలవరం డివిజన్లను మరియు సబ్ ప్లాన్ లోని గిరిజన గ్రామాలను కలుపుకొని రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక గిరిజన జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అందరినీ కలుపుకొని జిల్లా ఏర్పాటు కోసం ప్రజా ఉద్యమం చేపడతామని అన్నారు. సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, పల్లపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, సీసం సురేష్, పులి సంతోష్,ఐ వి, పాయం సీతారామయ్య,మడకం నాగమణి, యర్రంశెట్టి శ్రీనివాస్, మడకం చిన్నయ్య, పొడియం లక్ష్మన్,మల్లం సుబ్బమ్మ, చింతా రాంబాబు, సవలం కన్నయ్య, పట్రా రమేష్, కారం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు కోల్పోయిన రెండు గిరిజన కుటుంబాలకు

## జమాల్ ఖాన్ ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ




**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు మండలంలోని ఏజికోడేరు గ్రామానికి చెందిన రవ్వ రాములమ్మ, బీరబోయిన సీతమ్మ అనే ఇద్దరు గిరిజన మహిళల ఇల్లు కోల్పోవడంతో నిలువ నీడ లేకుండా పోయింది. రవ్వ రాములమ్మ ఇంటిపై చింత చెట్టు పడటంతో ఇల్లు పూర్తిగా ధ్వంసం అయినది. ఇల్లు నిర్మించుకునే స్తోమత లేక అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రామస్తులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ వద్దకు వెళ్లి ఆమె పరిస్థితిని వివరించి సహాయాన్ని అభ్యర్థించారు. అదే క్రమంలో బీరబోయిన సీతమ్మ అనే గిరిజన మహిళ నివాసం లేక పూరి గుడిసెలో ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని కూడా జమాల్ ఖాన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దానికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ శనివారం నిమ్మలగూడెం ఆశ్రమంలో రవ్వ రాములమ్మ, బీర బోయిన సీతమ్మ లకు సిమెంటు రేకులు ఇనుప పైపులు ఇంటి నిర్మాణ సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సెక్రటరీ ఎండి ఇమ్రాన్ ఖాన్, పి సాల్మన్ రాజు, గ్రామ పెద్దలు బీరబోయిన కన్నారావు, జల్లి మల్లయ్య, తుర్రం ముత్తయ్య, తుర్రం బోజ్జి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయసేవా విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం తెలియజేశారు. తొలుత కళాశాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రత్యేక భాషా ప్రయుక్త రాష్ట్రం కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన మహానీయుడన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యం.శేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణా కొత్త రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ నవంబర్ 1వ తేదీనే ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, డాక్టర్.వై.పద్మ, డా.కె.శకుంతల, బి శ్రీనివాసరావు, యన్. అనంద్, జి.సాయి కుమార్, విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బుడ్డిగ రాధాకృష్ణ పదవులకు రాజీమానా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు బుడ్డిగ రాధా తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇన్చార్జ్ (21, 22, 23, 24, 25 డివిజన్లు) గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే ఆయనకు ఉన్న వ్యక్తిగత కారణాల వల్ల ఆయా పదవులకు న్యాయం చేయలేక పోతున్నానని, కనుక ఆ పదవులకు తాను రాజీమానా చేస్తున్నట్టు మాకు లిఖిత పూర్వకంగా లేఖ ఇవ్వడం జరిగింది. ఆయన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని ఆయన్ను ఆయా పదవుల నుంచి తొలగించి ఈ విషయాన్ని మేము మంగళగిరి పార్టీ సెంట్రల్ కార్యాలయానికి పంపించడం జరిగింది. సెంట్రల్ కార్యాలయం నుంచి వచ్చే ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఈవిఎమ్‌ల అక్రమాలతోనే

## పవన్ కళ్యాణ్ జనసేనకు ఎన్నికల గుర్తింపు..



ఎన్నెన్నో సాంకేతిక సిత్రాలు జరిగాయి..
జనసేనలో సామాజిక స్పృహ ఉన్నవారితో నేను చర్చకు సిద్ధం..
మేడా శ్రీనివాస్ సవాలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నికల సంఘం అధికార దుర్వినియోగంతో ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యింది. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీని మోసం చేసి అప్పటికే ప్రచారంలో ఉన్నటువంటి నాకు కేటాయించిన 'గాజుగ్లాస్' గుర్తును రద్దు చేయించారు. పవన్ కళ్యాణ్ గెలిచిన 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నెన్నో సాంకేతిక సిత్రాలు జరిగాయి. చర్చకు సిద్ధ పడగలరా..!

కందుకూరికి హితకారిణి సమాజం

# నూతన పాలకమండలి నివాళి

### కందుకూరి ఆశయాన్ని పరిరక్షిస్తామన్న చైర్మన్ డాక్టర్ యాళ్ల ప్రదీప్ - ఎమ్మెల్యే ఆదిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పాలకమండలి సభ్యులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజ సంస్కరణలకు మార్గదర్శకుడైన మహనీయుడు కందుకూరి వీరేశలింగం ఆశయాలను సాకారం చేసేందుకు, ఆయన ఆస్తులను సంరక్షించేందుకు కృషి చేస్తామని హితకారిణి సమాజం నూతన పాలకమండలి చైర్మన్ డాక్టర్ యాళ్ళ ప్రదీప్ సుకుమార్ తెలిపారు. శనివారం ఉదయం స్థానిక వై-జంక్షన్ సమీపంలోని ఆనంద గార్డెన్స్ ప్రాంగణంలో బోర్డు డైరెక్టర్లతో కలిసి కందుకూరి వీరేశలింగం, కందుకూరి రాజ్యలక్ష్మీ అమ్మగారి సమాధుల వద్ద పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం సమాజ హితం కోసం యావదాస్తిని దానం చేశారని, ఆయన స్థాపించిన హితకారిణి సమాజం విద్య, సామాజిక కార్యక్రమాలలో కీలకపాత్ర పోషించిందన్నారు. ఇలాంటి వారసత్వం కలిగిన సంస్థకు రెండవసారి చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించటం గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కూటమి ప్రభుత్వానికి, కారకులైన రాజమహేంద్రవరం నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కి కృతజ్ఞతలు తెలిపారు. పాలకమండలి సభ్యులంతా కలిసి హితకారిణి సమాజం ఆస్తులను కాపాడుతూ, వాటిని సమాజ అభ్యున్నతికి ఉపయోగించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యా సంస్థలను మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం చైర్మన్ కార్యాలయంలో హితకారిణి సమాజం డైరెక్టర్లు ఆదిరెడ్డి వీర వెంకట సత్య నారాయణ, బందారు శ్రీనివాసరావు, మేడపాటి సాయి భాగ్యలక్ష్మి, కె.లలితా రాణి, జి.శ్యాం సుందర్, సిహెచ్ అనంత సత్య నాగవల్లి, టి.శేష రత్నకుమారిలతో సమావేశమై భవిష్యత్తులో చేపట్టవలసిన కార్యాచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో హితకారిణి సమాజం, వి.టి జూనియర్ కాలేజ్, ఎస్.కె.ఆర్ ఎం.బి.ఏ, డి.యి.డి మహిళా కళాశాలల సిబ్బంది పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములకు కేంద్రం భారతరత్న ప్రకటించాలి

### పోలవరానికి పొట్టి శ్రీరాములు నామకరణం చెయ్యాలి - బోడె రామచంద్రరావు యాదవ్ డిమాండ్
### ఆంధ్ర అవతరణ దినోత్సవంలో శ్రీరాములు విగ్రహానికి బోడే నివాళులు







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధనకు తన ప్రాణాలను సైతం అర్పించారని, అటువంటి మహనీయుడిని తెలుగు జాతి ఎప్పటికీ గుర్తుంచుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రత్న ప్రకటించేందుకు చొరవ తీసుకోవాలని భారత చైతన్య యువజన పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ డిమాండ్ చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో రాజమహేంద్రవరం స్థానిక శ్యామల సెంటర్ డిలక్స్ సెంటర్ వద్ద అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి బీసీవై వ్యవస్థాపక అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్, ఆర్య, వైశ్య ప్రముఖులు వెత్సా బాబ్జీ, యక్కల నాగేశ్వరరావు, బీసీ నాయకుడు మార్గాని చంటిబాబు పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు రాష్ట్ర అవతరణ కొరకు 58 రోజుల ఆమరణదీక్షతో ఆయన త్యాగ ఫలితమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. అమరజీవికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికీ సరైన గౌరవం ఇవ్వలేదు.. పొట్టి శ్రీరాములకు భారతరత్న కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలి. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి గత ఎన్నికల వరకూ అధికారం మార్పిడి జరుగుతుంది తప్ప ఎస్సీ ఎస్టీ, బీసీ అణగారిని వర్గాలకు న్యాయం జరగడం లేదు,ఏపీలో కచ్చితంగా ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ అధికారంలోకి రావాలి అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పచ్చిమళ్ల ప్రసాద్, సోమేష్, చంద్రమోహన్, రాఘవేంద్ర యాదవ్, మార్గాని సుశీల, నక్కెళ్ల బాబూరావు, పడాల నాగరాజు, బొట్టా వీరబాబు, జానా కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం సత్వరమే


## తుఫాన్ బాధితులకు న్యాయం

### కాంగ్రెస్ తరపున బియ్యం, కూరగాయలు, పాలు పెరుగు పంపిణీ



**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం కలవచర్ల గ్రామం నందు ముందా తుఫాన్ వల్ల సర్వం కోల్పోయిన బాధితులను పరామర్శించిన నిడదవోలు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ మేడవరపు భద్రందొర ఆయన మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం సత్వరమే బాధితులకు న్యాయం చేకూర్చాలని తారతమ్యం బేధం లేకుండా సమన్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున బియ్యం, కూరగాయలు, పాలు పెరుగు ఇవ్వడం జరిగింది అన్నారు. రానున్న రోజుల్లో ఇట్లాంటి పరిస్థితి వస్తే కాంగ్రెస్ పార్టీ తరపున సత్వరం న్యాయం చేకూర్చేలా పోరాడుతామని అన్నారు. ఇలాంటి విపత్తు ఎప్పుడు రాకూడదు అని ఆ దేవుడిని ప్రార్థిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిన్నం మురళి కృష్ణ, జిల్లా ఎస్టీ చైర్మన్ బండి అభిషేక్తుడు, కళ్ళు ఆనంద రావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 42వ డివిజన్లో పెన్షన్లు పంపిణీ చేసిన గన్ని కృష్ణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికృష్ణ అన్నారు. నవంబర్ నెల ఒకటో తేదీ కావడంతో 42వ డివిజన్లో శనివారం ఉదయం నుండి ప్రారంభమైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. ఒకవైపు అభివృద్ధి,మరోవైపు సంక్షేమం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. సమయానికే పథకాలను అందజేస్తూ ప్రజలకు సంతృప్తికరమైన పాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు,మళ్ళ వెంకటరాజు,పార్టీ నాయకులు కెవి శ్రీనివాస్, వానపల్లి శ్రీనివాస్, బిజెపి ఆచారి, సింహాద్రి సతీష్, దొడ్ల బాల, అప్పలరాజు, పేరూరి అంజి, సింహాద్రి లోకేష్, అంద్రా శ్రీనివాస్, జాలెం నాని, భైరవ తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళవెంకటరాజును సత్కరించిన అనుశ్రీ సత్యనారాయణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి అన్నవరంగా పిలుచుకునే శ్రీ ఆర్యాపురం సత్యనారాయణ స్వామి ఆలయ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నగర టిడిపి నాయకులు మళ్ళ వెంకటరాజు శనివారం ఉదయం మర్యాద పూర్వకంగా రాజమండ్రి జనసేన పార్టీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణని కలవడం జరిగింది. ఈ సందర్భంగా అనుశ్రీ సత్యనారాయణ మళ్ళ వెంకటరాజును శాలువా కప్పి పూలమాలలతో చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్య స్వామి గుడి చైర్మన్ వై.వి.డి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు, జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేయాలి..

### రాష్ట్రంలో రైతులకు ఉచిత పంట బీమా అమలు చేయాలి..
### రాజమండ్రిని బెగ్గర్స్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాలి : డిసిసి అధ్యక్షుడు టికె విశ్వేశ్వర్ రెడ్డి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో ఇటీవల సంభవించిన మెంథా తుఫాను సృష్టించిన బీభత్సంతో రైతులు తీవ్ర నష్టాల పాలయ్యారని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తక్షణం ఉచిత పంట బీమా పథకం అమలు చేసి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కార్యచరణ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కాలనీలో ఉన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో సీఎం చంద్రబాబు వ్యవసాయం శుద్ధ దండగ అన్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే రాష్ట్రంలో వ్యవసాయం చేసే రైతులు పూర్తిగా తగ్గిపోతారని దానివల్ల అన్నపూర్ణగా ఉండే ఆంధ్రప్రదేశ్ అడుక్కుతినే ఆంధ్ర ప్రదేశ్‌గా మారుతుందని ఎద్దేవా చేశారు. ఉచిత పంటల బీమా అమలు చేస్తే రైతులకు ఇన్సూరెన్స్ వస్తుందని దానివల్ల ఎటువంటి ఇబ్బంది కలగదు అన్నారు. ప్రభుత్వం పొలం యజమానులకే కాకుండా పంట పండించే రైతులకు, కౌలు రైతులకు కూడా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బిచ్చగాళ్ళు అడుక్కోవడానికి వీలులేదని జీవో జారీ చేయడాన్ని తాను స్వాగతిస్తున్నారని అయితే ఇటువంటి జీవో జారీ చేసే ముందు బాధిత వ్యక్తులకు ఉపశమనం కలిగేలా ఆలోచన చేయాలని సూచించారు. రాజుమహేంద్రవరం నగరాన్ని బెగ్గర్స్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో తాను చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తున్నట్టు వివరించారు. నగరంలోని చాలా ప్రాంతాల్లో బిచ్చగాళ్లను ప్రోత్సహించే వారి సంఖ్య ఇటీవల కాలంలో అధికమైందని, ఏదో కొంత మేరకు వారికి సాయం చేసి ఫోటోలు, రీల్స్ చేసుకుని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. దానిద్వారా వారేదో ప్రజాసేవ చేస్తున్నట్టుగా బిల్డప్ ఇచ్చుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఈ జీఓ ప్రకారం అడుక్కునే వాళ్లను ప్రోత్సహించినా కూడా నేరమేనని పేర్కొన్నారు. పోలీసులు వారిపై కూడా కేసులు పెట్టాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి రోడ్ లో ఉన్న జీవ కారుణ్య సంఘానికి 19 ఎకరాల స్థలం ఉందని, అక్కడ నగరంతో పాటు రాష్ట్రంలో ఉండే బిచ్చగాళ్ళ అందరిని ఉంచడానికి అవకాశం ఉందన్నారు సుమారు 500 నుంచి 600 కోట్లు ఆస్తి గౌతమి జీవ కారుణ్య సంఘానికి ఉందని అక్కడ ఎంతమందికైనా షెల్టర్ ఇచ్చి ఉచితంగా అల్పాహారం, భోజనం, వైద్యం వంటివి అందించవచ్చు అన్నారు. ముఖ్యంగా రాజమండ్రి గోదావరి పుష్కరాలు నాటికి బెగ్గర్ శ్రీ సిటీగా నగరాన్ని తీర్చిదిద్దడంతో పాటు గోదావరిలో పుణ్యస్నానం చేసి అదే నీటితో భక్తులు ఆచమనం చేసుకునేలా చేయాలని ప్రభుత్వానికి సూచించారు. బెగ్గర్స్ వల్ల నగరంలో గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని అన్నారు. నగరంలో బెగ్గర్స్ ఎక్కడబడితే అక్కడ అడుక్కోకుండా అన్న క్యాంటీన్ కి వెళ్లి భోజనం చేస్తే వారికి ప్రతి నెలా అయ్యే ఖర్చును తాను చెల్లించడానికి సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. సమావేశంలో పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, కాంగ్రెస్ నాయకులు జె.టి రామారావు, బిల్డర్ బాబి, బత్తిన చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## మారిషస్‌లో భారతీయుల జీవితాలు

మారిషస్ ద్వీపంలో భారతీయ కార్మికుల రాకను గుర్తు చేసు కోవడానికి మారిషస్ నవంబర్ నెల 2వ రోజును భారతీయ రాక దినోత్సవంగా జరుపుకుంటుంది. 1834లో ప్రైవేట్ ఇంపోర్టేషన్ స్కీమ్ క్రింద భారతీయులు మారిషస్ కు జీవనోపాధి కోసం వలసకార్మికులుగా వెళ్లడం ప్రారంభించారు. అదే సంవత్సరం ఆగస్టు నెలలో బొంబాయి నుండి సారాలో 39 మంది ఉచిత కూలీలతో కూడిన బ్యాచ్ కాలనీకి చేరుకుంది. ఈ కార్మికులు నవంబర్ 2, 1834 ఆదివారం నాడు కాలనీకి చేరుకున్నారు. వారి ల్యాండింగ్‌కు నవంబర్ 3 సోమవారం నాడు అనుమతి లభించింది. మరుసటి రోజు వారు మారిషస్ గడ్డపై అడుగు పెట్టారు. అక్కడ వారు 'ఆంటోయినెట్' షుగర్ ఎస్టేట్లో పనికి వెళ్లారు. వీరికి నెలవారీ జీతం ఐదు రూపాయలు కాగా ఆరు నెలల జీతం అడ్వాన్స్ పొందారు. 1843 సంవత్సరంలో దాదాపు 35 ఓడల్లో భారతీయులు మారిషసు వలస వచ్చారు. వారిని తీసుకుని వచ్చిన ఓడల పేర్లు సిటీ ఆఫ్ లండన్, కింగ్ స్టన్, ఫ్లవర్ ఆఫ్ ఉగీర్, సుల్తాన్, సిరంగపట్నం, బాబా బ్రాహ్మిన్, కోరంగి పికేట్ మొదలైనవి. నేడు మారిషస్ జనాభాలో 68% కంటే ఎక్కువ మంది భారతీయ మూలానికి చెందిన వారు, సాధారణంగా ఇండో - మారిషియన్లు అని పిలుస్తారు. భారతీయ ఆగమన దినోత్సవాన్ని పురస్కరించుకుని, మారిషస్ పోస్ట్ 1978లో 1.50 మారిషస్ రూపాయల విలువ కలిగిన స్టాంపును విడుదల చేసింది. ఆఫ్రికా ఖండ తీర ఆగ్నేయ తీరప్రాంతాల్లో 2000లో మీటర్ల దూరంలో హిందూ మహా సముద్రంలో ఉన్న ద్వీప దేశం మారిషస్. 2040 చ.కి.మీల వైశాల్యం కలిగి, పోర్టు లూయిస్ రాజధానిగా దాదాపు 12 లక్షల పై చిలుకు జనాభా కలిగి, ఆంగ్లం, తెలుగు అధికార భాషలుగా, మారిషియన్ క్రియోల్, ఫ్రెంచి, చైనీస్ ఉర్దూలతో పాటు, భోజ్‌పూరి, మరాఠీ, తమిళం, ఉర్దూ తదితర భారతీయ ప్రాంతీయ భాషలుగా కలిగి ఉంది. 1630– 1710 డచ్ కాలనీగా 1715 –1810 మధ్య ఫ్రెంచ్ కాలనీగా తర్వాత 1968 వరకు బ్రిటిష్ కాలనీల నుండి తర్వాత స్వాతంత్రం పొందింది. 1903లో పైచెల్లిసును ప్రత్యేక కాలనీ గా రూపొందించిన తర్వాత మారిషస్ క్రమానుగత అభివృద్ధి జరుగు తున్నది. ఆఫ్రికా దేశాల మానవ అభివృద్ధి జాబితాలో ద్వితీయ స్థానంలో ఉన్న మారిషస్ హిందూ యిజం అతి పెద్ద మతంగా ఉన్న ఏకైక ఆఫ్రికా దేశంగా ప్రత్యేకతను కలిగి ఉంది. రైతులు చెరకు పొలాలలో పని చేయడానికి పెద్దసంఖ్యలో భారత దేశం నుండి కార్మికులను తీసుకు వచ్చారు. 1834 - 1921 మధ్యలో ద్వీపంలో సుమారు 5 లక్షల మంది కార్మికులు పనిచేసారు. ప్రైవేటు వ్యవసాయ దారుల క్రింద కూలీలుగా పనిచేయటానికి 1835 లో కిష్టమ్, వెంకటపతి, అప్పయ్య అనే ముగ్గురు తెలుగు వారు కాంది శీకులుగా తొలిసారిగా మారిషస్‌లో అడుగు పెట్టారు. ఆ మరుసటి సంవత్సరం గౌంజన్ అనే ఓడలో దాదాపు 30 మంది తెలుగు వారు ఆ ద్వీపంలో కాలు పెట్టారు. కాకినాడ సమీపాన వున్న 'కోరంగి' రేవు నుండి బయలు దేరి వచ్చినందుకు వాళ్లని "కోరంగి వాళ్ళు" అని, వారు మాట్లాడే తెలుగు భాషకు 'కోరంగి భాష' అని పిలిచేవారు. 1843 సంవత్సరంలో కోరంగి పికేట్ అనబడే 231 టన్నుల బరువు నాలుగైదు తెర చాపలు గల బార్క్ అనే మాదిరి ఓడ రెండు సార్లు ప్రయాణం చేసి దాదాపు రెండు వందల మందిని మారిషస్ దీవికి చేర్చింది. 1834లో పుట్టిన ఊళ్లను విడిచి, చెరుకు తోటల్లో పని చేసేందుకు కూలీలుగా మారిషస్ వెళ్లిన తెలుగు వారు మాత్రం తమ తరువాతి తరం వారు కూడా తెలుగు భాషను ప్రేమించి, మాట్లాడేలా పునాది వేశారు. మాతృ భాషకు బ్రహ్మో త్సవం జరిపారు. తెలుగుకు పట్టాభిషేకం చేస్తున్నారు. వారు తమతో తీసుకెళ్లిన వ్యవసాయ పరికరాలైన పలుగు, పారతో పాటు "పెద్ద బాలశిక్ష, రామాయణ, మహాభారతం" వంటి ఇతిహాస గ్రంథాలు, అక్కడి వారిని తెలుగు వారసులుగా తీర్చిదిద్దే ప్రయత్నానికి దోహద పడుతు న్నాయి. అవే ఇప్పటి ఆరవ తరం తెలుగువారూ భాషాయజ్ఞంలో మమేకం కావడానికి కొండంత ఆసరాగా నిలుస్తున్నాయి. మారిషస్ దేశానికి వెళ్లిన తెలుగువారు తొలుత తమ భాషా, సాంప్రదాయాలను నిలుపు కోవడానికి ఇబ్బందులను ఎదుర్కొన్నా, అక్కడికి వెళ్లిన వారిలో మేబర్ ప్రాంతానికి చెందిన పండిట్ గుణ్ణయ్య 1930లో తెలుగు భాషా వికాసానికి నడుం కట్టారు. ఇలా 1947లో ముందు మారిషస్ ఆంధ్ర మహా సభ, తర్వాత నామాంతరం చెంది మారిషస్ "తెలుగు మహా సభ"గా ఆవిర్భవించింది. దాన్ని వారు తెలుగుభాషామ తల్లి ఆలయంగా భావిస్తున్నారు.. ప్రస్తుతం మారిషస్ దేశంలో తెలుగు కుటుంబాల్లో ఆరవతరం వారు సైతం, తమ పెద్దలు వేసిన బాటలో నడుస్తుండటం ఇక్కడి తెలుగు వారికి స్ఫూర్తిదాయక అంశం. మారిషస్ దీవిలోని మొత్తం జనాభా దాదాపు 13 లక్షలైతే, తెలుగువారు 1లక్షమందికి పైగా ఉన్నారు. వీరికోసం సుమారు 300 తెలుగు పాఠశాలలు నడుస్తుండగా, 190 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. ప్రాథమిక తరగతులలో దాదాపు 10 వేల మంది విద్యార్థులు తెలుగు మాధ్యమంలో విద్యను అభ్యసి స్తున్నారు. మాధ్యమిక, ఉన్నత విద్యలో తెలుగు ద్వితీయ భాషగా ఉంది. ఉన్నత విద్యకోసం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పని చేస్తుంటే, తెలుగు మహాసభ, తెలుగు సాంస్కృతిక మండలి, తెలుగు యువ సంఘం, అనేక ఉప సంఘాలు సమన్వయంతో పని చేస్తున్నాయి. వీటికి మారిషస్ రిపబ్లిక్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, పూర్తిస్థాయిలో ఆర్థికంగా చేయూత నిస్తున్నది. ఫ్రెంచికి దగ్గరగా ఉండే "క్రియోల్" వారి మాతృభాష అయినా, స్వభాషాభిమానంతో, తెలుగును ద్వితీయ భాషగా ఎంచుకొని తెలుగును బతికిస్తున్నారు. ముఖ్యంగా ధర్మపురి నరసింహ శతకం, వేమన శతక పద్యాలకు వారు పెద్దపీట వేయడం, క్షేత్రయ్య అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు కీర్తనలు, నరసింహ శతకం, నేర్చుకోవడంతోపాటు తెలుగు సంప్రదాయాలనూ పూర్తిస్థాయిలో పాటించడం విశేషం. ఇటీవల అక్కడి విద్యార్థులే ఓ కథా సంకలనం వెలువరించడం వారికి తెలుగు గల అభిమానానికి, ప్రేమకు తార్కాణం. మారిషస్‌లో ఓ ఆరాధ్య భావంతో తెలుగుకు బ్రహ్మోత్సవాలు 2018లో ఆగస్టు 20నుండి నిర్వహించి, అందులో భాగంగా, పద్యపఠన పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్


# అవినీతి రహిత భారతం సాధ్యమేనా !



ఎక్కడ, ఎప్పుడూ చూసినా అవినీతి దుర్వాసనలు గుప్పుమంటున్నాయి. అనాదిగా స్థానిక సంస్థల నుంచి కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖల వరకు అన్ని విభాగాల్లో/స్థాయిల్లో అవినీతి భూతం రెచ్చిపోతున్నది. వార్డు మెంబర్ నుంచి కేంద్ర మంత్రుల వరకు అన్ని విభాగాల్లో ఆయా స్థాయిలో అవినీతి చెదలు దేశ శ్రేయస్సును భోంచేస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో పని కావాలంటే అమ్యామ్యాలు ముట్టచెప్పాల్సిన అనివార్య అగత్యం ఏర్పడింది. అక్రమార్జనలకు అంతు లేకుండా పోతున్నది. అవినీతి నిరోధక శాఖలు ప్రతి రోజు ఏదో ఒక అవినీతి చేపను వలపన్ని పట్టుకుంటున్నది, తర్వాత అవినీతికి తలవంచి వదిలేస్తున్నది. స్కామ్‌లు, లంచాలు నిత్యకృత్యం అయ్యాయి. ప్రభుత్వ శాఖలో పని జరగాలంటే ముట్టచెప్పాల్సిందే అని ప్రజలు దృఢ అభిప్రాయానికి వస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని పెంచి పోషిస్తున్న యంత్రాంగాలు, ఆహార సరుకుల కల్తీల లీలలు, నాణ్యతకు తిలోదకాలిస్తూ ప్రాజెక్టుల నిర్మాణాలు, పట్టపగలే లంచాలు తీసుకుంటున్న ప్రబుద్ధులు మన ముందు కాలరెగిరేస్తూ కార్లల్లో షికార్లు కొడుతున్నారు. మనిషిలో నైతికతకు గండి పడితే అవినీతి వరదలు ప్రవహిస్తాయని తెలుసుకోవాలి. అవినీతి చెదలుకు అడ్డుకట్ట వేయడానికి కేంద్ర ప్రభుత్వం విజిలెన్స్ లేదా అప్రమత్తత విభాగాలను ఎన్ని ఏర్పాటు చేసినా ఆయా శాఖల స్వయం ప్రతిత్తికి భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ప్రబుద్ధుల్లో చిత్తశుద్ధి లోపించి అనవసర స్వార్థ పూరిత జోక్యంతో మూడు పువ్వులు ఆరుకాయలుగా అక్రమార్కులు వర్ధిల్లడం విచారకరం.

భారత కేంద్ర ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థల్లో పని తీరును మెరుగు పరచడం, పారదర్శకత పెంచడం, కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలు నిర్వహించడం, పిర్యాదుల విభాగాలను బలోపేతం చేయడం, ఆరోపణలు గుప్పుమన్నపుడు వెంటనే నిష్పాక్షిక విచారణ జరపడం, విజిలెన్స్ విషయంలో అత్యాధునిక డిజిటల్ సదుపాయాలను వినియోగించుకోవడం లాంటి లక్ష్యాలతో ప్రతి ఏట 27 అక్టోబర్ నుండి 02 నవంబర్ వరకు "విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు లేదా విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్"ను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం పూర్తి ఏర్పాట్లు చేసింది. ఈ వారోత్సవాల్లో భాగంగా దేశ సమగ్రతను కాపాడడం, అవినీతి నిర్మూలన, బంధు ప్రీతి చూపడం, పక్షపాతాన్ని పెంచి పోషించడం, లంచం ఇవ్వడమా కాదు లంచాన్ని తీసుకోవడం కూడా నేరమని అవగాహన పర్చడం కొనసాగుతున్నది. నవ భారతదేశాన్ని నిర్మించడానికి మన జీవితాల్లో నైతిక విలువలను పెంపొందించడం, ప్రోత్సహించడం అత్యవసరమని అవగాహన కల్పించడం కొనసాగుతున్నది. విజిలెన్స్: మన సమిష్టి బాధ్యత (విజిలెన్స్: అవర్ షేర్డ్ రెస్పాన్సిబులిటీ)" అనే థీమ్‌ను తీసుకొని ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నది. భారత రత్న సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ జన్మదినాన్ని (31 అక్టోబర్) పురస్కరించుకొని ప్రతి ఏట విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రతి 'భారతీయుడు' అప్రమత్తంగా ఉండాలని, ఎల్లవేళల నిజాయితీ/చిత్తశుద్ధి అత్యున్నత ప్రమాణాల్లో ఉండాలని, అవినీతి రహిత సమాజ స్థాపనకు ప్రతినబూనాలని ప్రజలను కోరుతున్నారు. "సంతానం కమిటీ" సిఫార్సుల ఆధారంగా దేశ సమగ్రత కాపాడడం, పారదర్శకత పెంచడం, జవాబుదారీతనాన్ని అమలు చేయడం, అవినీతి నిర్మూలన లాంటి ధ్యేయాలతో 1964లో భారత ప్రభుత్వం 'సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ లేదా సివిసీ' అనబడే అత్యున్నత ప్రభుత్వ సంస్థను ఏర్పాటు చేసింది. విజిలెన్స్ కార్యకలాపాల్లో సున్నితమైన ప్రాంతాల్లో సిబ్బంది పర్యవేక్షణ, పిర్యాదుల విచారణ, దుష్ప్రవర్తనలకు ఆస్కారం లేకుండా విధుల నిర్వహణకు సలహాలు ఇవ్వడం, కాంట్రాక్టుల పర్యవేక్షణ/ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం లాంటి ప్రధాన విధులతో సివిసీ, ఇతర విజిలెన్స్ శాఖలు పని చేస్తున్నాయి. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా విద్యాలయాల్లో నైతిక ప్రవర్తన ప్రాధాన్య అంశాలను తీసుకొని పలు పోటీలను నిర్వహించడం, విజిలెన్స్ విభాగాలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, నైతిక ప్రవర్తన ప్రదర్శించిన సిబ్బందిని సన్మానించడం, విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞను సామూహికంగా చేయించడం, దేశ శ్రేయస్సు కోరి నీతి నిజాయితీలను పెంచి పోషించడం లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది. రాజకీయ నాయకుల్లో నైతిక ప్రవర్తన పెరిగితే ప్రభుత్వ శాఖల్లో కూడా అవినీతి తగ్గుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నేడు మెజారిటీ ఎంఎల్ఎ, ఎంపీలు అవినీతి ఆరోపణల అభియోగాలను ఎదుర్కొంటున్నారు. దీపావళి పర్వదిన వేళల్లో మన జీవితాల్లో వెలుగులు ప్రసరించడానికి నైతిక సమాజ స్థాపన జరగాలని, ప్రతి ఒక్కరు అసలుసిసలైన 'భారతీయుడు' కావాలని, అవినీతి రహిత భారత కలలను సాకారం చేయడానికి అందరం చేయి చేయి కలిపి అవినీతి అనకొండలను ఆమెడ దూరం తరిమేద్దాం, నీతి నిజాయితీ వర్ధిల్లే సమాజ స్థాపనకు కృషి చేద్దాం.

# తెలుగువారికి బృహత్సంహితలు



పానుగంటి ప్రతిభ అనన్యం. ప్రజ్ఞ బహుముఖీనం, నాటక కర్తగా, వ్యాసరచయితగా ఆయన పేరు సుస్థిరం. ప్రక్రియ ఏదైనా ఆయన రచనలకు హాస్యం ఆలంబనం. పదాలు గుప్పించడంలోను, ఒకమాటకు పది మాటలు వాడి వ్యంగ్యాన్ని, వర్ణనను, హాస్యాన్ని రంగరించడంలోను ఆయనకు ఆయనే సాటి. సాక్షి వ్యాసాల శైలి వరద గోదావరిలాగా ఝరీవేగంతో పరుగులెట్టేది. కొందరు ఆయనను "ఆంధ్రా అడిసన్" అంటారు. మరికొందరు ఆయనను "ఆంధ్రా షేక్స్పియర్" అంటారు. గ్రాంథిక భాషలో సామాజిక రుగ్మతలను ఎండగడుతూ ఆయన రాసిన సాక్షి వ్యాసాలు తెలుగు సాహితీ వినీలాకాశంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నాయి. ఆయన రాసిన నాటకాలు కూడా ఆనాటి సాహితీ అభిమానుల ఆదరణను పొందాయి. " పాను గంటి సాక్షి వ్యాసాలు చదవడం మాననంటి.. ఎంచేతనంటే వాటిలో పేను లాంటి భావానికాయన ఏను గంటి రూపాన్నియ్యడం నేనుగంటి" అని శ్రీశ్రీ సైతం కొనియాడిన మేటి సాహితీ శిఖరం పానుగంటి. పానుగంటి లక్ష్మీ నరసింహారావు తెలుగు సాహితీవేత్త. తెలుగు సాహిత్యానికి అనేక అమూల్యా భరణాలు అందించిన నరసింహా రావును పాఠక లోకం 'కవిశేఖరుడ'నీ, 'అభినవ కాళి దాసు' అనీ బిరుదులతో అభినందించింది. నవంబరు 2, 1865వ తేదీన రాజమహేంద్రవరం తాలూకా సీతానగరంలో రత్నమాంబ, వెంకట రమణయ్య దంపతులకు జన్మించారు. 1884లో మెట్రిక్యులేషన్, 1886లో ఇంటర్, 1888లో బి.ఎ. పరీక్షలలో ఉత్తీర్ణు లైనారు. పెద్దాపురం హైస్కూలులో ఉపాధ్యాయుడిగా చేరిన పాను గంటి, ఆ రోజుల నుండే తన రచనా వ్యాసంగాన్ని ప్రారంభించారు. అయితే ఉపాధ్యాయుడిగా తన సంపాదన చాలక పోవడంతో తొలుత లక్ష్మీనరసాపురం సంస్థానంలో దివానుగా చేరారు. ఆ తర్వాత ఉర్లాం, అనెగొంది, పిఠాపురం మొదలైన సంస్థానాల్లో కూడా పనిచేశారు. ఆయన లక్ష్మీ పురం జమిందారిణి రావు చెల్లయమ్మ గారి దివానుగా చేరారు. ఆరు సంవత్సరాల తర్వాత అభిప్రాయ భేదాల మూలంగా ఉద్యోగం మాని వేశారు. తరువాత ఉర్లాము సంస్థానం లోను, బళ్ళారి జిల్లాలోని ఆనెగొంది సంస్థానంలోను దివానుగా కొంత కాలం పనిచేశారు. పిఠాపురం మహారాజా శ్రీ సూర్యారావు బహదూరు పానుగంటి రచనల గురించి వినగా, రాజాకు మైనారిటీ తీరగా రాజ్యాధికారం చేపట్టిన తర్వాత పంతులు గారిని 1915–16 మధ్య 'నాటక కవి'గా తమ ఆస్థానంలో నియమించారు. ఆయన కోరికపై అనేక నాటకాలు వ్రాసారు. వాటి నన్నింటిని మహా రాజుగారే అచ్చు వేయించారు. పానుగంటి వారి రచనలల్లో ప్రముఖ మైనవి సాక్షి వ్యాసాలు. సువర్ణముఖి, ఆంధ్రపత్రిక లలో 1913 నుండి 1933 మధ్యకాలంలో ప్రచురించ బడ్డాయి. వ్యాసాలన్నీ అచ్చమైన గ్రాంథిక భాషలో ఉన్నా, వ్యవహారానికి దగ్గరగా ఉండే శైలితో రాయడం రచయిత ప్రత్యేకత. వినోద ప్రధానశైలిలో రాస్తూ.. ఆనాటి సామాజిక రుగ్మతలను ఎండ గట్టడం ఈ వ్యాసాల ప్రధాన ఉద్దేశం. 1711 - 12 లో స్పెక్టేటర్ అనే ఆంగ్ల పత్రికలో జోసెఫ్ అడ్డిసన్, రిచర్డ్ స్టీల్ వ్రాసిన స్పెక్టేటర్ పేపర్స్ వ్యాసాలతో ప్రేరణ పొందిన పానుగంటి ఈ వ్యాసాలను రాశారంటారు. ఈ వ్యాసాలలో కాలాచార్యుడు, జంఘాల శాస్త్రి, వాణీదాసు, బొర్రయ్య శెట్టి అనే పాత్రల ద్వారా సామాజిక విషయాలపై చర్చలను పెడతారు రచయిత. వారి సంభాషణల ద్వారా పాఠకుడికి అందాల్సిన సందేశాన్ని అందిస్తారు. "సాక్షి వ్యాసాలు" పుస్తకంగా వచ్చాక, అనతికాలం లోనే పానుగంటి వారి పేరు ఆంధ్రదేశంలో మారుమ్రోగి పోయింది. ఆ వ్యాసాలు విశేష పాఠకాదరణ పొందాయి. సాక్షి వ్యాసాల రాసిన తర్వాత పిఠాపురం జమీందరు ప్రేరణతో ఇంకా అనేక రచనలు చేశారు పానుగంటి. సారంగ ధర చరిత్ర, వృద్ధ వివాహము, రాధాకృష్ణ, నర్మదా పురుకుత్సీయము, సరస్వతి, దుష్టప్రధాని, ఆనందనాథ, కల్యాణ రాఘవము, కంఠాభరణము, విజయ రాఘవము, కోకిల, విప్రనారాయణ చరిత్ర, బుద్ధ బోధసుధ, వీరమతి, పూర్ణిమ అందులో ప్రముఖమైనవి. ఆయన రాసిన నాటకాలే పానుగంటి వారి అభినవ కాళిదాసు బిరుదును పొందేలా చేశాయి. తన రచనల వలన తొలినాళ్లలో ఆయన విశేషంగా ధనమార్జించినా, అవసాన దశలో పేదరికానికి, ఋణబాధకు గురవడం గమనార్హం. సంస్థానం అందించే గౌరవ వేతనంపైనే ఆయన ఆధారపడాల్సి వచ్చింది. "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును" అని తన చివరిదశలో ఆ మహా రచయిత వాపోయాడంటేనే అతని పరిస్థితి అప్పుడు ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. ఆ తర్వాత అనారోగ్యం కూడా అతన్ని బాగా కుంగదీసింది. తెలుగు పాఠకులపై చెరగని ముద్ర వేసిన సాక్షి వ్యాసాలను ఆ రోజుల్లో కుర్రకారుతో సహా ఎందరో ఎంతో ఆసక్తిగా చదివేవారు. ఆ రోజుల్లో అవి కలిగించిన సంచలనం అంతా యింతా కాదు. "జంఘాలశాస్త్రి" అనే పాత్ర ముఖతః పానుగంటి వారు సమకాలిక సాంఘిక దురాచారాల మీద, మూఢ విశ్వాసాల మీద పదునైన విమర్శలు చేసేవారు అని నందూరి రామమోహనరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. మృదుమధుర నవార్థభాసుర వచనరచనా విశారదులైన" మహాకవి ఆధునిక కాలమున ఎవరు అని ప్రశ్నించినచో నా ప్రత్యుత్తరము "పానుగంటి లక్ష్మీనరసింహారావు"గారని. .. నిబ్బరమైన పానుగంటి వచనమున కబ్బురపడని గద్యప్రేమికు లుండరని, నాటకములలో కన్యాశు ల్కము ఎట్టిదో గద్య రచనములలో సాక్షి అటువంటిదని మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి పేర్కొన్నారు. ఆయన తెలుగు సాహితీ లోకాన్ని విడిచి తిరిగి రాని లోకాలకు పానుగంటి వారు వెళ్లినా, సాక్షి వ్యాసాలు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా ఉండి పోయాయి. ఇప్పటికీ తెలుగు విద్యార్థుల పాఠ్యాంశాలలో ఈ వ్యాసాలను ప్రచురించడం ఆయనకు దక్కిన గొప్ప గౌరవమే. సుమారు ఇరవై సంవత్సరాలు ఆయన జీవితం సుఖంగా జరిగింది. ఆ రోజుల్లో దివాణం తరువాత వ్యయానికి వీరి గృహమే అనేవారు. ఆధునిక శ్రీనాధునిగా జీవించారు. ఉద్యోగాల వలన, రచనల వలన విశేషంగా డబ్బు గడించినా దానిని నిలువ చేయడంలో శ్రద్ధ కనపరచ లేదు. ఆధునిక శ్రీనాధుని వలెనే అనుభవించి నన్నాళ్ళూ బాగా అనుభవించి, తుది రోజులలో పేదరికానికి ఋణ బాధకు లోనయ్యారు. మహారాజా వారు బాగా పోషించినా, పంతులుగారికి తుదిదశలో వైషమ్యాలేర్పడి, తమదగ్గర ఏనాడో చేసిన ఋణం కొరకు వారికి ఇచ్చే నూట పదహారు రూపాయల గౌరవ వేతనంలో కొంతభాగం తగ్గించ దానికి ఉత్తర్వులు జారీ చేశారు. వృద్ధాప్యంలో ఆయన అటు ఇటు తిరిగి సంపాదించ లేకపోయారు. చేతికి అందివచ్చిన కుమారులు ఉన్నా వారిని ఉద్యోగాలకు పంపలేక పోయారు. పానుగంటి కవి శేఖరుని దుస్థితి గురించి ఆయన వ్రాసిన లేఖను ఆంధ్రపత్రికలో యర్రవల్లి లక్ష్మీనారాయణ ప్రచురించాడు ... "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును". 1933 నుండి శారీరకంగా, మానసికంగా ఆయన ఆరోగ్యం చెడి పోయింది. 1935 లో పిఠాపురంలో ఉత్సవాలు నిర్వహించి పురజనులు ఘనంగా సన్మానించారు. ఈ ఉత్సవానికి చిలకమర్తి లక్ష్మీనరసింహం అధ్యక్షత వహించారు. పరిస్థితులు మారి, తీవ్ర మనస్తాపంతో ఈయన అక్టోబరు 7న, 1940లో మరణించాడు.

### మంత్రి సుభాష్‌కు
## సీఎం చంద్రబాబు ప్రశంసలు




**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమరావతి.. ఉండవిల్లి లోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగృహంలో మొంథా తుఫాన్‌లో మెరుగైన సేవలు అందించిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను సీఎం చంద్రబాబు ప్రశంసా పత్రం,జ్ఞాపికతో సత్కరించారు.అటు కోనసీమ జిల్లాలోనూ, ఇన్చార్జి మంత్రిగా ఉన్న కృష్ణా జిల్లా లోనూ తీసుకున్న మెరుగైన తుఫాను సహాయక చర్యలు పట్ల సీఎం ప్రత్యేకంగా అభినందించారు.

### అగ్ని ప్రమాద బాధితులకు
## మంత్రి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సాయం
### నిత్యావసరాలు, బట్టలు అందజేత



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోటిపల్లి.. కె.గంగవరం మండలం కోటిపల్లి రేవులో జరిగిన అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం సాయంత్రం పరామర్శించారు. అమరావతి నుంచి నేరుగా కోటిపల్లి చేరుకుని అగ్ని ప్రమాద సంఘటనను పరిశీలించి వారికి తన వ్యక్తిగత నిధుల నుంచి రూ.20 వేలు చెక్కు ఆర్థిక సహాయం,నిత్యవసరాలు, బట్టలు అందించి ధైర్యం చెప్పారు.కోటిపల్లి రేవులో ఉన్న హొటల్లో టీ కాసేందుకు గ్యాస్ స్టవ్ వెలిగిస్తుండగా గ్యాస్ సిలిండర్ పేలి పోవడంతో ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు మంత్రికు వివరించారు.స్థానికులు అప్రమత్తమై హొటల్లో ఉన్న మహిళను బయటకు తీసుకురావడంతో తప్పిన ప్రాణ నష్టం.అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన వల్లెం భాస్కరరావు,ఆయన భార్య వెంకటరత్నం కుటుంబాన్ని ఆదు కుంటామని మంత్రి సుభాష్ భరోసా ఇచ్చారు. అగ్ని ప్రమాద సమయంలో ప్రాణ నష్టం జరగకుండా కాపాడిన స్థానిక యువకులను మంత్రి సుభాష్ ఈ సందర్భంగా అభినందించారు. మంత్రి వెంట పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్ : ఆర్డీఓ అఖిల



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసంతో పాటు వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ అధికారి డి.అఖిల తెలియచేసారు. కోనసీమ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రామచంద్రపురం డివిజన్ రామచంద్రపురం, కె.గంగవరం, రాయవరం, కపిలేశ్వరపురం, మండపేట మండలాలులో అండర్ 14,17 బాల, బాలికల షటిల్, యోగ, చెస్‌లో ఎంపికలు రామచంద్రపురం శ్రీ కృతివెంటి పెర్రాజు పంతులు హైస్కూల్ క్రీడామైదానం నందు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని బాలబాలికలకు క్రీడల వలన జరిగే ప్రయోజనాలు వివరించారు. రామచంద్రపురం డివిజన్ ఉపావిద్యాశాఖకారి పి.రామలక్ష్మణమూర్తి అధ్యక్షన జరిగిన సభలో మున్సిపల్ ఛైర్మన్ గాధంశెట్టి శ్రీదేవి శ్రీధర్, మండల అధ్యక్షులు అంబటి భవాని,మార్కెట్ కమిటీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ సలాది వెంకప్ప నాయుడు,వార్డ్ కౌన్సెలర్ తోట అమ్మాజీ, గన్నమనేని చక్రవర్తి, రామచంద్రపురం విద్యాశాఖధికారి తాడి వీర్రాఘవ రెడ్డి, ఆలమూరు ఎమ్ఈఓ బి.అప్పాజీ, ఎస్జిఎఫ్ డివిజన్ ఇంచార్జ్ ఆని శ్రీనివాస్, మండల ఇంచార్జిలు లక్ష్మి శ్రీనివాస్, సురేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, సెక్రటరీ సత్యనారాయణ మరియు ఐదు మండలాల వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ఎంపికల్లో మొత్తం 250 మంది బాలబాలికలు పాల్గొన్నారు అని, ఎంపికైన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపుతామని రామచంద్రపురం ఈఓ రామ లక్ష్మణమూర్తి తెలియజేశారు.

## పంటలు పరిశీలించిన పిల్లి సూర్యప్రకాష్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో వెల్ల, కందులపాలెం, తాటిపల్లి, నరసాపురపు పేట, ఓదూరు, చోడవరం గ్రామాల్లో పంటలను పరిశీలించి, రైతుల సమస్యలను పిల్లి సూర్య ప్రకాష్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి, వారి నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం చెల్లించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోలినాటి వరప్రసాద్,ఎంపీపీ అంబటి భవాని మరియు సర్పంచులు ఎంపిటీసీలు, నాయకులు, అనుబంధ విభాగ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ భరోసాతో
# పేదలకు సామాజిక భద్రత లభిస్తుంది : కలెక్టర్ మహేష్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసాతో పేదలకు సామాజిక భద్రత లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక మండల పరిధిలోని ఈదరపల్లి గ్రామంలో సచివాలయం నెంబర్ 2 పరిధిలోని అంబేద్కర్ కాలనీలో సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్ర మంలో ఆయన పాల్గొని స్వయంగా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని ఎన్టీఆర్ భరోసా ద్వారా పేదల జీవన ప్రమా ణాలను పెంచడంతో పాటు, పేదరికమే లక్ష్యంగా ప్రభు త్వం పలు సంక్షేమ కార్య క్రమాలను కూడా అమలు చేస్తోందన్నారు. లబ్ధిదారు లను స్వయంగా కలిసి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరిస్తూ సమస్యలు ఏవైనా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు అవకతవకలకు తావు లేకుండా అత్యంత పారదర్శకత జవాబుదారీత నంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అధికారుల ప్రత్యక్ష పర్య వేక్షణలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదా రులకు పెన్షన్లు అందిస్తున్నామన్నారు. సచివాలయ పరిధిలో 264 సామాజిక భద్రత పెన్షన్ల లబిద్దారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వివిధ క్యాటగిరీల పెన్షన్లకు సంబంధించి జిల్లావ్యాప్తంగా రూ.102 కోట్ల మొత్తాన్ని లబ్ధిదారులకు అందజే యడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛనులు పేద, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు నిబంధనలతో నెలనెలా ఆర్థిక భద్రత కల్పిస్తున్నాయన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేతి వృత్తిదారులు, ట్రాన్స్ జెండర్లు, గీత, కొలిమి కార్మికులు, మత్స్యకారులు, సహజీవన కుటుంబ బాధి తులు, ఇతర లబ్ధిదారులకు నెల నెలా పింఛన్ అందుతోందన్నారు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దనే పింఛన్ అందజేయడం ఒక ప్రత్యేకమైన అంశమన్నారు. జియో-కోఆర్డినేట్స్ నమోదు చేయడం వల్ల పారదర్శకత పెరిగిందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ఉన్న వృద్ధులు, వితంతు వులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, అనారోగ్యంతో బాధపడే వారికి ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమన్నారు పింఛను ద్వారా లబ్ధిదారులు ఇతరులపై ఆధార పడకుండా స్వీయ గౌరవంతో జీవించవచ్చునన్నారు సామాజిక న్యాయం, జీవన ప్రమాణాల మెరుగుదలకు ఉపకరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం జీవన భద్రత కొరకు నెల నెల పారదర్శకంగా అందిస్తున్నారన్నారు. పింఛన్ సదుపాయం లబ్ధిదారులకు రెగ్యులర్ ఆదాయం కల్పించి, భద్రతతో కూడిన జీవన ప్రమాణాన్ని అందించడంలో అండగా భరోసాగా ఈ పథకం నిలుస్తోందన్నారు పెదపూడి పద్మ, డి.సత్యవతి భవాని శాంతిలకు వితంతు పింఛన్లు భవాని బాలు దివ్యాంగునకు ది వ్యాంగ పింఛను అందిం చారు ఈ కార్యక్రమంలో తాహ సిల్దారు దివాకర్ డిప్యూటీ డిఎంహెచ్వో శాస్త్రి డిపిఎం అన్నపూర్ణ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు సీఎం చంద్రబాబు

### ఎన్టీఆర్ భరోసాతో పేదల బతుకులకు ఆసరా - పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతి కుటుంబానికి పెద్ద కుమారునిలా సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నారని, నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. మంత్రి సుభాష్ ఆదేశాలు మేరకు శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాజులూరు మండలం కోలంక, కుయ్యేరు గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, కూటమి పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసామన్నారు. స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం పథకం, అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించి ప్రజలకు మేలు జరిగేలా చేసామన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చా మన్నారు. అలాగే ఆటో డ్రైవర్ ల సేవలో పథకం కూడా అమలు చేసాం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విషప్రచారం చేస్తుందని అన్నారు. ఆ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు సత్యం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎమ్ సి ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మండల టీడీపీ అధ్యక్షులు చావ్వాకుల నారాయణ మూర్తి, ఎంపీడీఓ జె రాంబాబు, కూటమి పార్టీ నాయకులు పలువురు సర్పంచ్ లు సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మైనర్ బాలికలకు రక్షణ కరువైంది

### నిన్న తుని, నేడు బాణాపురం. మైనర్ బాలికలపై ఆగని అఘాయిత్యాలు - మృగాళ్ళ ఆటవిక చర్యలతో మహిళా భద్రత, బాలికల మనుగడ పై తీవ్ర ప్రభావం
### తీవ్రంగా ఖండించిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) - నిందితుడిని త్వరితగతిన విచారించి, శిక్షించాలని డిమాండ్



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా ప్రతినిధి ముసుగులో చెలామణి అవుతూ మైనర్ బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టిన నిందితుడు రాయపురెడ్డి సత్య వెంకట కృష్ణ (బాబీ)ని కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం బాణాపురం గ్రామంలో 10 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన పైశాచిక అఘాయిత్యాన్ని ఖండిస్తూ, రాష్ట్రం లో బాలికలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జి.దైవ కృప, డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ మైనర్ బాలికలపై జరుగుతున్న దారుణాల పరంపర ఆందోళన కలిగిస్తోందని. ఇటీవల కాకినాడ జిల్లా,తునిలో జరిగిన ఘటన మరువకముందే, బాణాపురం ఘటన వెలుగు చూడడం మృగాళ్ళ ఆటవిక చర్యలకు నిదర్శనం అన్నారు. బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఘటనలు పునరావృతమవుతూనే ఉన్నాయన్నారు. ఇది అత్యంత హేయమైన చర్య అని దీనివలన మహిళల మనుగడ, బాలికల భద్రత పెను సవాలు గా మారిందన్నారు. ఈ దారుణానికి పాల్పడిన రాయపురెడ్డి సత్య వెంకట కృష్ణ (బాబీ) పై ఫోక్సో చట్టం, సంబంధిత ఐపీసీ సెక్షన్ల కింద నమోదు చేసిన కేసును, వేగవంతంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన విచారించి, అతనికి కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత బాలికకు, ఆమె కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని, బాలికకు ఉత్తమ కౌన్సెలింగ్, వైద్య సహాయం, విద్య కొనసాగించడానికి భరోసా కల్పించాలని కోరారు. ముఖ్యంగా పాఠశాలలు, బాలికలు తిరిగే ప్రాంతాలలో మహిళా పోలీసులు, భద్రతా సిబ్బంది పర్యవేక్షణ పెంచి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు,బాలికల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. సమాజంలో ఇటువంటి నేరాలు పెరగకుండా, ప్రజల్లో స్త్రీలపై గౌరవం పెరిగేలా, లైంగిక విద్యపై అవగాహన పెంచే కార్యక్రమాలను చేపట్టాలని ఐద్వా ద్వారా డిమాండ్ చేశారు.

# లంక గ్రామాల్లో పర్యటించిన వేగుళ్ళ లీలాకృష్ణ...



**కపిలేశ్వరపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** మొంథా తుఫాన్ కారణంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో ఉన్న వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన నగదు, నిత్యావసర సరుకులను శనివారం మండపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ పంపిణీ చేశారు. కపిలేశ్వరపురం మండలంలోని అద్దంకివారిలంక, నారాయణలంక, వీధివారిలంక, కేదార్లంక మొత్తం నాలుగు లంక గ్రామాలకు సంబంధించి పునరావాస కేంద్రంలో ఉన్న 75 మంది కుటుంబాలకు 3 వేలు రూపాయలు చొప్పున పరిహారం ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం అందించారు. ప్రత్యేకించి మత్స్యకారులకు సంబంధించి 167 మంది కుటుంబాలకు 50 కేజీల బియ్యంతో పాటు ఒక లీటరు వంట నూనె, ఒక్కో కేజీ చొప్పున కందిపప్పు, చక్కెర, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు ను పంపిణీ చేశారు. లీలాకృష్ణ మాట్లాడుతూ తుఫాన్ సమయంలో ప్రజలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం వ్యవహరించిందని కొనియాడారు. మొంథా తుఫాన్ బాధితులను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రాణ, పశు, ఆస్థి నష్టం ఉండొద్దనే కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం పనిచేసిందన్నారు. ఫించను పంపిణీకి ఎటువంటి ఇబ్బంది లేకుండా మండపేట నియోజకవర్గంకు సంబంధించి పునరావాస కేంద్రంలో ఉన్న వారందరికీ ప్రభుత్వం వారు ప్రకటించిన నగదు, నిత్యావసర సరుకులను అందించే విధంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారని తెలిపారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సేవలు భేష్
### ఎంపీ హరీష్‌కు కితాబు ఇచ్చిన సీఎం చంద్రబాబు





**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో నీ భేష్ అంటూ అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కితాబు ఇచ్చారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వం సూచించిన ముందస్తు చర్యలకు అధికారులను సమన్వయం చేయడం, అలాగే పునరావాస కేంద్రాలకు వెళ్లాలని తీర ప్రాంతాల ప్రజలకు ఎమ్మెల్యే లతో కలసి గ్రామస్తులకు సూచించడంలో చురుగ్గా వ్యవహరించడంలో హరీష్ ముందున్నారు. అలాగే తుఫాన్ తీరం దాటే సమయంలో మంగళవారం అర్థరాత్రి వేళ అంతిర్వేది పునరావాసానికి చేరుకుని అక్కడ ఉన్న వారికి ధైర్యం చెప్పి అండగా నిలిచినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంపీ హరీష్ ను ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికను అందజేశారు. తనపై నమ్మకంతో గెలిపించిన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు సేవ చేయడం నా బాధ్యత అని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

## తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు సరఫరా



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** మొంథా తుఫాన్ బాధితుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ ద్వారా 2,712 కేజీలు ఉల్లిపాయలు,2,712 బంగాళదుంపలు తుఫాన్ బాధ్యత సహాయార్థం పునరావస కేంద్రాల్లో ఉన్నటువంటి ప్రజలకు అందించాలని ఆదేశాలు జారిచేయడం జరిగింది. అందులో భాగంగా ప్రభుత్వ నుంచి వచ్చిన బంగాళదుంపలు, ఉల్లిపాయలను ద్రాక్షారామం మార్కెట్ యాడ్ నుంచి ఛైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్ ఆధ్వర్యంలో కే.గంగవరం, రామచంద్రపురం రూరల్ మండలాలకు సరఫరా చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్-ఛైర్మన్ నాగేశ్వరి నాగార్జున సభ్యులు నారపరెడ్డి బలరాం,జక్కంపూడి బాబులు, సలాది పుష్పవతి, విజయ భాస్కర్, చిన్ని కృష్ణ, రాఘవేంద్ర,వళ్ళు అర్జున్ రావు, రెడ్డి శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరవతరగతి విద్యార్థినిపై లైంగిక దాడి
### జనసేన నాయకుడు రాయపురెడ్డి బాబిని వెంటనే అరెస్ట్ చేయాలి



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఐపోలవరం మండలం బాణాపురంకు చెందిన ఆరవతరగతి విద్యార్థిపై లైగింక దాడికి పాల్పడ్డ రాయపురెడ్డి బాబిని వెంటనే అరెస్ట్ చేయాలని బిఎస్‌పి పార్టీ డిమాండ్ చేస్తోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పోలీసులు అండగా ఉండాలని, బాబినీ వెంటనే అరెస్ట్ చేయాలని అతన్ని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బహుజన సమాజ పార్టీ పాలమూరు మోహన్ బాబు పోలీసు యంత్రాంగాన్ని కోరారు.

### పునరావాస కేంద్రాలలో ఉన్నవారికి
## ప్రభుత్వ తుఫాన్ ఆసరా అందజేత...
### తుఫాన్ బాధితులకు భరోసా కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది ...
### ఎమ్మెల్యే వేగుళ్ల, ఏపీ ఎస్ఐ డీసీ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ



**కపిలేశ్వరపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** మొంథా తుఫాన్ కారణంగా మండపేట నియోజకవర్గంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో ఉన్న బాధితులు అందరికీ ప్రభుత్వం ప్రకటించిన నగదు, నిత్యవసర సరుకులను అందిచటం జరిగిందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన కపిలేశ్వరపురం మండలం, కపిలేశ్వరపురం, వల్లూరు గ్రామాలలోని పునరావాస బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన నగదు, నిత్వవసర సరుకులను రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ళ లీలా కృష్ణలు కలసి పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ మండపేట నియోజకవర్గంలో 1740 మందిని పునరావాస కేంద్రాలకు తరలించటం జరిగిందన్నారు. వారిలో 476 మందికి ఒక్కొక్కరికీ వెయ్యి రూపాయలు, 613 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి మూడు వేల రూపాయలు అందించామన్నారు. అంతేకాకుండా ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, మత్స్యకార కుటుంబాలకు ప్రత్యేకించి 651 మందికి 50 కేజీల బియ్యం అందించటమేకాకుండా బియ్యం తో పాటు ఒక లీటరు వంట నూనె, ఒక్కో కేజీ చొప్పున కందిపప్పు, చక్కెర, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు ను పంపిణీ చేయటం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

ఆదివారం, 02 నవంబర్ 2025
www.viswamvoice.com



## ప్రజాసేవలో పరితపించే 'పంతం'కు

# సీఎం చంద్రబాబు ప్రశంస

### 'మొందా' తుఫాన్ ఫైటర్ అవార్డును అందుకున్న గ్రామీణ ఎమ్మెల్యే నానాజీ..




**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల వచ్చిన "మొంధా' పెను తుఫాన్‌ను అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా ఎదుర్కొని బాధితులను పునరావాస శిభిరాలకు ముందస్తుగా పంపించి అన్ని రకాల సహాయ సహకారాలు అందించిన ఎప్పటికప్పుడు ఎప్పటికప్పుడు పూర్తి పర్యవేక్షణలో రాత్రనకా పగలనకా ఒక సైనికుడు లా పని చేసిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు వారి చేతుల మీదుగా "మొందా' తుఫాన్ ఫైటర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ తన సేవకు గుర్తింపు వచ్చినందుకుగాను సీఎంకు అభినందనలు తెలియజేశారు.

## వైకాపాకు టాటా గుడ్ బై...


# తెదేపాలోకి వెల్కమ్..



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొందరు సభ్యులు టాటా గుడ్ బై చెప్పేసారు. గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు గాదు రాఘవ, తిమ్మరాజు చెరువు నీటి సంఘం మాజీ డైరెక్టర్ కాళ్ళ త్రిమూర్తులు, బోను రాంబాబు నాయకత్వంలో చెప్పుకోతగ్గ స్థాయిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులుఆ పార్టీకి రాజీనామా చేసి, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే సత్యప్రభ కొత్తగా చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు కొత్తగా చేరిన కార్యకర్తలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే సత్యప్రభ ప్రజలకు చేరువగా ఉండే తీరూ, ఆమె సేవా దృక్పథం, పని చేస్తున్న విధానం తెలుగు దేశం పార్టీ పట్ల ఆకర్షితులు అయ్యేలా చేసిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ ప్రజలు కూటమి పాలన పట్ల సంతోషంగా ఉన్నారని చెప్పడానికి లింగంపర్తి గ్రామం నుండి ఈ విధంగా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు టీడీపీలో చేరడమే నిదర్శనం అని పేర్కొన్నారు. వైసీపీ పార్టీకి ఇక భవిష్యత్తు లేదని, ఆ విషయాన్ని ప్రజలు స్వయంగా గ్రహించారని ఆమె వ్యాఖ్యానించారు. పార్టీలో చేరిన కొత్త కార్యకర్తలు స్థానిక నాయకులతో సమన్వయం కలిగి పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర స్థాయి పదవిలో కొనసాగుతున్న మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు స్వగ్రామమైన లింగంపర్తి నుంచే చెప్పుకోతగ్గ నష్టం సంభవించడం విశేషం. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, స్థానిక నాయకులు పెంటకోట శ్రీధర్, నూకతాటి ఈశ్వరుడు, మూది నారాయణ స్వామి, సూతి బూరయ్య, బోదిరెడ్డి గోపి, జి.సూరిబాబు, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనానికి గురైన కోటీ 36 లక్షల విలువైన 800 సెల్ఫోన్లు

# బాధితులకు అందజేత : జిల్లా ఎస్పీ బిందుమాధవ్




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో అపహరణకు గురైన, వివిధ కారణాలతో పోగొట్టుకున్న 800 సెల్ఫోన్లను ఐటీ కోర్ విభాగం గుర్తించి వాటిని బాధితులకు కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అందజేశారు. వీటి విలువ కోటీ 36 లక్షల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. శనివారం కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జి.బిందు మాధవ్ సెల్ఫోన్ల గురించి వివరాలను అందించారు. ఈ సందర్భంగా బిందు మాధవ్ మాట్లాడుతూ ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న సందర్భంలో ఐటీ కోర్కు వచ్చిన ఫిర్యాదును సీఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 10విడతల్లో 5కోట్ల 37లక్షల77వేల రూపాయల విలువ చేసే 3351మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసినట్లు ఎస్పీ బిందు మాధవ్ చెప్పారు. ఆపరేషన్ మోబి ట్రాక్కు అధునాతన డిజిటల్ ఫోరెన్సిక్, జీపీఎస్ ట్రాకింగ్, ఐఎమ్ఈఐ ట్రేసింగ్, సైబర్ నిఘా టూల్స్ ప్రధాన కారణమన్నారు. మొబైల్ పోగొట్టుకున్న వెంటనే బ్యాంక్ ఖాతాలను బ్లాక్ చేయాలని, సిమ్ కార్డు డిసేబుల్ చేయాలన్నారు. మోబి ట్రాక్ నెంబర్ 94906 17852కు ఫిర్యాదు చేయాలని కోరారు. సెకండ్ ఫోన్లు కొనేముందు కొనుగోలు దారులు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో ఐటీ కోర్ టీం సిఐ డి.దుర్గా శేఖర్ రెడ్డి, ఎస్బి డిఎస్పీ కెవివి సత్యనారాయణ, డీసీఆర్బీ సిఐ రవికుమార్, ఐటీ కోర్ సిబ్బంది, సెల్ ఫోన్ బాధితులు పాల్గొన్నారు.

# పబ్లిక్ పార్కులను ప్రైవేటీకరిస్తే ప్రజలు వ్యతిరేకించండి..



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** నిత్యం పార్కులో వాకింగ్, జాగింగ్, ఎక్ససైజ్, యోగా, పార్క్‌కి విచ్చేయుచున్న ప్రజలందరూ పబ్లిక్ పార్కులను ప్రైవేటీకరిస్తే వ్యతిరేకించాలని గాంధీనగర్ పార్క్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. కాకినాడ గాంధీనగర్ పార్క్ వద్ద శనివారం ఉదయం గాంధీ నగర్ పార్క్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో వాకర్స్, షటిల్ టీమ్స్, యోగ సభ్యుల ఆధ్వర్యంలో నిరసన చేయటం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పబ్లిక్ పార్కులను ప్రైవేటీకరణ చేసి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలనే విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు పబ్లిక్ పార్కులను దూరం చేయొద్దని, అందరికీ అందుబాటులో ఉండే పబ్లిక్ పార్కులను ప్రభుత్వంలోనే కొనసాగించాలని, నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ కి వచ్చే ఆదాయంతో, ప్రత్యేక నిధులతో పార్కులను అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. పార్కులను ప్రైవేటీకరిస్తే ఎంట్రన్ రుసుము వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తారని ప్రజలు పార్కులను ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని ఆయన అన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, గోడి వెంకట్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే పాకులను ప్రైవేటీకరించుటకు కౌన్సిల్ ఆమోదానికి చర్చ పెట్టగా దానిని కౌన్సిలంతా ఏకగ్రీవంగా వ్యతిరేకించారని, ప్రజలు నిత్యం ఆహ్లాదకరంగా ఉండే ప్రదేశం పార్కులని అలాంటి పార్కులను ప్రైవేటీకరణ చేస్తే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని వారన్నారు. పబ్లిక్ పార్కులను ప్రైవేటీకరిస్తే ప్రజా ఉద్యమాలు చేపడతామని ఉద్యమిస్తామని వారన్నారు. అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తోకల ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ కాకినాడ పరిధిలో ఉన్న 9 పార్కులను ప్రైవేటు వ్యక్తులుకు అప్పగిస్తున్నారని, అన్ని పార్కుల్లో ఉన్న అసోసియేషన్ల ద్వారా నిరసనలు వ్యక్తం చేయాలని, జేఏసీ ద్వారా త్వరలో జిల్లా కలెక్టర్ కలుస్తామని ఆయన అన్నారు. గాంధీనగర్ పార్క్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల్లో చైతన్యం కోసమే నా పయనం....

## బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర యాదవ్



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** అధికారం దక్కించుకునే నిమిత్తం ఓట్ల కోసం బీసీలను వినియోగించుకొని అధికారంలో వచ్చిన తర్వాత వారిని దూరంగా పెడుతున్న అన్ని రాజకీయ ప్రధాన పార్టీల వివక్షను బీసీలు గ్రహించాలని బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు రాష్ట్రంలో అధికారం కోసం బీసీలకు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత వారిని దూరం పెడుతున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని బీసీలకు పిలుపునిచ్చారు బీసీలలో రాజకీయ చైతన్యం మార్పు తెచ్చేందుకు తన కొనసాగి తన పయనం కొనసాగుతుందని రామచంద్ర యాదవ్ చెప్పారు. శనివారం సాయంత్రం కాకినాడ రూరల్ ఇంద్రపాలెం గ్రామంలో బీసీ ప్రజా సంక్షేమ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి రాజేశ్వరరావు స్వగృహానికి రామచంద్ర యాదవ్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయనికి రాజేశ్వరరావు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలైనా బీసీల రక్షణ చట్టం తీసుకురాలేకపోయారన్నారు. ఏర్పాటుకు ఎటువంటి నిధులు ఖర్చు జరగదని తెలిసినా సీఎం చంద్రబాబు ఈ చట్టంపై దృష్టి సారించలేదన్నారు. కొందరు రాజకీయ నాయకులు బీసీలపై ఎస్సీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలోగా పార్టీను బలోపేతం చేసి తర్వాత జరిగే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవ్వడానికి పార్టీ క్యాడర్ను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. 78ఏళ్ల నాటి నుండి బీసీ సమస్యల గురించి మాట్లాడుతున్నారే తప్పా వారి సమస్యలను తీర్చడానికి ఆయా పార్టీల నాయకులు శ్రద్ధ పెట్టలేదన్నారు. రాష్ట్రంలో రెండు ప్రధాన పార్టీలను దూరం పెట్టి బీసీలు రాజాధికారం సాధించుకోవడానికి తన వంతు ఎనలేని కృషి చేస్తానని అందుకు బీసీలందరూ సహకరించాలని రామచంద్ర యాదవ్ చెప్పారు. జిల్లా బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు వాసంశెట్టి రాజేశ్వరరావు మాట్లాడుతూ బీసీలలో చైతన్యం పెంచేందుకు బోడే ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై అన్యాయంపై రామచంద్ర యాదవ్ పోరాటం అభినందనీయమని వాసంశెట్టి అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కముజు నెహ్రు, గొంప శివకుమార్, తొర్లపాటి శీతల్, పెంకే వేణుగోపాల్, అనుసూరి సతీష్, అనుసూరి శివ, తాళ్లూరి శ్రీనివాస్, కొమ్మనబోయిన వెంకటేశ్వరరావు, మాచవరపు సోమేష్, మాసుమేను శ్రీరామ్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం,అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ గొల్లపూడి త్రిమూర్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర పంచాయతీ కౌన్సిలర్లు అలమండ చలమయ్య,బొద్దిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జయంతి రోజునే ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరుపుకోవడం మన అదృష్టమని,పొట్టి శ్రీరాములు సుమారు50 రోజులు అమర నిరాహార దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకుని వచ్చిన మహానుభావుడని కొనియాడారు.అనంతరం గొల్లపూడి త్రిమూర్తులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు, ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలకు హాజరైన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్,చిక్కాల లక్ష్మణరావు,వాగు కామేశ్వరరావు, గ్రంధి కృష్ణ,రత్నాజీ, గొల్లపూడి సత్యనారాయణ, జి.సత్తిబాబు, ముప్వ మూర్తి, జి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితుల ఆర్థిక సహాయాన్ని అడ్డుకున్న జనసేన...!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలో మొంధా తుఫాన్ భారీ వర్షం కారణంగా ఇండ్లకు నష్టం సంభవించిన బాధితులకు, తుఫాన్ కారణంగా కుటుంబ జీవనం గడవడం కష్టమై సహాయం కోసం ఎదూరు చూస్తున్న 20 మంది నిరుపేద వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు తదితరులకు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు, విజయవాడ రైల్వే డివిజన్ వినియోగదారుల సలహా మండల సభ్యులు గొర్లి నాగేశ్వరరావు తన సొంత సొమ్ముల నుంచి ఒక్కో కుటుంబానికి రూ.1,500 విలువ చేసే 26 కేజీల బియ్యం బస్తాలను, రూ. 5,000 నగదు చొప్పున శనివారం పంపిణీ చేయాలని తలపెట్టిన సహాయ కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడింది. కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ స్ఫూర్తితో గొర్లి నాగేశ్వరరావు జనసేన పార్టీ తరఫున ఆర్థిక సహాయం అందించే మహాత్కార్యానికి నాగేశ్వరరావు నడుంబి గించారు. ఈ క్రమంలో తొలుత అక్టోబరు నెలలో గురువారం 29 న కత్తిపూడి, మండపం పంచాయతీ కొండ గౌరంపేట, మండపం, శంఖవరంలోని నాలుగు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.1,500 విలువ చేసే 26 కేజీల బియ్యం బస్తాలను, కొంత మొత్తంలో నగదును తన వ్యక్తిగత సాయంగా ఆయా గ్రామాల జనసేన నాయకుల సమక్షంలో గొర్లి నాగేశ్వరరావు అందించారు. ఈ క్రమంలో రెండవదిగా కత్తిపూడి కొత్తూరు 8 వ వార్డులో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు మొంథా తుఫాను బాధితులకు ఆర్థిక సహాయం పంపిణీని నాగేశ్వరరావు సంకల్పించారు.అందుకు అనుగుణంగా గత మూడు రోజులుగా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ శనివారం ఉదయం 8 గంటల నుంచీ గొర్లి నాగేశ్వరరావు సన్నహాలు చేస్తుండగా తీరా పంపిణీ సమయం 3 గంటలు దగ్గర పడ్డాక రాష్ట్ర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గం పార్టీ బాధ్యతలను తాత్కాలిక ప్రాతిపదికన నిర్వహిస్తున్న మేడిశెట్టి సూర్య కిరణ్ (కత్తిపూడి బాబి) వర్గం కార్యక్రమ నిర్వహణ, సాయం పంపిణీలకు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాదు.. కాదు... మాట ఇచ్చాం గనుక ససేమిరా పంపిణీ చేసీ తీరాల్సిందేనని గొర్లి నాగేశ్వరరావు వర్గం తీర్మానించుకుని భీష్మించుకు కూర్చుంది. ఫలితంగా రెండు వర్గాల మధ్య పరస్పరం వాగ్యుద్ధం జరిగింది. ఇంతలో అన్నవరం పోలీస్ స్టేషన్ ఎస్సై సురేష్ బాబు, ఆయన బృందం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా సామరస్య పూర్వకంగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తే దానికి ఏ వర్గమూ వెనక్కి తగ్గలేదు. దీంతో విషయం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు తుమ్మల బాబు దృష్టికి వెళ్లింది. ఆయన నాగేశ్వరరావుతో చరవాణీలో మాట్లాడి వప్పించడంతో ఈ రోజు పంపిణీ చేయాల్సిన మొంథా తుఫాను బాధితుల సహాయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు, తర్వాత ఎప్పుడు పంచేదీ తెలుపుతామని గొర్లె నాగేశ్వరరావు చివరకు తీవ్ర నిరాశతో సాయంత్రం 5.45 గంటలకు ప్రకటించారు. దీంతో సమస్య సామరస్యంగా పరిష్కారం అయ్యింది. పేదలకు పెట్టని వారు ఎలాగూ పెట్టడం లేదు. పెట్టే వారినీ పెట్టనీయడం లేదంటూ లబ్దిదారులు, పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన నాగేశ్వరరావు వర్గం పెదవి విరుస్తూ వెనుదిరిగారు. ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల కార్యదర్శి నల్లల రామకృష్ణ, కాకినాడ జిల్లా టెలికమ్యూనికేషన్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ, పార్లమెంటరీ కమిటీ సభ్యులు రావూరి వెంకటేశ్వరరావు, పార్లమెంటరీ కమిటీ సభ్యులు గౌతు లక్ష్మి, ప్రత్తిపాడు నియోజకవర్గం ఐటి కోఆర్డినేటర్ సత్యంశెట్టి రాజేష్, మండపం జనసేన నాయకులు పోలం వెంకటరత్నం, పోలం పద్మ, సీనియర్ నాయకులు వేల్పుల నరసింహమూర్తి, సుంకర వెంకటసూరి, చాగంటి రాజులు, చాగంటి అప్పారావు, నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ఇరు వర్గాల జన సైనికులు పాల్గొన్నారు.

# తుఫాను బాధిత మత్స్యకారులకు సాయం పంపిణీ



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మొంథా తుఫాను ప్రభావంతో ఉపాధిని కోల్పోయి తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్న మత్స్యకారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్ ఉపశమన సహాయక చర్యలను ప్రభుత్వం చేపట్టింది. దీనిలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం ఏలేశ్వరంలోని ఏరేరు జలాశయం పరివాహక ప్రాంతంలో ఉపాధిని కోల్పోయిన బాధిత మత్స్యకారులకు మత్స్యశాఖ, పౌర సరఫరాల శాఖ, రెవెన్యూశాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ సహాయాన్ని శుక్రవారం పంపిణీ చేశారు. ఏలేశ్వరంలోని వేడుకల నిర్వహణా భవనంలో ఏర్పాటు చేసిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో సుమారు 406 మత్స్యకార కుటుంబాలకు పౌర సరఫరాల శాఖ ద్వారా 50 కేజీల బియ్యం, 1 కేజీ కందిపప్పు, 1 కేజీ ఆయిల్ ప్యాకెట్, 1 కేజీ పంచదార, మార్కెటింగ్ శాఖ ద్వారా ఉల్లిపాయలు, బంగాళా దుంపలు తదితర నిత్యాసర సరుకులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ ప్రభుత్వం తరఫున పంపిణీ చేశారు. అలాగే వేట సమయంలో చనిపోయిన మర్రివీడుకు చెందిన ముంగర కాళహస్తి, ఏలేశ్వరంకు చెందిన గుదే శ్రీను కుటుంబాలకు మత్స్యశాఖ ద్వారా మొదటి విడతాగా ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సహాయం చెరొక రూ. 5 లక్షలను చెక్కుల రూపంలో ఇదే కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ అందించారు. అంతే గాకుండా నేషనల్ కోనేటి డెవలప్మెంట్ కార్పొరేషన్, ఫిష్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ పథకాల నుంచి ఏలేశ్వరం మత్స్య సహకార సంఘానికి రూ.2,54,000 మొదటి విడతాగా పంపిణీ చేశారు. మొంథా తుఫాన్ పర్యవసానంగా తాత్కాలికంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాల రోజువారీ జీవికకు కొంత ఊతంగా ఉపయోగపడేలా ఈ సహాయన్ని ప్రభుత్వం అందిస్తోందని అధికారులు ప్రకటించారు. ఇప్పుడు జీవనోపాధిని కోల్పోయిన మత్స్యకారులు త్వరలోనే తమ ఉపాధిని పునరుద్ధరించుకునేందుకు సానుకూల పరిస్థితులు ఏర్పడతాయని అధికారులు సూచించారు. ఈ సహాయ కార్యక్రమం ప్రభుత్వం విపత్తు బాధితుల పట్ల చూపుతున్న సానుభూతి, సంక్షేమ చర్యల్లో భాగమని, మరిన్ని ఉపశమన చర్యలను ప్రభుత్వం త్వరలో ప్రకటించ నున్నాదని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సంఘం కార్పొరేషన్ చైర్మన్ మూది నారాయణ స్వామి, ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్ పర్సన్ ఆలమండ సత్యవతి చలమయ్య, జిల్లా బి.సి. కార్పొరేషన్ ఈడి, ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, జిల్లా మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ బి.రాజేంద్రరావు, ఏలేశ్వరం మండల తహసిల్దార్ కుశరాజు, పౌర సరఫరాల శాఖ అధికారి రవి, తెలుగు దేశం పార్టీ నాయకులు బుదిరెడ్డి గోపి, జ్యోతుల పెదబాబు, మత్స్యకార సంఘ నాయకులు పాల్గొన్నారు.



# 72 లీటర్ల సారా, 4 బెల్లం బస్తాలు పట్టివేత

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మండపం జాతీయ రహదారి కూడలిలో గురువారం రాత్రి 10 గంటలకు ఆటోలో తరలిస్తున్న 72 లీటర్ల సారా పొట్లాలను, నాలుగు బెల్లం బస్తాలను పోలీసులు తమ రోజువారీ తనిఖీల్లో భాగంగా స్వాధీనం చేసుకున్నారు. సారాని తయారు చేసిన ప్రాంతం పెదమల్లాపురం దగ్గరలోని పోలవరం శివారు అటవీ కొండ ప్రాంతంలోని సారా బట్టీలను కనుగొని సుమారు 1,500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసారు. సారా తయారీకి ఉపయోగించే వంట సామాగ్రి, గ్యాస్ పొయ్యి, గ్యాస్ సిలిండర్లను, ఆటోనూ స్వాధీనం చేసుకున్నారు. శంఖవరం మండలం గౌరవంపేటకు చెందిన నాగబాబు, పోలవరంనకు చెందిన సత్తిబాబు, రౌతులపూడి మండలం మెరక చామవరంనకు చెందిన ధర్మరాజు అనే ముగ్గురు నిందితులను అదుపులోనికి తీసుకుని వారిపై ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ చట్టం ప్రకారం క్రైమ్ నెంబర్ 325/2025 యు/ఎస్ 7(బి) రెడ్ విత్ 8(ఎ) 8(బి)గా కేసును నమోదు చేశారు. ప్రత్తిపాడు మ్యాజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా 14 రోజుల కాలంపాటు రిమాండ్ విధించారు.

# ఘనంగా వుల్లి 74వ జన్మదిన వేడుకలు : నీరుకొండ



కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ : కోరుకొండలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజమహేంద్రవరం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వుల్లి సూర్య ప్రకాష్‌రావు 74వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరుకొండ బాబ్జి తెలిపారు. శనివారం కోరుకొండ సూర్యప్రకాష్ రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని భారతీయ స్టేట్ బ్యాంకు వద్ద ఉన్న వుల్లి సూర్య ప్రకాష్‌రావు విగ్రహానికి పలువురు నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడుతూ, ఆయన ఆశయాలు నేటి నాయకులకు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వుల్లి అప్పన్న దొర, కటకం సత్యనారాయణ, కటకం చలం, కర్రి వీర గణేష్, బదిరెడ్డి దొర, వుల్లి కాశి, వీరేష్, వుల్లి చల్లారావు, ముసిని శ్రీను, చిట్టిబాబు, కాలచర్ల నాగు, కాలచర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి ఆలయంలో

# భక్తులు ప్రత్యేక పూజలు



కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ : కోరుకొండ దేవుని కోనేరు వద్ద వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక శనివారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించిన భక్తులు స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు ఇరగవరపు రఘు ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు మూడు రోజులు పాటు శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి వార్షిక మహోత్సవాలు భక్తుల సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. 14వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకాలు, 15వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి సామూహిక కళ్యాణ మహోత్సవం, 16వ తేదీ ఉదయం 9 గంటలకు స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. కళ్యాణం చేయించుకునే దంపతులు 99123 13410,83742 95893 చరవాణికి ఫోన్ చేసి, 300 రూపాయలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పలకం శెట్టి శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### సీతానగరం మండలంలో అన్న సమారాధనలో పాల్గొన్న

# రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి



సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ : సీతానగరం మండలం చిన్నకొండేపూడి గ్రామంలోని లక్ష్మీదేవి గుడి వద్ద నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో రుడా చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ & రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం అత్యున్నతమైన దానం. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సానుభూతి, మానవతా విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. స్థానిక గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు భారీగా హాజరై అన్న సమారాధనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సీతానగరం మండల కూటమి నాయ కులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### ఘనంగా శ్రీ శివసాయి కూచిపూడి కళాక్షేత్రం

# 3వ వార్షికోత్సవ విజయోత్సవ సభ



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : శ్రీ వేంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో నాట్యం మోక్ష సాధనం అనే సంకల్పంతో శ్రీ శివసాయి కూచిపూడి కళాక్షేత్రం నిర్వహికురాలు కళా తపశ్వి తణుకు సాయి మాధవి ఆధ్వర్యంలో చిన్నారులు, విద్యార్థినిలతో అంగరంగ వైభవోత్సవంగా కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో సాయి మాధవి విద్యార్థినిలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు చేస్తు వారి వారి ప్రతిభలను చాటుకున్నారు. వారి నాట్య ప్రదర్శనలు చూసిన గురువులు ఎంతో అబ్బుర పడి సాయి మాధవిని కితబులతో ముంచెత్తారు. కళలకు ఎంతో ప్రసిద్ధి గాంచిన సాహితీ నగరం రాజమహేంద్రిలో ఇంత గొప్ప కళాక్షేత్రం నిర్వహిస్తు కూచిపూడి కళకు జీవం పోస్తున్న సాయిమాదవి సేవలను పలువురు కొనియాడారు. ఎంతో మంది చిన్నారులకు కూచిపూడి నాట్యంలో శిక్షణ ఇస్తు ఈ కళ సాంప్రదాయాలను, ప్రత్యేకతను, హిందూ ధర్మ గొప్ప తనాన్ని జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుతున్న ఈ కళాక్షేత్రం భవిష్యత్ లో రాష్ట్రపతి అవార్డును సొంతం చేసుకోవటం ఖాయమని పలువురు వక్తలు ఆశాభావం వ్యక్తపరిచారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ఈ కళాక్షేత్రం నుండి మంచి మంచి అవార్డులు, మెమోంటోలు దక్కించుకున్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో పెద్దలు, గురువులు, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొని ఎన్నెన్నో వారి ఆనందాలను పంచుకున్నారు.

# నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం..

### 24వ డివిజన్లో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా స్థానిక 24వ డివిజన్లో అర్హులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రావడంతోనే ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు మొదటి అడుగు పడిందన్నారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అని ఎన్టీఆర్ చెప్పారు... ఆయన స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేదలపై శ్రద్ధ పెడతాం.. అనునిత్యం వినూత్నంగా ఆలోచిస్తాం... ఆర్థిక అసమానతలు లేని సమాజం చూడాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. షరతుల్లేని సంక్షేమం అందించడం వల్ల కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా, ఆనందంగా, నమ్మకంగా ఉన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిమాట... ప్రతి హామీ నెరవేరుస్తున్నామని అన్నారు. నగరంలో ఇటీవలే 6 వేల రైస్ కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మరో రెండు నెలల్లో కొత్త పెన్షన్లు అందించడం జరుగుతుందన్నారు. నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడం జరుగుతొందన్నారు. నగరంలోని రోడ్లకు పడిన ప్రతి గుంతను పూడ్చే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగమే

# ఆంధ్ర రాష్ట్ర అవతరణ

### రాజమహేంద్రి మహిళా కళాశాల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు ఘన నివాళి




రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం రాజమహేంద్రవరం మెయిన్ రోడ్‌లో గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ.కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ టి.కే.విశ్వేశ్వర రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కే.ఎస్. ప్రసాద్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ టీ.కే.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందు ఆంధ్రప్రదేశ్ నుంచి ఎవరైనా ఢిల్లీకి వెళితే వారందరినీ మదరాశీలు అని ఉత్తర భారతదేశానికి చెందిన వారు అనే వారిని, తెలుగు వారందరికీ ఒక రాష్ట్రం ఉండాలని ఆకాంక్షతో అమరజీవి పొట్టి శ్రీరాములు 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు కోల్పోయారని ఆయన ప్రాణ త్యాగానికి గుర్తుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు భాషా ప్రాతిపదికన రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేశారని విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కే.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ మహనీయుడైన పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు నాంది పలికిందని తెలుగు మాట్లాడే ప్రజలు ఆనందంగా జీవించడానికి ఆ మహానుభావుడి ప్రాణత్యాగమే కారణమని మనందరం గుర్తుంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. పిఓ దంటు వీర వెంకటరావు, సి.హెచ్.మౌనిక, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

### సీతానగరం మండలంలో

# ముంపు ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

### రైతుల సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ కీర్తి చేకూరి



సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ : సీతానగరం, కోరుకొండ మండలాల్లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం పర్యటించారు. రాపాక, మునగాల, శ్రీరంగపట్నం గ్రామాల్లో స్థానిక రైతులు, ప్రజలతో ముంపు సమస్యలపై మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరిపి, ప్రతి సంవత్సరం తుఫాన్ల వలన ముంపు ప్రభావితమవుతున్న ప్రాంతాలను పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులు తొర్రిగడ్డ, కూనవరం డ్రెయిన్లను వెడల్పు చేసే ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినట్లు కలెక్టర్‌కు వివరించారు. అలాగే 53 ట్యాంకుల పనులు చేపట్టవలసి ఉందని తెలియజేశారు. శ్రీరంగపట్నంలో రైతులతో ముఖాముఖీగా మాట్లాడిన కలెక్టర్ కీర్తి చేకూరి, పంటలకు సంభవించిన నష్టంపై సవివరంగా ఆరా తీశారు. కలెక్టర్ పర్యటనతో రైతుల్లో నమ్మకం, భరోసా ఇవ్వడం జరిగింది. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యక్షంగా పర్యటించి, రైతుల సమస్యలు వినడం ద్వారా కలెక్టర్ కీర్తి చేకూరి రైతుల్లో భరోసా కలిగించారు. విభాగాల సమన్వయంతో ముంపు నివారణ చర్యలు వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నష్ట నివారణ చర్యలపై అధికారులు రైతుల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జె.శశిబిందు మాట్లాడుతూ ప్రస్తుతం పంట పూత దశకు రాలేదని, పొలం నుంచి నీరు బయటకు పోయేలా చర్యలు తీసుకుంటే పంట పునరుద్ధ రించవచ్చు అని తెలియ చేస్తూ, పూత దశలో ఉంటే నష్టం అధికంగా ఉండేది అని తెలిపారు. పంట సంరక్షణ పద్ధతులపై రైతులకు మార్గదర్శకత్వం ఇవ్వడానికి సోమవారం శాస్త్రవేత్తల బృందం సందర్శించనుందని వెల్లడించారు. ఈ పర్యటనలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్.కృష్ణ నాయక్, ఇరిగేషన్ డి.ఈ. పి.పురుషోత్తం, తహసిల్దార్‌లు, ఎంపీడీవోలు, ఇరిగేషన్ జెఈలు, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ సిబ్బంది కొరతతో

# ప్రజా సమస్యలేం పరిష్కారమౌతాయ్..?

### రిప్రజంటేషన్లకే పరిమితమైన ప్రజా సమస్యలు

### ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పోలీస్ శాఖ నత్తనడక - సామాజిక వేత్త కృష్ణచైతన్య విమర్శ





రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : పోలీస్ సిబ్బంది కొరతతో ప్రజా సమస్యలేం పరిష్కారమౌతాయని, ప్రజా సమస్యలు కేవలం రిప్రజంటేషన్లకే పరిమితమౌతున్నాయని సామాజికవేత్త కృష్ణ చైతన్య అవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయం వెలుపల విలేకర్లతో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పోలీస్ వ్యవస్థ నత్తనడకగా సాగుతుంది అని, రాజమహేంద్రవరం నగర ప్రజలు సమస్యల ఊబిలో కూరుకుపోయి నతమతమౌతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంవత్సరం క్రితం ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యలపై రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగిందని, దానికి పోలీస్ శాఖ వారు ఈ సమస్యలు పరిష్కరించాలంటే అదనంగా మరో 30 మంది పోలీస్ సిబ్బంది కావాల్సి వస్తుందని ఇప్పటికే చాలీచాలని సిబ్బందితో నెట్టుకొస్తున్నామన్నారు. అయా రిప్రజంటేషన్‌కు చెందిన సమస్య ఇప్పటికి కూడా పరిష్కారం కాలేదన్నారు. సుమారు 5 కోట్ల ప్రజలకు కేవలం 53వేల మంది పోలీసులు నియంత్రణ సాధ్యమేనా నని, అరకొర పోలీస్ సిబ్బందితో ప్రజా సమస్యలేం పరిష్కారమౌతాయని ఆయన ప్రశ్నించారు.

**చలాన్ల రూపంలో సామాన్యులనుండి దోపిడి**

పోలీస్ వ్యవస్థ చలాన్ల రూపంలో సామాన్య ప్రజానీకం నుండి కోట్లాది రూపాయలు వసూలు చేస్తుందని, అదే చలాన్లను కార్పొరేట్ వ్యవస్థలపై విధిస్తే ప్రభుత్వ ఆదాయంతోపాటు ప్రజా సమస్యలు కూడా పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాజమహేంద్రవరంలో సిగ్నల్ పాయింట్స్ వద్ద ఫ్రీ లెఫ్ట్ ఉండటం లేదని, కొన్ని సిగ్నల్ పాయింట్స్ వద్ద పోలీస్ సిబ్బంది కూడా అందుబాటులో ఉండడంలేదన్నారు. హెరిటల్స్, రెస్టారెంట్స్, ప్రైవేటు స్కూల్స్, ప్రైవేటు హాస్పిటల్స్ వద్ద రోడ్డును ఆక్రమించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకుంటున్నారన్నారని వారి జోలికి వెళ్ళే ధైర్యం పోలీస్ వ్యవస్థకు ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడైనా లా అండ్ ఆర్డర్ అదుపుతప్పితే ఇక్కడి వాళ్ళను అక్కడికి... అక్కడి వాళ్ళలను ఇక్కడికి... వంపడం జరుగుతుందని, ఇకనైనా సరిపడ సిబ్బందితో పోలీస్ వ్యవస్థను పరిష్టపరిచి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో తాను కోర్టును ఆశ్రయించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్పందించిన పోలీస్ సిబ్బంది అనుమతి లేకుండా ఎస్పీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేయడం సబబుకాదని సమస్యలుంటే రిప్రజంటేషన్ ఇచ్చివెళ్ళమని మధ్యలోనే ఆటంకపరిచారు.

# జగన్ పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలి

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : అధికారాన్ని కోల్పోయి కేవలం 11 సీట్లకే పరిమితమైన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి మతి భ్రమించి పిచ్చిపిచ్చి ప్రేలాపనలు పనులు చేస్తున్నారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వల్ల మొంథా తుఫాను వచ్చిందని జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై గన్ని కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధునికత సాంకేతికతను అందిపుచ్చుకొని ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా కాపాడటంలో కూటమి ప్రభుత్వం చేసిన కృషిని ప్రజలు కొనియాడుతున్నారని గన్ని కృష్ణ అన్నారు. తుఫాను సంభవించినప్పుడు వందలాది ప్రాణాలు పోయి మృతదేహాలు నీటిలో తేలుతున్న దృశ్యాలను జగన్మోహన్ రెడ్డి కోరుకుంటున్నారని, ఆయనకు శవ రాజకీయాలు అలవాటని మండిపడ్డారు. బెంగళూరులో ఉంటూ చట్టపు చూపుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చే జగన్మోహన్ రెడ్డి పిచ్చి ప్రేలాపనలు చేసి తిరిగి బెంగుళూరు వెళ్లిపోతారని ఇలాంటి నీతి మాలిన రాజకీయం చేస్తే ఆ 11సీట్లు కూడా రావడం కష్టమేనని గన్ని కృష్ణ అన్నారు.

### సీతానగరం మండలంలో

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన బత్తుల



సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని పలువురికి చికిత్స అనంతరం స్థానిక శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సిఫారసుతో మంజూరైన సింగవరం గ్రామానికి చెందిన బోడపాటి ప్రసాద్ రాజుకు రూ.22,211/ల చెక్కును, చిన కొండేపూడి గ్రామానికి చెందిన బొమ్మిరెడ్డి సత్యనారాయణకు రూ.95,837/ల చెక్కులను జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి వారి ఇంటికి స్వయంగా వెళ్లి వారిని పలకరించి వారికి అందించారు.

### అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లను అందజేయడమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

### మండల జనసేన అధ్యక్షుడు వెంకటేశ్వరరావు



సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ : అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మండల జనసేనా పార్టీ అధ్యక్షుడు, సీతానగరం సొసైటీ చైర్పర్సన్ మట్ట వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు తెలియజేస్తూ 70 సంవత్సరాల వయసు కలిగిన వృద్ధురాలికి గత వైకాపా ప్రభుత్వంలో ఎంత ప్రయాసపడినా పింఛను రాలేదని ఆ వృద్ధురాలికి కూటమి ప్రభుత్వంలో న్యాయం చేసామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో లంకూరు గ్రామంలో మూడు నూతన పింఛన్లలను మండల కూటమి నాయకుల ఆధ్వర్యంలో అందజేశామని అన్నారు. కార్యక్రమంలో తోలేటి బాబు, మట్ట కాపు, పెందుర్తి అచ్చియ్య,మట్ట నాగేశ్వరరావు, కుచ్చర్ల చంటి, కొరవటి రామారావు,కాంద్రు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్ కీర్తి చేకూరి చేతుల మీదుగా

# పింఛన్లు పంపిణీ



కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు జిల్లాలో 2,35,031 మంది లబ్ధిదారులకు 103.17 కోట్లు పంపిణీ చేసినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. శనివారం కోరుకొండ మండలం బూరుగుపూడిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల లబ్ధిదారులు ఇంటికి వెళ్లి ఆమె చేతుల మీదుగా పెన్షన్లు అందజేశారు. మధ్యాహ్నం 12గంటలకు 88% పంపిణీ జరిగిందన్నారు. తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ మొత్తం 2,35,031 మంది లబ్ధిదారులకు 103.17 కోట్లు పంపిణీ చేయడం కోసం, 4,975 మంది పిడివోలను నియమించి లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ సొమ్ము అందించారన్నారు. మండలంలోని బురుగుపూడి రామాలయం వీధిలో రేలంగి తాతారావు (83) ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఎన్టీఆర్ భరోసా వృద్ధాప్య పింఛన్ నాలుగు వేల రూపాయలు అందజేశారు. కలెక్టర్ తాతారావుతో ముచ్చటిస్తూ ప్రతినెలా ఇంటి వద్దకే పింఛన్ అందుతున్నదా? సొమ్ము తగ్గించి ఇస్తున్నారా? సిబ్బంది వాళ్ళ ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. తాతారావు మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటవ తేదీనే ఇంటి వద్దకే పింఛన్ సొమ్ము ఇస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రేలంగి తాతారావు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ ఎన్వివిఎస్ మూర్తి, ఎంపిడివో అశోక్ కుమార్, తహసిల్దార్ సుస్వాగతం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బత్తుల ఆధ్వర్యంలో ఘనంగా నరసన్న కార్తీక దీపోత్సవం

### అన్న వితరణ లక్ష రూపాయలు విరాళం

**కోరుకొండ, విశ్వం వాయస్ న్యూస్ :** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో కార్తీక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు కార్తీక దీపోత్సవ మహోత్స వంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కార్తీక ఏకాదశి పర్వదిన సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో బత్తుల దంపతులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్తీక దీపోత్సవ మహోత్సవంలో పాల్గొన్నారు. నరసన్న ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్పి రంగరాజ బట్టర్ బత్తుల బలరామకృష్ణ వెంకట లక్ష్మీ దంపతులకు వేద ఆశీర్వచనాలు అందజేసి, పూలమాలవేసి సాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నరసన్న ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నదాన వితరణకు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి





దంపతులు నరసన్న ఆలయ సేవా కమిటీసభ్యులకు లక్ష రూపాయలు విరాళాన్ని అందజేస్తారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు, నరసన్న భక్తులు బత్తుల దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎన్డీఏ నాయకులు అడ్డాల శ్రీను, బదిరెడ్డి దొర, తన్నీరు తాతాజీ, కటకం చలం, కర్రి వీర గణేష్, తలగంశెట్టి శ్రీనివాస్, పుప్పాల వెంకటరత్నం, దొరబాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై జనసేన కార్యకర్త లైంగిక దాడి అమానుషం...

### వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పలివెల సుధాకర్...



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఐ.పోలవరం మండలం బాణాపురం గ్రామంలో 11 ఏళ్ల చిన్నారి పై జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు రాయపురెడ్డి సత్య వెంకటకృష్ణ (బాబీ) లైంగిక దాడికి పాల్పడం దారుణమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి పలివెల సుధాకర్ పేర్కొన్నారు. ఈ ఘటనను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి సుధాకర్ తీవ్రంగా ఖండించారు. బాలికకు చాక్లెట్లు, బిస్కెట్లు ఇచ్చి ఆకర్షించుకుని స్కూల్ సమీపంలోని ఒక భవనానికి తీసుకెళ్లి అసభ్య వ్యవహారాలకు దిగినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ సంఘటన సమాజాన్ని తలదించేలా చేసిందన్నారు. ఘటన అమానుషమన్నారు. నిందితుడు ఎవరైనా సరే, కఠినతికఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ బలంతో కేసును అణచివేస్తే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రతి ఘటిస్తామని హెచ్చరించారు. తక్షణమే కేసులను విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి దుర్మార్గమైన సంఘటనలపై ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వైసీపీ తరపున బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

# వైద్య విద్య పేద ప్రజలకు అందని ద్రాక్షగా మారుతుంది : చైర్ పర్సన్ రాణి



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలని చూస్తుందని దీని వలన పేద ప్రజలకు వైద్య విద్య అందనీ ద్రాక్షల మరే అవకాశం ఉందని మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పేర్కొన్నారు. మండపేట పట్టణం 20వ వార్డు వైస్సార్ కాలనీ, 30వ వార్డు రాజీవ్ గృహకల్ప లో మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణకు వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మున్సిపల్ చైర్ పర్సన్ రాణి, ఆ వార్డు కౌన్సిలర్, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. శనివారం ఆయా వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ కార్యక్రమం నిర్వహించారు.ప్రైవేటీకరణ జరిగితే కలిగే నష్టాలను ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మారిశెట్టి సత్యనారాయణ, వైసిపి టౌన్ ప్రెసిడెంట్ పిల్లి శ్రీనివాసు, షేక్ & షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా, 30వ వార్డు వైసిపి ఉపాధ్యక్షులు సుంకర శ్రీను, చిక్కం కొండ, బిళ్లకుర్తి పరమేశ్వర రావు, కార్యకర్తలు పేరూరి మాధవి, బత్తిన దొరబాబు, కోమ్మోజు నాగేశ్వరరావు, బలుసుపాటి సూర్యకుమారి,సవరపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎంఈఓ



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో వసతులతో కూడిన విద్యను, విద్యార్థులకు అందిం చడమే లక్ష్యంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ పనిచేస్తుందని మండల విద్యాశాఖ అధికారి వై సూర్యనారాయణ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలోని మండల ప్రజా పరిషత్ (మెయిన్) పాఠశాలలో శనివారం సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలను ఎంఈఓ సూర్యనారాయణ అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్యలో పాఠ్యపుస్తకాల ద్వారా విద్యార్థులలో పండుగలు, పరిస్థితులపై అవగాహన సామర్థ్యం పెరుగుతుందని, గతంలో మూడు సెమిస్టర్లుగా ఉన్న వాటిని ప్రభుత్వ రెండు సెమిస్టర్లకు కుదించి, విద్యార్థులకు నేర్పిస్తున్నట్లు వివరించారు. అనంతరం పాఠశాల పరిసరాలను ఎంఈఓ సూర్యనారా యణ పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చిరెడ్డి వెంకట రమణ, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, సత్యనారాయణ, వెంకటరమణ పాల్గొన్నారు.

# ప్రభుత్వం ముందు చూపుతో ముప్పును తప్పించింది

### తుఫాను బాధితులకు ఆర్థిక సహాయం అందజేత
### పునరావాస కేంద్రాల ఏర్పాటులో అధికారుల సేవలు అభినందనీయం
### లొల్ల గ్రామ కూటమి నాయకులు, సర్పంచ్



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మొంథా తుఫాను ప్రభావం అధికంగా ఉండనుందని అధికారులు తీసుకున్న ముందస్తు చర్యలు వలన ఆస్తి,ప్రాణం నష్టాలను నివారించగలిగామని గ్రామ సర్పంచ్ చాత్రాతి జానకి రాంబాబు పేర్కొన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, లొల్ల గ్రామంలో ఇటీవల తీవ్రత వలన ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందిన 68 మందికి ప్రభుత్వం అందించిన రూ. 3,000 ఆర్థిక సహాయాన్ని వారికి సంబంధించిన 18 కుటుంబాలకు శనివారం అందించారు. తుఫాను తీవ్రత సమయంలో గ్రామ రెవెన్యూ, పంచాయతీ, సచివాలయ సిబ్బంది ఎనలేని సేవలు అందించారని వారి చేతులు మీదే బాధితులకు సహాయం అందించాలని కూటమి నాయకులు అధికారులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం తీసుకొన్న చర్యల వల్ల ప్రాణ నష్టం జరగలేదని, వెనువెంటనే స్పందించి బాధితులకు ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయమని, త్వరలోనే ప్రభుత్వం ప్రకటించిన రేషన్ సహాయం కూడా అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వైట్ల సతీష్, టీడీపీ గ్రామ అధ్యక్షులు సుంకవల్లి గంగరాజు, బీజేపీ నాయకులు చిరట్ల సుబ్బారావు, విఆర్వో మాధవి, రెవెన్యూ ,సచివాలయ సిబ్బంది,బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి నాయకులు, ఇటుక బట్టిల యజమానులు శ్రీనివాసరెడ్డి, వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ పుట్టినరోజు వేడుకలు

### సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచిన శ్రీకృష్ణ ఫ్రెండ్స్ సర్కిల్...



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ శాసనసభ్యులు డాక్టర్ బిక్కిన కృష్ణార్జున చౌదరి మనుమడు, వైస్సార్సీపీ మండపేట నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చోడే శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.రాష్ట్ర కార్యదర్శి, కో ఆప్షన్ మెంబర్ రెడ్డి రాధాకృష్ణ ఆఫీస్ నందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మయూరి వృద్ధాశ్రమం, గవర్నమెంట్ ఆసుపత్రి నందు శ్రీకృష్ణ మిత్రుడు గాలీదేవర బాబీ ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. తదుపరి ఆదర్శ హెల్పింగ్ హాండ్స్ సంస్థ నందు వృద్ధులకు వేమగిరి శేఖర్, దుగ్గిరాల రాంబాబు ఆధ్వర్యంలో అన్నదానం, దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో సొసైటీ మాజీ అధ్యక్షులు పెంకే గంగాధర్,శివకోటి శేష సుబ్రహ్మణ్యం, వైస్సార్ సీపీ సీనియర్ నాయకులు పిఠాపురం సత్యనారాయణ, ముక్కా దాలయ్య, శెట్టి నాగేశ్వరావు,కొనాల సుభాష్ చంద్రబోస్, పులగం శ్రీను, మడికి ఆనందరావు, కోళ్ల శ్రీనివాస్,ఇసుకపల్లి అమర్నాథ్, తాతపూడి లక్ష్మీనారాయణ, వేమగిరి గాంధీ, బి.ఎస్.సుబ్రహ్మణ్యం, గంధం నంద, రాజబాబు & శ్రీకృష్ణ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యాబోధన, వినమ్రతతో

# హృదయాలను గెలిచిన సుష్మిత

### విజ్ఞాన్‌లో విద్యాబోధనతో విద్యార్థుల మనసుల్లో సుస్థిర స్థానం
### ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని ఆకాంక్షిస్తూ వీడ్కోలు
### అభినందనలు తెలిపిన విజ్ఞాన్ విద్యాసంస్థల డైరెక్టర్, అడ్వైజర్



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థులకు ఉత్తమ బోధనలు చేసి వారి మనసులో సుస్థిర స్థానం సంపాందించిడం మధురమైన జ్ఞాపకం అని విజ్ఞాన్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మల్లిడి శేషవేణి పేర్కొన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలోని విజ్ఞాన్ విద్యా సంస్థలలో విద్యా బోధన చేయడమే కాక, తన ప్రవర్తన, వినయం తో విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచిన సత్తి తేజా సుస్మిత రెడ్డి ఉన్నత చదువుల నిమిత్తం మరొక ప్రాంతానికి తరలివెళ్తున్న సందర్భంగా శనివారం ఆమెకు విద్యాసంస్థల తరపున ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజ్ఞాన్ విద్యాసంస్థల అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మల్లిడి అమ్మి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడుతూ నీట్ లో ఉత్తమ ర్యాంక్ సాధించి బి.హెచ్.ఎమ్.ఎస్ (బ్యాచిలర్ ఆఫ్ హోమియోపతిక్ మెడిసిన్ అండ్ సర్జరీ) కోర్సులో సీటు సంపాదించడం అభినందించదగ్గ విషయమని, విద్యా సంస్థలను సుస్మిత రెడ్డి వదిలి వెళ్ళడం కాస్త బాధ కలిగించే విషయమే అయినప్పటికీ, త్వరలో తాను డాక్టర్ గా మధ్య కు వస్తారని, ఆమె లాగే ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం విజ్ఞాన్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మల్లిడి శేష వేణి మాట్లాడుతూ ఉత్తమమైన భోధనతో విసుగు లేకుండా సేవలందించి, విద్యార్థులతో ఒక మంచి అవినాభావ సంబంధం ఏర్పరచుకున్న సుస్మిత రెడ్డి మరిన్ని ఉన్నత లక్ష్యాలను అందుకునేలా ప్రయత్నించాలని ఆకాంక్షించారు. విద్యార్థులంతా కష్టపడి, ఆసక్తితో చదవాలని, సాంకేతికత తమ అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. కృషి, పట్టుదల, అంకితభావం ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆమె వివరించారు. విజ్ఞాన్ కాలేజ్ ప్రిన్సిపాల్ అచ్చిరెడ్డి, విజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. త్రివేణి లు నీట్ లో సీటు పొంది, ఉన్నత చదువుల నిమిత్తం వెళ్తున్న సుస్మితను అభినందిస్తూ,ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇంతకాలం ప్రేమాభిమానాలు చూపిన తోటి వారిని విడిచి మరొక ప్రాంతానికి వెళ్లడంపై సుస్మిత రెడ్డి బావోద్వేగం చెందారు. ఈ కార్యక్రమానికి సుస్మిత తల్లిదండ్రులు సత్తి చంద్రశేఖర్ రెడ్డి,కాంతికళ లు హాజరవ్వగా, వి.ఎస్.ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి,విజ్ఞాన్ అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు సుస్మితా రెడ్డి కి అభినందనలు తెలిపారు.

# తుఫాన్‌లో ఒక కరెంట్ తీగ కూడా తెగలేదు..

### ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న ఎలక్ట్రికల్ సిబ్బంది - పలువురుని సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** లైన్స్ క్లబ్ రామచంద్రపురం ఆధ్వర్యంలో తుఫాన్ తీవ్రత ఎంత ఉన్న ప్రజలు యొక్క అవసరాలు నిమిత్తం కరెంట్ సమస్యలు లేకుండా అలానే ఇబ్బందులు ఎదురు అవ్వకుండా రామచంద్రపురం డివిజన్ ఎలక్ట్రికల్ సిబ్బంది పనితీరు అద్భుతమైనదని కొనియాడారు. కష్టకాలంలో కూడా ప్రాణాలు కూడా లెక్కచేయకుండా పవర్ సప్లై ఇవ్వడానికి వెనకడకుండా పని చేసినందుకు రామచంద్రపురం డివిజన్ డిఈ కె.రత్నలరావు, ఎడిఈ ఎస్.శ్రీనివాస్, ఎఈ ఎమ్వి రమణకు చిరు సత్కారంగా ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొండపల్లి విశ్వతేజ, లైన్ గుణ్ణం రామకృష్ణ, లైన్ కొవ్వూరి వంశీ మోహన్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

### జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

# తొలి రోజే 94 శాతం పంపిణీ : కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలో నవంబర్ నెల"ఎన్టీఆర్ భరోసా" సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శనివారం విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. జిల్లాలో మొత్తం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత కింద 2,35,060 మంది లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు కాగా, తొలి రోజునాటికి 2,20,948 మందికి పంపిణీ పూర్తయిందన్నారు. శనివారం రాత్రి 8 గంటలకు పంపిణీ శాతం 94గా నమోదైందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. రూ.103.27 కోట్ల మొత్తాన్ని విడుదల చేయగా, అందులో రూ.96.69 కోట్లు ఇప్పటివరకు లబ్ధిదారులకు చెల్లించబడ్డాయని ఆమె తెలిపారు. ఆర్థిక పురోగతి 93.63 శాతంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రతి లబ్ధిదారుకు సమయానికి పెన్షన్ ఇంటి వద్దనే అందేలా జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ కొనసాగిస్తోందని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి పర్యవేక్షణలో పంపిణీ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ వై.మేఘ స్వరూప్ మండలాలవారీగా పంపిణీ పురోగతిని సమీక్షించారు.

**మండలాల వారీగా పంపిణీ**

రాజమహేంద్రవరం అర్బన్‌లో 26,865 (95.71%) మందికి, కొవ్వూరులో 9,470 (94.9%), నిడదవోలు పట్టణంలో 3,980 (94.85%), చాగల్లులో 8,714 (94.81%), కోరుకొండలో 11,451 (94.69%), నిడదవోలు మండలంలో 9,698 (94.34%), గోపాలపురంలో 8,464 (94.19%), రాజమహేంద్రవరం రూరల్‌లో 18,623 (94%), దేవరపల్లెలో 10,184 (93.92%), రాజానగరంలో 14,411 (93.91%), ఉండ్రాజవరం మండలంలో 9,645 (93.8%), కడియంలో 10,957 (93.55%), అనపర్తిలో 9,506 (93.55%), బిక్కవోలులో 9,784 (93.53%), తాళ్లపూడిలో 7,174 (93.42%), గోకవరంలో 9,687 (93.29%), నల్లజర్లలో 10,596 (93.23%), కొవ్వూరు అర్బన్‌లో 3,627 (93.17%), రంగంపేటలో 8,178 (93.07%), పెరవలిలో 9,435 (92.93%), సీతానగరంలో 10,499 (92.2%) మందికి పంపిణీ పూర్తయింది. జిల్లా యంత్రాంగం చురుకుగా వ్యవహరించడం తో పంపిణీ వేగం సంతృప్తికరంగా కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

# అర్హులందరికీ పింఛన్ల పంపిణీ : కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరంలోని అర్హులందరికీ పింఛన్లు అందజేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. శనివారం ఉదయం 16వ వార్డు ఆవ వాంబే కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి.. పలువురు లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా పింఛనుదారు లతో మాట్లాడి వారి యోగక్షేమాలు,ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పింఛన్ పంపిణీ చేస్తున్నదీ లేనిదీ ఆరా తీశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు సజావుగా పంపిణీకి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ఉదయం 6 గంటల నుండి సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ప్రశాంత వాతావరణంలో పింఛన్లు అందజేస్తున్నారన్నారు. అలాగే శాచ్యురేషన్ పద్ధతిలో అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్ అందించేలా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు వెల్లడించారు. నవంబర్ మాసపు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించే క్రమంలో నగరంలో 28,066 పింఛనుదారులకు ప్రభుత్వం రూ. 12.39 కోట్లు విడుదల చేసిందన్నారు. సాయంత్రంలోపు 100 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సెక్రటరీ శైలజవల్లి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నశంకర్లపూడి గ్రామంలో మురళీ రాజు పర్యటన

### శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ పున: ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మురళిరాజు



**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రత్తిపాడు మండలం చిన్నశంకర్లపూడి గ్రామంలో సగరులు ఆహ్వానం మేరకు శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ పున: ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయ స్వామి వారి దర్శనం చేసుకొని ఆలయ కమిటీ సభ్యులకు గతంలో ఆలయం నిర్మాణం చేసినప్పుడు 25,000 రూపాయలు ఈరోజు అన్నదానానికి 10000 రూపాయలు విరాళం అందజేసిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అండ్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, చిన్నశంకర్లపూడి సర్పంచ్ ఏపూరి నాగమణి రామారావు, చిన్నశంకర్లపూడి ఎంపీటీసీ పిల్లా చిన్నా, ఏపూరి శ్రీను, పెనుబోతుల నాగేశ్వరరావు, ఎంపీటీసీ సేంద్రిపు భాస్కర్ రావు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు ముఖ్య నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### ఖాళీ స్థలాల యాజమానులు

# ఈనెల 25లోపు పన్ను చెల్లించాలి : నగర కమిషనర్ సుధాకర్



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరంలోని వివిధ మార్గాల ద్వారా ఆదాయ వనరులు సమకూర్చుకొని కాకినాడ నగరపాలక సంస్థను రాష్ట్రంలో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేం దుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ కె.టి.సుధాకర్ తెలిపారు. శనివారం ఉదయం ఆయన శానిటేషన్ సర్కిల్-1 పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీ, వైద్యనగర్ ప్రాంతాల్లో పర్యటించి, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను పరిశీలించారు. ఈ సందర్భంగా ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఎస్ఎఫ్‌సిఎల్ రోడ్‌లోని కల్వర్టును పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ, "కాకినాడలో పన్నులు చెల్లించని ఖాళీ స్థలాలను ఇప్పటికే గుర్తించడం జరిగిందన్నారు. ఆయా యజమానులు నవంబర్ 25 లోపు పన్నులు చెల్లించాలని, ఆ గడువు నాటికి చెల్లించనట్లయితే, ఆ స్థలాలను ప్రభుత్వానికి 22(ఎ) జాబితాలో చేర్చి స్వాధీనం చేసుకుంటాం," అని ఆయన హెచ్చరించారు. అలాగే నగరంలోని చాలా ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడం వల్ల స్థానికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆ చెత్తను తొలగించి కాలనీల అభివృద్ధి దిశగా చర్యలు చేపడతామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### పంటనష్టం అంచనాకు

# సాటిలైట్ ఇమేజ్ వెరిఫికేషన్

**పైలెట్ ప్రాజెక్టుగా బాపట్ల, పల్నాడు, కోనసీమ జిల్లాలు**
**పంట నష్టం డీజిటల్ వెరిఫికేషన్ కు రాష్ట్ర స్థాయి అధికారులు**
**మండలంలో పలు గ్రామాలకు పంట నష్టంపై అంచనాకు ప్రత్యేక అధికారులు**



రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ : మొంథా తుఫాను ప్రభావం తో నష్ట పోయిన రైతులు పంట నష్టం అంచనా వేసే ప్రక్రియ నిమిత్తం, సాటిలైట్ ఇమేజ్ వెరిఫికేషన్ పద్దతి ద్వారా అంచనా వేసేందుకు పైలట్ ప్రాజెక్టుగా. రాష్ట్రంలో బాపట్ల, పల్నాడు, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలను ఎంపిక చేసినట్లు మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్ ప్రకటన తెలిపారు. సాటిలైట్ ఇమేజ్ వెరిఫికేషన్ ద్వారా జిల్లాలో రాయవరం మండలాన్ని పంట నష్టం అంచనా వేయనున్నామని, గ్రామ స్థాయిలో మాన్యువల్ పద్దతిలో చేసిన,పంట నష్టం నమోదు వివరాలను, డిజిటల్ సాటిలైట్ ఇమేజ్ వెరిఫికేషన్ వివరాలతో సరిపోల్చడానికి ప్రయత్నం చేస్తున్నామని ఉన్నత అధికారులు తెలిపగా, రాయవరం మండలంలోని వి. సావరం, లొల్ల, సోమేశ్వరం, మాచవరం, పసలపూడి, చెల్లూరు, వెంటూరు, కురకాళ్ళపల్లి గ్రామాల్లో పంటనష్టం నమోదు వివరాలను డిజిటల్ వెరిఫికేషన్ కోసం రాష్ట్ర స్థాయి అధికారులు ఎంపిక చేయబడ్డారని,

### తుఫాను బాధితులకు

# ఆర్ధిక సహాయం అందించిన ఎమ్మెల్యే

**మాచవరంలో పంటపొలాలను పరిశీలించిన శాసన సభ్యులు**
**నిత్యావసర వస్తువులు సత్వరమే అందించాలని ఆదేశాలు**





రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ : మొంథా తుఫాన్ బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుం టుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,రాయవరం మండలం, మాచవరం గ్రామంలో తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటపొలాలను శనివారం ఆయన పరిశీలించి, కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఇటీవల తుఫాను తీవ్రత సమయంలో మాచవరం గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన 61 మందికి కుటుంబానికి అయితే 3 వేలు, ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున, ప్రభుత్వం నియమించిన ఆర్థిక సహాయంతో పాటు, 6 రకాల నిత్యావసర సరుకులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క కుటుంబంలో ఒక్కరు, ఇద్దరు ఉంటే వెయ్యి రూపాయలు అదే ముగ్గురు పైబడి ఉంటే మూడు వేలు రూపాయలు చొప్పున బాధితులకు అందించడం జరిగిందన్నారు. ఫించను పంపిణీకి ఎటువంటి ఇబ్బంది లేకుండా మండపేట నియోజకవర్గం నకు సంబంధించి పునరావాస కేంద్రంలో ఉన్న వారందరికీ ప్రభుత్వం ప్రకటించిన నగదు, నిత్యావసర సరుకులను శనివారం సాయంత్రానికి అందించే ఏర్పాటు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయవరం మండల తహశీల్దార్ బి.వి భాస్కర్, ఎంపిడిఒ కీర్తి స్పందన,మాచవరం గ్రామ సర్పంచ్ కత్తులు సీతామాలక్ష్మి, గ్రామశాఖ అధ్యక్షులు మేడపాటి రవీంద్రరెడ్డి, సబ్బెళ్ళ వెంకన్నబాబు, కాదా ఏడుకొండలు, కొవ్వూరి ఆదిరెడ్డి, తిపర్తి శ్రీరమేశ్, గంది చంద్రశేఖర్, కోడి చిన్న అప్పారావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, సత్తి బామిరెడ్డి, మేడపాటి అశోక్ రెడ్డి, మేడపాటి శ్రీనివాసరెడ్డి, రొంగల శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, నెల్లి రాము ఎంఎస్ఒ పద్మ, పంచాయితీ అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### గోడిలంక గ్రామ సభలో

# ఎల్ఐసి పాలసీలపై అవగాహన






అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ గోడిలంకలో విజిలెన్స్ అవగాహన కార్యక్రమం శనివారం గ్రామ సర్పంచ్ పవిత్ర లక్ష్మీపతి రాజు అధ్యక్షతన గోడలంక గ్రామపంచా యతీలో గ్రామసభ జరిగింది సమావేశంలో ప్రభుత్వ రంగ భీమా సంస్థ ఎల్ఐసి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఒక అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమలాపురం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి విచ్చేసి అవినీతి రహిత సమాజం యొక్క ప్రాముఖ్యతను వివరించారు ప్రభుత్వం ప్రతి వ్యక్తికి అవసరమైన ఎల్ఐసి పాలసీల బీమా ప్రీమియంపై జిఎస్టి పనులను పూర్తిగా రద్దు చేసిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మరో అతిథిగా అమలాపురం ఎల్ఐసి అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ మధుబాబు మాట్లాడుతూ నూతనంగా ఎల్ఐసి ప్రవేశపెట్టిన మహిళల కోసం మరియు పిల్లల కోసం భీమాలక్ష్మి, అమృత్ బాల్ పాలసీలను వివరిస్తూ అలాగే సాఫ్ట్వేర్ ఇంజనీర్స్ ఉపయోగపడే ఉత్సవ్ నవజీవన్ శ్రీ పాలసీల గురించి ప్రత్యేకంగా వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పంచాయతీ ఉద్యోగులు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ముగ్గురు మూడు విధాలుగా..

## చంద్రబాబు, పవన్, లోకేశ్ వ్యవహారంపై హాట్ టాపిక్



ముఖ్యమంత్రి చంద్రబాబు తొలుత తుఫాన్ బాధితుల పరామర్శకు వెళ్లి ఆ తర్వాత దైనందన ప్రభుత్వ కార్యక్రమాలల్లో బిజీ అయిపోయారు. ఏపీలో కూటమి ప్రభుత్వం మంచి సమన్వయంతో పనిచేస్తోంది. కూటమిలో గిల్లికజ్జాలు తేవడానికి ప్రత్యర్థులు ఎంతగా ప్రయత్నిస్తున్నా.. ముగ్గురు ముఖ్యనేతలు అవగాహనతో పనిచేస్తూ వివాదాలు దూరంగా ఉంటున్నారని అంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్, యువనేత, మంత్రి లోకేశ్ పనితీరును గమనిస్తే వారి ముగ్గురి మధ్య బాండింగ్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందని, ఇదే పద్ధతి కొనసాగితే ప్రత్యర్థులు ఆశలపై నీళ్లు కుమ్మరించుకుని మరికొన్నేళ్లు వెయిట్ చేయక తప్పదని అంటున్నారు. కూటమిలో మూడు పార్టీలు ఉన్నప్పటికీ ప్రధానంగా ముగ్గురు నాయకుల చుట్టూనే రాజకీయం తిరుగు తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేశ్ పర్యవేక్షణలోనే ప్రభుత్వం నడుస్తోంది. ఒక విధంగా చెప్పాలంటే ఉప ముఖ్య మంత్రి పవన్, మంత్రి లోకేశ్ ఇద్దరూ ముఖ్యమంత్రి చంద్రబాబు వద్ద రాజకీయ పాఠాలు నేర్చుకోడానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే ఈ విషయంలో ఇద్దరూ ఒకరితో ఒకరి పోటీపడ కండా సర్దుకుపోయేలా వ్యవహరించడమే రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. ఇటీవల ఏపీని వణికించిన మొంథా తుఫాన్ తర్వాత ముగ్గురు నేతల వ్యవహారంపై రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ నడుస్తోంది. తుఫాన్ ముందస్తు సన్నద్ధతలో ముగ్గురు నేతలు కలిసి పనిచేయగా, ఆ తర్వాత ఒక్కొక్కరు ఒక్కో బాధ్యతను తీసుకోవడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తొలుత తుఫాన్ బాధితుల పరామర్శకు వెళ్లి ఆ తర్వాత దైనందన ప్రభుత్వ కార్యక్రమాలల్లో బిజీ అయిపోయారు. ఇదే సమయంలో పవన్ పూర్తిగా క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లి రైతులు, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే బాధ్యత తీసుకున్నారని చెబుతున్నారు. అదే సమయంలో మంత్రి నారా లోకేశ్ ఆర్టీజీఎస్ ద్వారా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, మరమ్మతు పనుల పర్యవేక్షణ చూసుకున్నారు. దీనివల్ల క్షేత్రస్థాయిలో పరిస్థితులు చక్కదిద్దడం ఒక ఎత్తైతే.. ఉప ముఖ్యమంత్రితో పోటీ పడకుండా ఆయనకు నైతిక మద్దతు ఇస్తూ పొత్తు ధర్మాన్ని పాటిస్తున్నారని అంటున్నారు. ఈ విధానాల వల్ల కూటమిలో భేదాభిప్రాయాలకు చోటు లేకుండా పోతుందని అంటున్నారు. ప్రధానంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛనిచ్చినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ సంకేతాలు పంపుతుండటం కూడా రాజకీయ ప్రత్యర్థులు మింగుడు పడటం లేదని అంటున్నారు.

# ఇక ఊరుకునేది లేదు... బాబు సంచలన నిర్ణయం

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి విజయవాడ ఎంపీ వివాదాన్ని పార్టీ క్రమశిక్షణా కమిటీకి బాబు అప్పగించారు. వారిద్దరితో కమిటీ మాట్లాడాలని అధినాయకత్వం మనసులో ఆలోచనలు వారికి చెప్పాలని సూచించారు. తెలుగుదేశం పార్టీలో క్రమ శిక్షణ కట్టు తప్పుతోందని టీడీపీ అధినాయకత్వం మధన పడుతోంది పార్టీలో కీలక నేతలు పదవులల్లో ఉన్న వారు ఒకరి మీద మరొకరు తీవ్ర విమర్శలు చేసుకోవడం మీద సీరియస్ గా ఉంది. పార్టీ ఆఫీసులో చంద్రబాబు టీడీపీలో తాజా పరిస్థితుల మీద సమీక్ష నిర్వహించారు. ఇటీవల కాలంలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదం నేపథ్యంలో బాబు పార్టీలో జరుగుతున్న తీరు తెన్నుల మీద పార్టీ నాయకులతో చర్చించారు.

**సీరియస్ గానే అంటూ :** పార్టీలో ఇక మీదట ఎవరైనా కట్టు తప్పితే అసలు సహించేది లేదని చంద్రబాబు సీరియస్ గానే హెచ్చరించారు అని అంటున్నారు. ఎవరైనా పార్టీ లైన్ దాటితే అసలు సహించమని ఆయన గట్టి సందేశం పంపించారు కిలికపూడి చిన్నిలతో తాను కూడా మాట్లాడుతాను అని బాబు చెప్పుకొచ్చారు. పార్టీయే సుప్రీం అని ఆయన అన్నారు. ఎవరూ దాని కంటే అతీతులు కారని ఆయన స్పష్టం చేశారు. తాను చేయాల్సిన ప్రయత్నం చేస్తాను అని అప్పటికి కూడా పరిస్థితులు అలాగే ఉంటే కనుక గట్టి చర్యలకు సిద్ధమని బాబు సీరియస్ వార్నింగ్ నే ఇచ్చేశారు.

**క్రమశిక్షణా కమిటీకి :** తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి విజయవాడ ఎంపీ వివాదాన్ని పార్టీ క్రమశిక్షణా కమిటీకి బాబు అప్పగించారు. వారిద్దరితో కమిటీ మాట్లాడాలని అధినాయకత్వం మనసులో ఆలోచనలు వారికి చెప్పాలని సూచించారు. ఇక ఇరువురి అభిప్రాయలను తనకు ఒక లేఖ రూపంలో ఇవాలని బాబు ఆదేశించారు. తాను లండన్ టూర్ నుంచి వచ్చిన తరువాత ఇరువురిని పిలిపించి మాట్లాడుతాను అని ఆయన చెప్పారు.

**పార్టీకి ఒక రోజు :** ఇదిలా ఉంటే తాను పార్టీకి వారంలో ఒక రోజు కేటాయిస్తాను అని చంద్రబాబు ఈ సందర్భంగా చెప్పినట్లుగా తెలిసింది. ఆ రోజున పార్టీ కోసమే సమయం ఇస్తామని పార్టీని మరింత పటిష్టం చేయడం కో ఆర్డినేషన్ అంతా కలసి జనంతో మమేకం అయ్యే విషయాలు అన్నీ దిశా నిర్దేశం చేస్తామని బాబు చెప్పారు అందుకే తాను ప్రతీ వారంలో ఒకరోజు మొత్తం టీడీపీ కేంద్ర కార్యాలయంలోనే ఉండాలని బాబు నిర్ణయించుకున్నారు. పార్టీని పూర్తి స్థాయిలో యాక్టివేట్ చేయడం కోసమే బాబు ఈ రకంగా నిర్ణయం తీసుకున్నారు అని అంటున్నారు. అంతే కాదు పార్టీ ఎమ్మెల్యేల మీద వస్తున్న విమర్శలు వారి పనితీరు వారు నియోజకవర్గాలలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ కూడా బాబు చర్చించి సమీక్షిస్తారు అని అంటున్నారు.

# కూటమితో ఫైటింగ్‌కి వైసీపీ రెడీగా ఉందా..?

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు కొత్త ఏడాదిలో జరుగుతాయి. నిజానికి ఈపాటికే మున్సిపాలిటీలు కార్పోరేషన్ల ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చి ఉండాలి. కానీ 2026 మార్చి దాకా వాటి పదవీ కాలం ఉంది ముందే ఎందుకు జరపాలి అన్న పార్టీలో కీలక నేతల ఆలోచనల మేరకు ఆగారు అని అంటున్నారు ఇక మార్చిలో బడ్జెట్ తరువాత స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తారు అని అంటున్నారు. ఈ మేరకు కూటమి అయితే పూర్తి సన్నద్ధంగా ఉంది అని అంటున్నారు.

**మంచి తరుణంలో :**

లోకల్ బాడీ ఎన్నికలకు సంబంధించి కూటమి ప్రభుత్వం తన ఏర్పాట్లలో తాను ఉంది. వచ్చే ఏడాది ఎన్నికలు అంటే దగ్గర దగ్గర రెండేళ్ళకు కూటమి ప్రభుత్వం చేరువ అవుతుంది. దాంతో ప్రజలలో తమ మీద మంచి అభిప్రాయం ఉంది అని 2024 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు వారి మద్దతు అభిమానం అదే మాదిరిగా ప్రజల మనసులో ఉందని చాటి చెప్పడానికి స్థానిక ఎన్నికలు కంటే మించిన సాధనం అయితే కూటమికి వేరొకటి లేదు. పైగా మూడు పార్టీలు కలసి ఉన్నాయి. చేతిలో అధికారం ఉంది. ఇంత మంచి వాతావరణాన్ని ఉపయోగించుకోవడమే కూటమి కర్తవ్యం అని అంటున్నారు.

**కసరత్తు ముమ్మరం :** ఇక ఏపీలో ఉన్న మొత్తం ఇరవై ఆరు జిల్లాలలో రాజకీయ పరిస్థితులను స్థానికంగా ఉన్న లెక్కలను ఇప్పటి నుంచే కూటమి పార్టీలు బేరీజు వేసుకుంటున్నాయి. ప్రజలకు తాము చేసిన మంచిని ఒక వైపు బలంగా ప్రచారం చేసుకుంటూనే సంస్థాగతంగా ఉన్న చిన్న లోపాలను సవరించుకునే పనిలో పడ్డాయి. ఇక అధికారుల బదిలీలు కీలక స్థానలలో కీలక సిబ్బందిని నియమించుకోవడం వంటివి ఇప్పటి నుంచే జరిగిపోతోంది అని అంటున్నారు. స్థానిక ఎన్నికల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని కూటమి పెద్దలు పట్టుదలగా ఉన్నారని అంటున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్ తో కూటమి బంపర్ విక్టరీ కొట్టింది. ఈసారి సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ అన్నది కూటమి నినాదంగా ఉందని అంటున్నారు.

**వైసీపీ శిబిరంలో :** ఇక ఏకైక విపక్షంగా ఏపీలో ఉన్న వైసీపీ అయితే స్థానిక ఎన్నికల కోసం ఏ మేరకు సన్నద్ధంగా ఉంది అన్నది ఇంకా చూడాల్సి ఉంది అని అంటున్నారు. పార్టీ అధినాయకత్వం అయితే కమిటీలను



బూత్ లెవెల్ దాకా వేయాలని ఆదేశించింది. నియోజకర్గం స్థాయి దాకా హైకమాండ్ పార్టీ నియామకాలు పూర్తి చేసింది. మండల వార్డు బూత్ లెవెల్ దాకా కార్యవర్గాలు చేసి పార్టీని జోరెత్తించాలని అధినాయకత్వం పదే పదే చెబుతూ వస్తోంది. డిసెంబర్ నాటికి ఇవన్నీ పూర్తి కావాలని డెడ్ లైన్ పెట్టింది. ఇదంతా స్థానిక ఎన్నికల కోసమే అని అంటున్నారు.

**తట్టుకోవాల్సిందే :** చేతిలో అధికారం మూడు పార్టీలు అంతా కలసి మూకుమ్మడిగా లోకల్ ఫైట్ కి దిగితే తట్టుకోగలమా అన్నది వైసీపీ దిగువ స్థాయిలో వినిపిస్తున్న ప్రశ్నగా ఉందిట. అంతే కాదు స్థానిక ఎన్నికలు అంటే డబ్బు ఖర్చు అధికంగా ఉంటుందని అంటున్నారు. ఎంత ఖర్చు చేసినా అధికారం చేతిలో ఉన్న పార్టీల వైపే సహజంగా జనాల మొగ్గు ఉంటుంది. అంతే కాదు ప్రభుత్వంలో ఉన్న వారు ఎపుడూ విజయాన్నే కోరుకుంటారు తప్ప కోరి ఓటమి తెచ్చుకోరు. పైగా జనాలలో తమ పట్ల సానుకూలత పీక్స్ లో ఉందని చాటి చెప్పుకోవడానికి చూస్తారు. అందుకే కూటమి ముందు ఆ దూకుడు ముందు ఎంతవరకూ నిలిచి నిలువరించగలమన్నది వైసీపీ దిగువ స్థాయిలో చర్చగా ఉందిట. అయితే హైకమాండ్ ఏ విధమైన దిశా నిర్దేశం చేస్తుంది అన్నది ఇంకా చూడాల్సి ఉంది అని అంటున్నారు మొత్తం మీద చూస్తే స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో ఒక మినీ సమరానికి 2026 వస్తూనే తెర తీయనుంది.

# నక్సలిజం త్వరలోనే అంతం

రాయ్‌పూర్

దేశంలో నక్సలిజం పూర్తిగా అంతమయ్యే రోజు ఇక ఎంతో దూరంలో లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. మావోయిస్టుల ప్రభావం ఇప్పటికే చాలావరకు తగ్గిపోయిందని చెప్పారు. ఆయన శనివారం ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించారు. రూ.14,260 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. ఛత్తీస్‌గఢ్ అవతరించి 25 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో నవ రాయ్‌పూర్‌లో నిర్వహించిన 'రజత్ మహోత్సవ్'లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రగతి ప్రయాణం తనకు ఆనందం కలిగిస్తోందని అన్నారు. 25 ఏళ్ల క్రితం నాటిన విత్తనం ఇప్పుడు వటవృక్షంగా మారిందని ఉద్ఘాటించారు. ఛత్తీస్‌గఢ్ 25 ఏళ్ల ప్రయాణం స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ఒకప్పుడు నక్సలైట్ల హింసాకాండకు, వెనుకబాటుతనానికి ప్రతీక అయిన రాష్ట్రం నేడు అభివృద్ధి, భద్రత, స్థిరత్వానికి మారుపేరుగా మారిందని హర్షం వ్యక్తంచేశారు. నక్సల్స్ హింసాకాండ నుంచి రాష్ట్రం విముక్తి పొందడం ఎంతో సంతృప్తినిస్తోందని తెలిపారు. మావోయిస్టుల సిద్ధాంతం వల్ల అధోగతే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలేసి లొంగిపోతుండడం శుభపరిణామం అని అభివర్ణించారు. వారు భారత రాజ్యాంగం స్వీకరించి, శాంతి మార్గంలో నడుస్తున్నారని పేర్కొన్నారు. శాసనసభ అంటే కేవలం చట్టాలు చేసే వేదిక కాదని.. రాష్ట్ర భవిష్యత్తును గొప్పగా తీర్చిదిద్దే మహోన్నత క్షేత్రమని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని నవ రాయ్‌పూర్ అటల్ నగర్‌లో రాష్ట్ర అసెంబ్లీ నూతన భవనాన్ని ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలోనే ఉన్న దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని కూడా నరేంద్ర మోదీ ఆవిష్కరించారు.



**రామచరిత మానస్ పఠనం**

16వ శతాబ్దంలో తులసీదాస్ రచించిన రామచరిత మానస్‌లోని ఓ శ్లోకాన్ని ప్రధాని మోదీ పఠించారు. సుపరిపాలనకు శ్రీరాముడి ఆశయాలే నాంది అని తెలిపారు. 'అభివృద్ధి చెందిన భారత్' అనే దార్శనికతకు ఆయనే స్ఫూర్తి అని పేర్కొన్నారు. శ్రీరాముడి తల్లి జన్మస్థలం ఛత్తీస్‌గఢ్‌లోనే ఉందన్నారు. ఛత్తీస్‌గఢ్‌కు రాముడు ప్రియమైన మేనల్లుడు అని వ్యాఖ్యానించారు. సామాజిక సామరస్యం, సమానత్వానికి శ్రీరాముడి ఆశయాలే పునాది అని ఉద్ఘాటించారు. సమాజంలో వివక్ష అంతం కావాలని, అందరికీ సామాజిక న్యాయం దక్కాలని అకాంక్షించారు.

**శాంతి శిఖర్ ధ్యాన కేంద్రం ప్రారంభం**

అంతర్జాతీయంగా ఎలాంటి సంక్షోభం తలెత్తినా మొదట భారత్ ప్రతిస్పందిస్తోందని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. బాధితులకు తగిన సాయం అందించేందుకు దేశం ముందుకు వస్తోందని అన్నారు. నవ రాయ్‌పూర్‌లో బ్రహ్మకుమారీలకు సంబంధించిన శాంతి శిఖర్ సెంటర్ ఫర్ స్పిరిచ్యువల్ లెర్నింగ్ అండ్ మెడిటేషన్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. రాష్ట్రాల అభివృద్ధి ద్వారా దేశాభివృద్ధి సాధించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. ప్రతి మనిషిలో మనం శివుడిని దర్శిస్తున్నామని చెప్పారు. ప్రపంచం సౌభాగ్యంతో విలసిల్లాలని, అందరిలోనూ మానవత్వం నెలకొనాలని కోరుకోవడం మన సంప్రదాయమని తెలిపారు. అభివృద్ధి చెందిన భారత్ అనే ఆశయ సాధనకు తోడ్పాటు అందించాలని బ్రహ్మకుమారీలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ అవతరించి ఈ రోజుతో 25 ఏళ్లు పూర్తయ్యాయని, ఇది చాలా ప్రత్యేకమైన దినమని చెప్పారు. జార?ండ్, ఉత్తరాఖండ్ కూడా 25 ఏళ్లు పూర్తి చేసుకున్నాయని గుర్తుచేశారు. మరికొన్ని రాష్ట్రాలు కూడా అవతరణ దినోత్సవం నిర్వహించుకుంటున్నాయని పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాలకు శుభాభినందనలు ప్రధానమంత్రి తెలియజేశారు.

**శ్రీసత్యసాయి సంజీవని ఆసుపత్రి సందర్శన**

నవ రాయ్‌పూర్‌లో శ్రీసత్యసాయి సంజీవని హాస్పిటల్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. సత్యసాయి బాబా విగ్రహానికి పూజలు చేశారు. 'గిఫ్ట్ ఆఫ్ లైఫ్' కార్యక్రమంలో భాగంగా ఈ ఆసుపత్రిలో గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేయించుకున్న చిన్నారులతో మాట్లాడారు. వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కూడా పాల్గొన్నారు.

# 'చతుర్ముఖ' వ్యూహాన్ని ఛేదిస్తేనే పీఠమెక్కేది!

బిహార్

బిహార్ రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర ఎన్నికలు సర్వత్రా ఉత్కంఠను రేపుతున్నాయి. మరోమారు పట్నా గద్దెనెక్కేందుకు నితీశ్ ఉవ్విళ్లూరుతుంటే ప్రస్తుత ఎన్నికల సంగ్రామంలో ఆయనను పడగొట్టేందుకు ఆర్జేడీ యువనేత తేజస్వీ యాదవ్ వ్యూహాలు రచిస్తున్నారు. సమరంలో ఎవరు గట్టెక్కుతారో నిర్ణయించే గెలుపు వ్యూహాలు మాత్రం రాజధాని పాటలీపుత్రలో కాకుండా రాష్ట్రంలోని నాలుగు విభిన్న ప్రాంతాల్లోని క్షేత్రస్థాయి సమీకరణాల్లో దాగి ఉన్నాయి.

సీమాంచల్‌లోని మతపరమైన ఓటు బ్యాంకు, మిథిలాంచల్‌లోని ఈబీసీల మద్దతు, మగద్‌లోని దళిత ఓటర్లు, భోజ్‌పుర్‌లోని గ్రామీణ%–%పట్టణ వ్యత్యాసాలు అనే ఈ 4 అంశాలపైనే అధికార, విపక్ష కూటముల భవిష్యత్ ఆధారపడి ఉంది. నితీశ్ పాలనపై తీర్పుతో పాటు కుల, ప్రాంతీయ అస్తిత్వాల మధ్య జరుగుతున్న ఈ పోరు అటు ఎన్‌డీఏ, ఇటు ఇండియా కూటములకు అసలుసిసలు పరీక్ష పెడుతోంది. కుల సమీకరణాల పునాదులపై జరుగుతున్న ఈ ఎన్నికల సమరంలో, ఎన్డీఏ 'డబుల్ ఇంజిన్'నినాదం, మహాగఠ్‌బంధన్ 'సామాజిక న్యాయం'హామీ రెండూ పదునైన అస్త్రాలే.

సీమాంచల్: మహాగఠ్‌బంధన్ కోటలో 'చీలిక'గండం

సీమాంచల్‌లో కిషన్‌గంజ్, అరేరియా, పూర్నియా, కతిహార్ అనే నాలుగు ఉపప్రాంతాలున్నాయి. మొత్తంగా ఇక్కడ దాదాపు 28 స్థానాలున్నాయి సీమాంచల్ అనేది బిహార్‌లోని ముస్లిం ప్రాబల్య ప్రాంతం. కిషన్‌గంజ్‌లో దాదాపు 70 శాతం జనాభా ముస్లింలు కాగా, ఇతర జిల్లాల్లో 35%–%45 శాతం వరకు ఉంటారు. ఇది సహజంగానే ఆర్జేడీ%–%కాంగ్రెస్ కూటమికి కంచుకోట. 'ముస్లిం %–%యాదవ్'సమీకరణంలో 'ముస్లిం'ఓటు బ్యాంకు ఇక్కడ అత్యంత బలంగా ఉంది. అయితే గత ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం ఇక్కడ 5 స్థానాలను గెలుచుకుని, మహాగఠ్‌బంధన్ అవకాశాలను దారుణంగా దెబ్బతీసింది.

ఈసారి 8 స్థానాల్లో పోటీ చేస్తోంది. మహాగఠ్‌బంధన్ ఓట్ల ఏకీకరణే లక్ష్యంగా పెట్టుకుంది. బీజేపీని ఓడించాలంటే తమ కూటమికి పడే ఓట్లు చీలకుండా కాపాడుకోవాలని మహాగఠ్‌బంధన్ చూస్తోంది. ఎంఐఎం అనేది బీజేపీ 'బీ%–%టీమ్'అని, ఓట్లు చీల్చడానికే వచ్చిందని ప్రచారం చేస్తూ, తమ సంప్రదాయ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి మహాగఠ్‌బంధన్ కూటమి సర్వశక్తులూ ఒడ్డుతోంది. ఎన్డీఏ పూర్తిగా మహాగఠ్‌బంధన్ ఓట్లు ఎంత ఎక్కువగా చీలితే తమకు అంత లాభం చేకూరుతుందని ఎన్‌డీఏ కూటమి భావిస్తోంది. ఈ వ్యూహంలో భాగంగా ముస్లింలలో వెనుకబడిన వర్గాలకు గాలమేస్తోంది.

మిథిలాంచల్: నితీశ్‌కు అసలు సిసలు అగ్నిపరీక్ష

మిథిలాంచల్‌లో ప్రధానంగా దర్భంగా, మధుబని, సమస్తిపూర్, సహర్సా, సుపాల్, మధేపుర ప్రాంతాలున్నాయి. మొత్తంగా ఇక్కడ దాదాపు 50%–%60 స్థానాలున్నాయి. ఇది అత్యంత సంక్లిష్టమైన సామాజిక సమీకరణాలున్న ప్రాంతం. బ్రాహ్మణులు, రాజ్‌పుత్‌లు (బీజేపీ ఓటు బ్యాంకు), యాదవులు (ఆర్జేడీ బలం) ఇక్కడ బలంగా ఉన్నారు. అయితే, ఫలితాలను శాసించేది మాత్రం ఈబీసీ (అత్యంత వెనుకబడిన వర్గాలు). మల్లా, టెలీ, ధానుక్ వంటి అనేక చిన్న కులాలు సీఎం నితీశ్ కుమార్‌కు అండగా నిలుస్తున్నాయి. అయితే 'సన్ ఆఫ్ మల్లా'గా పిలుచుకునే ముఖేశ్ సహానీకి నిషాద్ కమ్యూనిటీపై గట్టి పట్టుంది. ఈయన ప్రస్తుతం మహాగఠ్‌బంధన్ కూటమిలో ఉండటం వారికి కలిసి రానుంది.

ఈ ప్రాంతంలో ఎన్డీఏ తన సంప్రదాయ ఓటు బ్యాంకుకు తోడుగా ఈబీసీలను కలుపుతోంది. నితీశ్‌ను ముందు నిలిపి ఈబీసీ ఓట్లను, అగ్రవర్ణాల ఓట్లను కొల్లగొట్టాలని ఎన్డీఏ ఆశపడుతోంది. ఈ కూటమి 2020లో మెరుగైన ప్రదర్శన చేసి 34 సీట్లు గెలుచుకుంది. మహాగఠ్‌బంధన్ మాత్రం 'సహానీ'తో ఎన్డీఏ ఓట్లకు గండి కొట్టే ప్లాన్ చేస్తోంది. ముస్లిం, యాదవ్‌లతోపాటు ఈసారి మల్లాలను, వామపక్ష పార్టీలకు దగ్గరగా ఉన్న శ్రామిక వర్గాలను ఏకం చేయాలని విపక్షపార్టీలు ఆశిస్తున్నాయి. నితీశ్‌పై ఇప్పటికే ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత ఈబీసీ ఓట్లను తమ వైపు తిప్పుతుందని మహాగఠ్‌బంధన్ గట్టిగా నమ్ముతోంది. ఇది నితీశ్ విశ్వసనీయతకు అసలైన పరీక్ష.

మగధ్: 'లెఫ్ట్'జోరుకు కళ్లెం!

మగధ్ ప్రాంతంలో గయా, జెహానాబాద్, ఔరంగాబాద్, నవాడా, అర్వాల్ అనేవి ముఖ్యమైనవి. ఇక్కడ సుమారు 28 స్థానాలున్నాయి. మగధ్ ప్రాంతం ఆర్జేడీ, వామపక్షాలకు కంచుకోట. ఇక్కడ యాదవులు, దళితులు/మహాదళితులు (ముసహర్, పాశ్వాన్), భూమిహార్ల జనాభా ఎక్కువ. ఈ ప్రాంతంలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీకి బలమైన కేడర్ ఉంది. 2020లో ఎన్డీఏ ఇక్కడ ఘోర పరాజయం చవిచూసింది. ఈ ప్రాంతంలోని 26 స్థానాల్లో మహాగఠ్‌బంధన్(ముఖ్యంగా ఆర్జేడీ, సీపీఐ %–%ఎంఎల్) ఏకంగా 20 స్థానాలను కైవసం చేసుకుంది. అయితే ఈ ప్రాంతాల్లో ఎన్‌డీఏలోని జితన్ రాం మాంఝీ (హెచ్ఏఎం పార్టీ), చిరాగ్ పాశ్వాన్ (లోక్‌జనశక్తి%–% పాశ్వాన్) గత కొంతకాలంగా బలాన్ని పుంజుకుంటున్నారు.

ఈ దళిత మిత్రుల సాయంతో 2020 నాటి ఓటమికి బదులు తీర్చుకోవాలని ఎన్‌డీఏ కూటమి కంకణం కట్టుకుంది. గయా ప్రాంతానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి మాంఝీ (ముసహర్ నేత), చిరాగ్ పాశ్వాన్ (పాశ్వాన్ నేత) ద్వారా విపక్షాల దళిత ఓటు బ్యాంకును చీల్చాలని ఎన్డీఏ లక్ష్యంగా పెట్టుకుంది. మహాగఠ్‌బంధన్ మాత్రం 'ఆర్జేడీ (యాదవ్), సీపీఐ%–%ఎంఎల్ (అణగారిన వర్గాలు/దళితులు) అనే విజయవంతమైన ఫార్ములాను నమ్ముకుంది. ఈసారి కూడా తమను అదే ఫార్ములా విజయతీరాలకు చేర్చనుందని బలంగా నమ్ముతోంది. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే మగధ్ ప్రాంతంలో తప్పనిసరిగా మోదీ మ్యాజిక్ పనిచేయాల్సిందే. 2020లో గెలిచిన ఆరు సీట్లను పెంచుకుని ఈసారి కనీసం 15 సీట్లలో విజయపతాక ఎగరేస్తేనే అధికారంపై ఆశలు బలపడతాయి.

భోజ్‌పూర్: నగరాలపై 'కమలం'ఆశ

భోజ్‌పూర్ పరిధిలో పట్నా, భోజ్‌పుర్(ఆరా), రోహ్‌తాస్, బక్సర్, కైమూర్ ప్రాంతాలున్నాయి. ఇక్కడ మొత్తంగా దాదాపు 46 స్థానాలు ఉన్నాయి. ఈ ప్రాంతాన్ని రాజ్‌పుత్‌ల గడ్డగా పిలుస్తారు. అగ్రవర్ణాలలో రాజ్‌పుత్‌ల ఆధిపత్యం ఎక్కువ. ఆర్‌జేడీకి మద్దతుగా నిలబడే యాదవ్, జేడీయూకు మద్దతుగా నిలిచే కుర్మీ%–%కోయిరీల సంఖ్య కూడా ఈ ప్రాంతంలో అధికంగా ఉంటుంది. పట్నాలోని పట్టణ ఓటర్లు (కాయస్థులు, బనియాలు) బీజేపీకి మద్దతునిస్తున్నారు.

2020లో మగధ్ లాగే భోజ్‌పూర్ గ్రామీణ ప్రాంతాల్లో మహాగఠ్‌బంధన్ అద్భుతమైన ప్రదర్శన చేసి 43 స్థానాలకు గాను ఏకంగా 30 చోట్ల విజయం సాధించడం విశేషం. ఇక్కడ పట్టు సాధించేందుకు ఎన్డీఏ పట్టణ ఓటును, అగ్రవర్ణాలను ఏకీకరణ చేస్తూనే ఈబీసీ, ఓబీసీలను కలుపుకుపోయే ఫార్ములాతో బరిలోకి దిగుతోంది. మహాగఠ్‌బంధన్ మాత్రం గ్రామీణ పట్టు నిలుపుకునే యత్నం చేస్తోంది. ఈ చతుర్ముక పోరులో విజయం సాధించేది ఎవరో తెలియాలంటే ఫలితాల వెల్లడిదాకా ఆగక తప్పదు.

## అక్టోబర్ నెల లో రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు

**న్యూ డిల్లీ :** అక్టోబర్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. దాదాపు రూ.1.95లక్షల కోట్లు జీఎస్టీ వసూళ్లయ్యాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 4.6శాతం పెరిగాయి. 2024 అక్టోబర్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రూ.1.87లక్షలుగా ఉన్నాయి. సెంట్రల్ జీఎస్టీ (అఊూ), స్టేట్ జీఎస్టీ (ూఊూ), ఇంటిగ్రేటెడ్ ఊూ (ఎఊూ) అన్నీ అక్టోబర్ నెలలో వృద్ధిని నమోదు చేయగా.. సెస్ వసూళఇళ్లు మాత్రం తగ్గాయి. 2025–26 ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో (ఏప్రిల్–అక్టోబర్) మొత్తం జీఎస్టీ వసూళ్లు 9 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2017లో జీఎస్టీని అమలు చేసినప్పటి నుంచి ఇదే అత్యధికం.భారత జీఎస్టీ వ్యవస్థ 2024–25లో రూ.22.08 లక్షల కోట్ల రికార్డు స్థూల వసూళ్లతో మైలురాయిని సాధించింది. ఇదిలా ఉండగా.. అక్టోబర్ నెలలో జీఎస్టీ రూ.1.87 లక్షల కోట్లు వసూలు జరిగాయి. ఆ మొత్తం 1.96 లక్షల కోట్లకు చేరింది. ఈ ఏడాది ఆగస్టులో ఈ మొత్తం రూ.1.86 లక్షలు కోట్లు వసూలవగా.. సెప్టెంబర్‌లో 1.89 లక్షలు కోట్లుగా నమోదైందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ గణాంకాలు తెలిపాయి. గతేడాదితో పోల్చినప్పుడు 4.6 శాతం వృద్ధి నమోదైంది. అయితే, గడిచిన నెలలతో పోల్చి చూస్తే సగటున 9 శాతం వృద్ధి కంటే తక్కువ నమోదైంది. అక్టోబర్ జీఎస్టీ వసూళ్లలో రూ.1.45 లక్షల కోట్లు దేశీయ వినియోగం నుంచి.. దిగుమతులపై సుంకాల ద్వారా రూ.50,884 కోట్లు వచ్చాయి. జీఎస్టీ రిఫండ్స్ రూ.26,934 కోట్లు మినహాయిస్తే.. నికర జీఎస్టీ వసూళ్లు రూ.1.69 లక్షల కోట్లుగా నమోదయ్యాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ పేర్కొంది.ఇదిలా ఉండగా.. దసరా సమయంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు అమలులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. చాలా వస్తువులపై కేంద్రం జీఎస్టీని తగ్గించింది. దాంతో దసరా నవరాత్రి, దీపావళి దీపావళి సమయంలో భారీగా కొనుగోళ్లు జరిగాయి. జీఎస్టీ రేట్ల సవరణ తర్వాత వినియోగదారుల నుంచి డిమాండ్ కనిపించిందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది వినియోగం మరో పదిశాతానికిపైగా పెరిగే అవకాశాలున్నాయి.

# ఇస్రో భారీ ప్రయోగం

సూళ్లూరుపేట/తిరుమల

భారీ ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో సిద్ధమైంది. 4,410కిలోల అత్యంత బరువైన సీఎమ్ఎస్–3 (సమాచార) ఉపగ్రహాన్ని ఆదివారం కక్ష్యలోకి చేర్చనుంది. భారత భూభాగం నుంచి గతంలో ఎన్నడూ ఇంత బరువైన ఉపగ్రహాన్ని పంపిన చరిత్ర లేదు. దీంతో 'బాహుబలి'గా పిలిచే అత్యంత శక్తివంతమైన రాకెట్ ఎల్‌వీఎమ్ 3–ఎమ్ 5ను ఇస్రో సిద్ధం చేసింది. ఉపగ్రహాన్ని 'బాహుబలి' ద్వారా కక్ష్యలోకి చేర్చే మిషన్ ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు మొదలవుతుంది. రాకెట్ భూమి నుంచి నింగిలోకి ఎగిరిన 16.09 నిమిషాలకు జియో ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి (జీటీవో) ఉపగ్రహాన్ని ప్రవేశపెడుతుంది. మూడు దశల్లో ఇది సాగుతుంది. సైనిక సమాచార అవసరాల కోసం పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో దీనిని రూపొందించారు. ఈ ప్రక్రియ కు సంబంధించిన కౌంట్‌డౌన్ తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) రెండో ప్రయోగ వేదిక వద్ద శనివారం సాయంత్రం 5.26 గంటలకు మొదలైంది. 24 గంటలపాటు ఇది కొనసాగుతుంది. రాకెట్‌కు ఇంధనాన్ని నింపే ప్రక్రియను ఇప్పటికే పూర్తిచేసిన శాస్త్రవేత్తలు, అన్ని భాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇస్రో చైర్మన్ వి.నారాయణన్, షార్ డైరెక్టర్ ఈఎస్ పద్మకుమార్ కౌంట్‌డౌన్ ప్రక్రియను పరిశీలించారు. లాంచింగ్ ఆథరైజేషన్ బోర్డు (ల్యాబ్) శనివారం మరోసారి సమావేశమై, ఈ ప్రయోగానికి తన ఆమోదం తెలిపింది.

**తిరుమల, చెంగాళమ్మ ఆలయాల్లో పూజలు**

ఎల్‌వీఎమ్ 3–ఎమ్ 5 ప్రయోగం భారత సమాచార రంగంలో కీలక ఘట్టంగా నిలవనున్నదని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన, ఉపగ్రహ నమూనాను శ్రీవారి పాదాల వద్ద ఉంచి పూజలు జరిపించారు. అనంతరం సూళ్లరుపేటలోని చెంగాళమ్మ అమ్మవారి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు చేశారు.

**బాహుబలి.. విశేషాలు..**

'బాహుబలి' ఎత్తు 43.5 మీటర్లు. ఇది 4,000 కిలోల వరకు ఉన్న ఉపగ్రహాన్ని జియో ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ వరకు (జీటీవో), 8,000 కిలోల వరకు ఉన్న ఉపగ్రహాన్ని లో ఎర్త్ ఆర్బిట్ వరకు (ఎల్ఈవో) మోసుకుపోగలదు. 'బాహుబలి' ద్వారా అమలుచేసి న అతిపెద్ద మిషన్లలో ఇది ఐదోవది కానుంది. ప్రతిష్ఠాత్మకమైన చంద్రయాన్–3 మిషన్ ఇందులో ఒకటి. నిజానికి, బాగా బరువైన ఉపగ్రహాన్ని ఇస్రో గతంలోనూ కక్ష్యలోకి చేర్చింది. అయితే, వాటిని భారత భూభాగం నుంచి కాకుండా.. విదేశాల నుంచి చేపట్టింది. ఇస్రో 2018లో ఫ్రెంచి గయానానుంచి 5,854 కిలోల బరువు ఉన్న జీశాట్–11 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చింది. కాగా, సీఎమ్ఎస్–3 అనేది బహుళ సమాచార ఉపగ్రహం. భారత డిజిటల్, బ్రాడ్‌కాస్ట్ వ్యవస్థల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఉద్దేశించిన ఈ శాటిలైట్‌ను భూమిమీదా, సముద్రంలోనూ సేవలు అందించేలా సిద్ధంచేశారు. సమాచార సేవలను విస్తరిస్తూ, విపత్తు నిర్వహణ వ్యవస్థలకు మద్దతుగా భారత భూభాగంతోపాటు సమీప సముద్ర ప్రాంతాల్లోని పరిస్థితిని కూడా ఇది విశ్లేషించగలదు.

## సాయుధ పోరాటం.. విఫల మార్గం





గడ్చిరోలి

మావోయిస్టులు ఆయుధాలను వీడి.. ప్రధాన స్రవంతిలో కలిసి పనిచేయాలని ఇటీవల పోలీసులకు లొంగిపోయిన మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాలరావు అలియాస్ భూపతి ఓ వీడియో సందేశంలో కోరారు. ఎవరైనా ఆయుధాలను వీడాలని భావిస్తుంటే సంప్రదించాలంటూ తనది, లొంగిపోయిన మరో మావోయిస్టు నేత రూపేష్ ఫోన్ నంబర్లు ఇచ్చారు. సాయుధ పోరాటాన్ని 'విఫల మార్గం'గా పేర్కొన్న ఆయన... మావోయిస్టులు హింసా మార్గాన్ని విడిచిపెట్టాలన్నారు. పరిస్థితులు మారాయని, ప్రజల మధ్య ఉండి చట్ట పరిధిలో పనిచేయాలని కోరారు. తమ చర్యల వల్ల ప్రజల నుంచి దూరమైన విషయాన్ని వారు గుర్తించాలని సూచించారు. సాయుధ పోరాటాన్ని వీడడానికి సుముఖంగా లేని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ మొండి వైఖరిని అవలంబిస్తోందని, మార్పులను గ్రహించడం లేదని విమర్శించారు. తాను, తనతో పాటు లొంగిపోయిన నక్సలైట్లను ద్రోహులంటూ విమర్శిస్తున్న వ్యక్తులు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని పేర్కొన్నారు. మేధావులు, ప్రజాస్వామ్య ప్రేమికులు, ముఖ్యంగా గిరిజనుల మేలు కోరేవారు తమ నిర్ణయాన్ని అర్థం చేసుకుని, మద్దతు ఇవ్వాలని కోరారు. గడ్చిరోలి పోలీసులు శనివారం పత్రికా ప్రకటనతో పాటు మల్లోజుల వీడియోను విడుదల చేశారు. ఆయన గత నెల 14న 60 మంది మావోయిస్టులతో, రూపేష్ అలియాస్ సతీష్ గత నెల 17న 200 మంది మావోయిస్టులతో కలిసి పోలీసులకు లొంగిపోయారు.

## కుల రాజకీయాలకు అతీతంగా ఉంటేనే బిహార్ అభివృద్ధి - ప్రశాంత్ కిశోర్



బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలిదశకు గడువు సమీపిస్తున్న వేళ రాజకీయ పార్టీలు ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతూ.. కుల రాజకీయాలకు అతీతంగా ఓట్లు వేసినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించారు. నీతీశ్ ప్రభుత్వంలో అవినీతి నేతలు ఉన్నారనీ, అశోక్ చౌధరీ అత్యంత అవినీతి పరుడని ఆరోపించారు. "నీతీశ్ ప్రభుత్వంలో అత్యంత అవినీతిపరుడు అశోక్ చౌధరీ. ఆయన జేడీయూలో ఉన్నారు. తండ్రిది కాంగ్రెస్ పార్టీ. కుమార్తె ఎల్‌జేపీ (రామ్ విలాస్).. ఆయన అన్ని పార్టీలకు చెందిన నేత. ఆయన అవినీతిని బయటపెట్టాగానే పరువు నష్టం దావా వేస్తానని నాపై బెదిరింపులకు దిగారు. పది రోజుల తర్వాత ఆయన భయపడి.. ప్రజాకోర్టులో తేల్చుకుంటానని చెప్పారు. బిహార్ నుంచి రూ.500–1000కోట్లు లూటీ చేసిన ఆయన.. ఇప్పుడు డబ్బులు పంచుతున్నారు" అని జేడీయూ సీనియర్ నేతపై ప్రశాంత్ కిశోర్ తీవ్ర ఆరోపణలు చేశారు. షేక్‌పురాలో ప్రచారం నిర్వహించిన ఆయన అధికార ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బిహార్‌లో 243 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు రెండు దశల్లో జరగనుండగా.. తొలి దశ పోలింగ్ నవంబర్ 6న జరగనుంది. నవంబర్ 11న రెండో దశ.. నవంబర్ 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## బిజినెస్

### దేశీయంగా నియామకాలు ప్రారంభించిన స్టార్‌లింక్




ప్రపంచ బిలియనీర్ ఎలన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థ స్టార్‌లింక్ త్వరలో దేశీయంగా కార్యకలాపాలు ప్రారంభించనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు పొందిన కంపెనీ, తాజాగా మొదటి దశ నియామ కాలను ప్రారంభించింది. ఇది దేశ శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్‌లో కంపెనీ ప్రవేశానికి ఒక ప్రధాన అడుగు కానుంది. త్వరలో కమర్షియల్‌గా సేవలు ప్రారంభించేందుకు సిద్ధమవుతూ, బెంగళూరు కేంద్రంగా పనిచేయడానికి ఈ నియామకాలను చేపట్టింది. తొలుత తక్కువ లేటెన్సీ ఉన్న బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని స్టార్‌లింక్ భావిస్తోంది. అందులో భాగంగా ఫైనాన్స్, అకౌంటింగ్ ఉద్యోగాలపై దృష్టి సారించింది. అకౌంటింగ్ మేనేజర్, పేమెంట్ మేనేజర్, ట్యాక్స్ మేనేజర్, సీనియర్ ట్రెజరీ అసిస్ట్ వంటి పాత్రల కోసం నియామకాలు జరుగుతాయని కంపెనీ తెలిపింది. కాగా, వచ్చే ఏడాది ప్రారంభం నాటికి స్టార్‌లింక్ దేశీయంగా శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించే అవకాశం ఉంది. ఎర్త్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నుంచి కీలక అనుమతుల కోసం ఎదురుచూస్తోంది. మరోవైపు, ఎలన్ మస్క్‌కు చెందిన ఈవీ బ్రాండ్ టెస్లాకు సంబంధించి కూడా నియామకాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే దేశీయంగా కంపెనీ మోడల్ వై కారును విడుదల చేసిన తర్వాత, కొత్తగా 34 మంది ఉద్యోగుల కోసం ప్రకటన జారీ చేసింది. సప్లై చెయిన్, ఇంజనీరింగ్, ఐటీ, కస్టమర్ సపోర్ట్, సేల్స్, ఏఐ, రోబోటిక్స్, ఛార్జింగ్, హెచ్‌ఆర్, వెహికల్ సర్వీస్ లాంటి పలు విభాగాల్లో ఈ నియామకాలు ఉండనున్నాయి.

### విదేశీ మారకం నిల్వల్లో భారీ పతనం



భారతదేశ విదేశీ మారకం నిల్వల్లో భారీ తగ్గుదల చోటు చేసుకుంది. అక్టోబర్ 24తో ముగిసిన వారంలో ఏకంగా 6.9 బిలియన్ డాలర్లు తగ్గి 695.355 బిలియన్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తెలిపింది. ఇది ఇంతక్రితం వారంలో నమోదైన 702.28 బిలియన్లతో పోల్చితే తగ్గుదలను సూచిస్తుందని వెల్లడించింది. ఫారెక్స్ నిల్వలలో ప్రధాన భాగం అయినా విదేశీ కరెన్సీ ఆస్తులు సమీక్షా వారంలో 3.862 బిలియన్ డాలర్లు తగ్గి 566.548 బిలియన్లకు పరిమితమయినట్లు ఆర్‌బిఐ తెలిపింది. ఈ ఆస్తులలో యూరో, యెన్, పౌండ్ వంటి కరెన్సీలు డాలర్‌తో పోలిస్తే విలువలో హెచ్చు తగ్గులు చెందడం ఈ తగ్గుదలకు కారణం. ఇటీవల డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోవడంతో ఈ విలువ తగ్గింది. అదే సమయంలో బంగారం నిల్వలు 3.01 బిలియన్లు తగ్గి 105.536 బిలియన్లకు చేరాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డిఆర్) 58 మిలియన్లు తగ్గి 18.664 బిలియన్ డాలర్లకు తగ్గాయని వెల్లడించింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లో భారతదేశ నిల్వలు 6 మిలియన్ డాలర్లు పెరిగి 4.608 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. భారత విదేశీ మారకం నిల్వలు తగ్గితే ప్రధానంగా రూపాయిపై ఒత్తిడి పెరగనుంది.

# 14,000 ఉద్యోగాల తొలగింపుపై మౌనం వీడిన అమెజాన్ సీఈఓ




టెక్ దిగ్గజం అమెజాన్‌లో ఇటీవల ప్రకటించిన 14,000 ఉద్యోగాల తొలగింపుపై ఆ సంస్థ సీఈఓ ఆండీ జాస్సీ తొలిసారిగా స్పందించారు. ఈ భారీ లేఆఫ్స్‌కు ఆర్థిక ఇబ్బందులు గానీ, కృత్రిమ మేధస్సు వ్యాప్తి గానీ కారణం కాదని ఆయన స్పష్టం చేశారు. కంపెనీ వేగంగా విస్తరించడం వల్ల దెబ్బతిన్న 'కార్యాలయ సంస్కృతి'ని సరిదిద్దడానికే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. 'బిజినెస్ ఇన్‌సైడర్'కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆండీ జాస్సీ మాట్లాడుతూ, "మేము ఇటీవల తీసుకున్న నిర్ణయం వెనుక ఆర్థిక కారణాలు లేవు. ప్రస్తుతానికి ఏఐ కూడా కాదు. ఇది పూర్తిగా మా కంపెనీ కల్చర్‌కు సంబంధించిన విషయం" అని తెలిపారు. గత కొన్నేళ్లుగా కంపెనీ వ్యాపారాలు, ఉద్యోగుల సంఖ్య, కార్యాలయాలు విపరీతంగా పెరిగాయని, దీనివల్ల సంస్థలో అనవసరమైన స్థాయిలు పెరిగిపోయాయని ఆయన పేర్కొన్నారు. "ఇలా జరిగినప్పుడు, క్షేత్రస్థాయిలో పనిచేసే వారిలో ఓనర్‌షిప్ భావన తగ్గిపోతుంది. ఇది కంపెనీ వేగాన్ని మందగింపజేస్తుంది" అని జాసీ విశ్లేషించారు. అయితే, ఆండీ జాస్సీ వ్యాఖ్యలకు, కంపెనీలోని ఇతర ఉన్నతాధికారుల ప్రకటనలకు మధ్య స్పష్టమైన వైరుధ్యం కనిపిస్తోంది. అక్టోబర్ 28న ఈ తొలగింపులను ప్రకటిస్తూ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బెత్ గలెట్టి తన బ్లాగ్ పోస్ట్‌లో ఏఐ ప్రభావాన్ని ప్రస్తావించారు. "ఇంటర్నెట్ తర్వాత ఏఐ అత్యంత పరివర్తనాత్మక సాంకేతికత. దీని ద్వారా వేగంగా ఆవిష్కరణలు చేపట్టాలంటే, మా సంస్థ తక్కువ స్థాయిలతో, ఎక్కువ ఓనర్‌షిప్‌తో చురుగ్గా ఉండాలి" అని ఆమె పేర్కొన్నారు. మరోవైపు, డివైస్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ తపస్ రాయ్ తన బృందానికి పంపిన ఈమెయిల్‌లో, ఓఎస్ అండ్ సర్వీసెస్ టీమ్‌లో ఉద్యోగాలను రద్దు చేస్తున్నామని, మిగిలిన సిబ్బంది పూర్తిగా ఏఐపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఈ పరిణామాలు గమనిస్తే, ఉద్యోగాల కోత వెనుక ఏఐ వ్యూహం కూడా బలంగానే ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుత తొలగింపులు ప్రధానంగా కార్పొరేట్ ఉద్యోగులపై ప్రభావం చూపుతున్నాయి. 2022లో 27,000 మందిని తొలగించిన తర్వాత, అమెజాన్ చరిత్రలో ఇది రెండో అతిపెద్ద లేఆఫ్స్ ప్రక్రియ. సంస్థాగత సామర్థ్యాన్ని పెంచి, వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఈ పునర్వ్యవస్థీకరణ చేపట్టినట్లు కంపెనీ చెబుతోంది. మొత్తం మీద, సీఈఓ 'ఆఫీస్ కల్చర్' కారణమని చెబుతున్నా, ఏఐకి అనుగుణంగా కంపెనీని మార్చుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ కోతలు చోటుచేసుకుంటున్నాయని స్పష్టమవుతోంది.

## ఫాస్టాగ్ యూజర్లకు రిలీఫ్.. కేవైవీ ప్రాసెస్ సులభతరం


నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. వాహనదారులకు ఊరట కల్పించింది. ఫాస్టాగ్ యూజర్లకు నో యువర్ వెహికల్ ప్రక్రియను మరింత సులభతరం చేసినట్లు తెలిపింది. ఇండియన్ హైవేస్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ పబ్లిష్ చేసిన అప్డేటెడ్ రూల్స్ ప్రకారం కంప్లెయింట్ లేని వాహనాలకు ఫాస్టాగ్ సేవలను నిలిపివేయరు. ఆ వాహనదారులు కేవైవీ ప్రొసీజర్ చాలా ఈజీగా పూర్తి చేసేందుకు అవకాశం ఇచ్చారు. మరి కొత్త రూల్స్‌లో ఎలాంటి మార్పులు చేశారు అనేది తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఎన్‌హెచ్‌ఏఐ కొత్త మార్గదర్శకాల ప్రకారం.. కేవైవీ ప్రొసీజర్ పూర్తి చేసేందుకు ఇకపై కార్లు, జీపులు లేదా వ్యాన్ల సైడ్ ఫోటోలు అవసరం లేదు. ఫాస్టాగ్, నంబర్ ప్లేట్ కనిపించేలా ముందు నుంచి తీసిన ఫోటోలు మాత్రమే అప్లోడ్ చేస్తే సరిపోతుంది. దీంతో పాటుగా మరో విధంగా రిలీఫ్ కల్పించింది. వాహన్ వెబ్‌సైట్లో వాహనం నంబర్, ఛాసిస్ నంబర్ లేదా మొబైల్ నంబర్ ఎంటర్ చేయాగానే ఇకపై వాహన్ వెబ్‌సైట్ నుంచి ఆటోమేటిక్‌గా



వెహికల్ ఆర్‌సీ వివరాలు కనిపిస్తాయి. అలాగే ఒక వేళ ఒకే మొబైల్ నంబర్‌పై రెండు లేదా అంతకంటే ఎక్కువ వాహనాలు రిజిస్టర్ అయి ఉంటే యూజర్లు ఏ వాహనానికి కేవైవీ పూర్తి చేయాలో ఎంపిక చేసుకునే అవకాశం ఇచ్చారు. మరోవైపు.. కేవైవీ పాలసీకి ముందు జారీ చేసిన ఫాస్టాగ్ దుర్వినియోగం లేదా వదులుగా ఉన్న ట్యాగ్‌లకు సంబంధించిన ఫిర్యాదులు అందకపోతే అవి యాక్టివ్‌గా కొనసాగుతాయి. అదనంగా, వినియోగదారులు తమ కేవైవీని పూర్తి చేయడానికి జారీ చేసిన బ్యాంకుల నుంచి ఎస్‌ఎంఎస్ రిమైండర్‌లను అందుకుంటారు. కేవైసీ ప్రాసెస్ పూర్తి చేసేందుకు ఇష్యూ చేసిన బ్యాంకులు ప్రత్యేక చొరవ తీసుకుని కస్టమర్లకు సమాచారం అందించాలి. డాక్యుమెంట్లు అప్లోడ్ చేయడం ద్వారా కేవైవీ ప్రొసీజర్ పూర్తి చేసేందుకు సాయం చేయాలి. ఇష్యూ చేసిన బ్యాంక్ నుంచి కేవైసీ సంబంధిత సమస్యలు ఉంటే వాహనదారులు నేరుగా నేషనల్ హైవే హెల్ప్‌లైన్ నంబర్ 1033కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం నో యువర్ వెహికల్ అనేది ఫాస్టాగ్ యూజర్లు తమ ఫాస్టాగ్‌కు సంబంధించిన నిర్దేశిత ఫోటోలను అప్లోడ్ చేయాల్సిన రెగ్యులేటరీ అవసరాలు. సరైన వాహనానికి, సరైన నంబర్ వేహికల్‌కే ఫాస్టాగ్ జారీ చేశారని నిర్ధారించేందుకు ఈ కొత్త కేవైవీ ప్రాసెస్ అందుబాటులోకి తెచ్చారు. విండ్ షీల్డ్‌పై ఫాస్టాగ్ అంటించారా లేదా అనేది సైతం దీని ద్వారా తెలిసిపోనుంది. ఒకసారి నో యువర్ వెహికల్ పూర్తి చేస్తే మూడేళ్ల వరకు వాలిడ్ లో ఉంటుంది. మూడేళ్ల తర్వాత రీ-కేవైవీ పూర్తి చేయాల్సి ఉంటుంది.

# పునరాగమనంపై నజర్.. సెంచరీలతో రెచ్చిపోతున్న నాయర్..!

ఇంగ్లండ్ పర్యటనలో విఫలమైన కరుణ్ నాయర్ రంజీ ట్రోఫీలో సెంచరీలతో చెలరేగిపోతున్నాడు. తొలి మ్యాచ్‌లో గోవా జట్టుపై శతకం(174 నాటౌట్)తో రెచ్చిపోయిన నాయర్ ఇప్పుడు కేరళపైనా బ్యాట్ ఝులిపించాడు. మొదటి రోజున ఆరంభంలోనే కష్టాల్లో పడిన కర్నాటకను సెంచరీతో ఆదుకున్నాడీ సొగసరి బ్యాటర్. వరుసగా రెండో శతకంతో రెచ్చిపోయిన నాయర్ భారత టెస్టు జట్టులో మళ్లీ చోటు ఆశిస్తున్నాడు. తనలాంటి బ్యాటర్‌ను ఒక్క సిరీస్‌కే పరిమితం చేయడం తగదని సెలెక్టర్లను ప్రశ్నిస్తున్న అతడు.. తన రంజీ ఫామ్‌ను లెక్కలోకి తీసుకోవాలని కోరుతున్నాడు. క్రికెట్ నాకో అవకాశం ఇవ్వు అని సెలెక్టర్లను ఆకర్షించిన నాయర్ ఇంగ్లండ్ పర్యటనలో తేలిపోయాడు. ఒకేఒక అర్ధశతకం మినహా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు అతడు. ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో 205 రన్స్ చేశాడంతే. దాంతో.. నాయర్‌పై వేటు వేశారు సెలెక్టర్లు. వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌కు అతడి స్థానంలో సాయి సుదర్శన్‌కు అవకాశమిచ్చారు. కోచ్ గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మద్దతు ఉండడంతో.. సుదర్శన్‌కు ఢోకా లేనట్టే. ఈ పరిస్థితుల్లో తానకు మరొక ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్న నాయర్ రంజీలో శతకాలతో పునరాగమనంపై ఆశలు పెట్టుకున్నాడు. త్వరలో జరుగబోయే దక్షిణాఫ్రికా సిరీస్‌కు తీసుకుంటారా? లేదా? అని సెలెక్టర్లకు సవాల్ విసురుతున్నాడీ డాషింగ్ బ్యాటర్.




13 పరుగులకే
గ్రూప్ బీలోని కర్నాటక టాస్ గెలిచి బ్యా టింగ్ ఎంచుకుంది. శుభారంభంతో కేరళ బౌలర్లను ఒత్తిడికి గురిచేయాలనుకున్న ఓపెనర్ల వ్యూహం ఫలించలేదు. కేవీ అనీశ్(8), మయాంక్ అగర్వాల్(5)లు 13 పరుగులకే డగౌట్ చేరారు. ఆ దశలో క్రీజులోకి వచ్చిన కరుణ్ నాయర్(142 నాటౌట్) క్రీజులో పాతుకుపోయాడు. ఆపద్బాంధవుడి పాత్ర పోషించిన అతడు క్రిష్ణన్ శ్రీజిత్(65), రవిచంద్రన్ స్మరన్(88 నాటౌట్)లతో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. దాంతో.. మొదటి రోజు ఆట ముగిసే సరికి కర్నాటక 319-3తో పటిష్ట స్థితిలో నిలిచింది. వడోదరాలో వర్షం కారణంగా బెంగాల్, బరోడా జట్లమధ్య తొలిరోజు మ్యాచ్ సాధ్యం కాలేదు. రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో యశస్వీ జైస్వాల్ హాఫ్ సెంచరీతో రాణించినా.. మిగతావారు చేతులెత్తేశారు. దాంతో.. ముంబై 254కే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ కోల్పోకుండా 10 రన్స్ చేసిన రాజస్థాన్ ఇంకా 244 పరుగులు వెనకబడి ఉంది. అభిషేక్ రెడ్డి(76), శ్రీకర్ భరత్(93)లు అర్ధ శతకాలు బాదడంతో ఆట ముగిసే సరికి 3 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది ఆంధ్ర.

## స్పోర్ట్స్


### భారత్ ఆశలన్నీ రిషబ్ పంత్ పైనే..




బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ గ్రౌండ్ వేదికగా సౌతాఫ్రికా-ఎ, భారత్-ఎ మధ్య జరుగుతున్న తొలి అనాధికారిక టెస్టు రసవత్తరంగా మారింది. 275 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు పోరాడుతోంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా-ఎ టీమ్ 4 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. చివరి రోజు ఆటలో భారత్ విజయానికి ఇంకా 156 పరుగులు కావాలి. క్రీజులో కెప్టెన్ రిషబ్ పంత్(64), ఆయూష్ బదోని(0) ఉన్నారు. మొదటి ఇన్నింగ్స్‌లో పంత్ నిరాశపరిచినప్పటికీ (17 పరుగులు).. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం అద్భుతమైన నాక్ ఆడుతున్నాడు. భారత్ ఆశలన్నీ పంత్ పైనే ఉన్నాయి. పంత్‌తో పాటు బదోని కూడా రాణించాల్సిన అవసరముంది. వీరిద్దరూ ఔటైతే తర్వాత చెప్పుకోదగ్గ బ్యాటర్లు ఎవరూ లేరు. 30/0 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికా-ఎ టీమ్.. అదనంగా 169 పరుగులు చేసి ఆలౌటైంది. ఆఫ్ స్పిన్నర్ తనుశ్ కొటియాన్ (%ఝుఅబంష్ట్ర ఖశేఋుఅ%) మరోసారి నాలుగు వికెట్లతో సఫారీల పతనాన్ని శాసించగా.. అన్షుల్ కాంబోజ్ మూడు, గుర్నూర్ బ్రార్ రెండు వికెట్లు సాధించారు. సౌతాఫ్రికా బ్యాటర్లలో లెసెగో సెనోక్వానే (37), జుబేర్ హంజా (37) రాణించారు.

### రేపే ఐసీసీ వుమెన్స్ వన్డే వరల్డ్ కప్.. ప్రదర్శన ఇవ్వనున్న సింగర్ సునిధి చౌహాన్..!

ఐసీసీ వుమెన్స్ వన్డే వరల్డ్ కప్ చివరి దశకు చేరుకుంది. భారత్-దక్షిణాఫ్రికా మధ్య ఆదివారం టైటిల్ మ్యాచ్ జరుగనున్నది. తొలిసారిగా విజేతగా నిలువాలని రెండుజట్లు ఉత్సాహంతో ఉన్నాయి. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చిన మహిళ ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌కు.. నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియం సిద్ధమైంది. ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రముఖ సినీ నేపథ్య గాయని సునిధి చౌహాన్ అలరించనున్నది. తన పాటలతో ప్రేక్షకులతో పాటు క్రికెటర్లను సైతం సునిధిని అలరిస్తారని ఐసీసీ ప్రకటించింది. అదే సమయంలో స్టేడియం అద్భుతమైన లేజర్ షో అలరించనున్నది. 350 మందితో ప్రదర్శనతో పాటు డ్రోన్ ప్రదర్శన అలరించనున్నది. ఇదిలా ఉండగా రెండుదేశాల మధ్య జరిగిన 34 వన్డేలు జరగ్గా.. 20 విజయాలతో పైచేయి సాధించింది. ప్రపంచ కప్‌లో గట్టిపోటీ ఉండనున్నది. ఆరు వన్డే



ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో భారత్ మూడు విజయాలు సాధించింది. కానీ, దక్షిణాఫ్రికా గత మూడు మ్యాచ్‌ల్లో భారత్‌ను ఓడించింది. 2017 తర్వాత ఈ గ్లోబల్ ఈవెంట్‌లో భారత్ ఓడిపోని ఏకైక జట్టు దక్షిణాఫ్రికా. ప్రపంచ కప్ చరిత్రలో ఆస్ట్రేలియా (ఎనిమిది), న్యూజిలాండ్ (ఐదు) మాత్రమే ఇంతకు ముందు కంటే ఎక్కువ సార్లు వరుస మ్యాచుల్లో భారత్‌ను ఓడించాయి. కాబట్టి భారత జట్టు ఫైనల్‌లో దక్షిణాఫ్రికా చేతిలో వరుసగా మూడు సార్లు ఓడిపోయినందుకు ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది.



# ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ..

## స్టన్నింగ్‌గా శర్వానంద్ బైకర్ గ్లింప్స్

టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటి శర్వా 36. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి బైకర్ టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ.. ఇటీవలే టైటిల్ లుక్ కూడా విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా మేకర్స్ బైకర్ గ్లింప్స్ షేర్ చేశారు. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ కట్ చేసిన గ్లింప్స్ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది. తాజాగా రిలీజ్ చేసిన గ్లింప్స్ మరోసారి మూవీ లవర్స్ కు థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నట్టు చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. శర్వా 36లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో నటిస్తుండగా.. బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.




## ‘పెద్ది’లో జాన్వీ కపూర్ పాత్ర ఇలా

అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్.. తెలుగులో చేస్తున్న రెండో సినిమా ‘పెద్ది’. రామ్ చరణ్ హీరోగా నటిస్తుండగా.. షూటింగ్ జోరుగా సాగుతోంది. ఈ నెలలో తొలి పాట రిలీజ్ చేస్తారనే టాక్ నడుస్తోంది. ఇప్పుడు ఎలాంటి ప్రకటన లేకుండా జాన్వీ కపూర్‌కి సంబంధించిన ఫస్ట్ లుక్స్ రిలీజ్ చేశారు. ఆమె పాత్ర ఎలా ఉండబోతుందో చిన్న హింట్ ఇచ్చారు. ‘దేవర’లో ఎన్టీఆర్ సరసన పల్లెటూరి అమ్మాయిలా చేసిన జాన్వీ కపూర్.. ‘పెద్ది’లోనూ దాదాపు అలాంటి రోల్ లోనే కనిపించనుంది. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్స్‌తో క్లారిటీ వచ్చేసింది. అచ్చియమ్మ అనేది జాన్వీ పాత్ర పేరు. చూస్తుంటే ఈమెది మైక్ సెట్టింగ్ నిర్వహించే పాత్రలా కనిపిస్తుంది. కొన్నిరోజులు ఆగితే ఈ విషయమై క్లారిటీ రావొచ్చు. ‘పెద్ది’ మూవీ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్నారు. రామ్ చరణ్, జాన్వీ కపూర్ హీరోహీరోయిన్లుగా కాగా.. ‘మీర్జాపూర్’ ఫేమ్ దివ్యేందు, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమన్ సంగీతమందిస్తున్నారు. బుచ్చిబాబు దర్శకుడు. వచ్చే మార్చి 27న మూవీని థియేటర్లలోకి తీసుకొస్తామని ప్రకటించారు. కానీ షూటింగ్స్‌లో కాస్త ఆలస్యమవుతోందనే టాక్ వినిపిస్తుంది. మరి అనుకున్న తేదీకి వస్తారా లేదంటే వాయిదా పడొచ్చా అనేది తెలియాల్సి ఉంది.

## అల్లు ఫ్యామిలీ వేడుకలో మెగా కుటుంబం సందడి




మెగా ఫ్యామిలీలో మరో శుభవార్త! యంగ్ హీరో అల్లు శిరీష్ పెళ్లి పీటలెక్కేందుకు సిద్ధమయ్యారు. తన ప్రేయసి, బిజినెస్ ఫ్యామిలీకి చెందిన నయనిక రెడ్డితో ఆయన నిశ్చితార్థం శుక్రవారం (అక్టోబర్ 31) హైదరాబాద్‌లో అట్టహాసంగా జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య అల్లు శిరీష్-నయనిక ఉంగరాలు మార్చుకున్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను శిరీష్ స్వయంగా తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. అయితే ఈ వేడుకలో మెగా ఫ్యామిలీ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి డెనిమ్ జాకెట్, జీన్స్‌తో సూపర్ లుక్‌లో ఉండగా.. రామ్ చరణ్-ఉపాసన, వరుణ్ తేజ్-లావణ్య త్రిపాఠి దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలను మీరు కూడా చూసేయండి.

# దేవరతో లాభాలు.. ’ఓజీ’ ఎందుకు కొనలేదంటే..: నిర్మాత




టాలీవుడ్ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... దేవర సినిమా భారీగా లాభాలు అందించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రష్మిక మందన్న నటిస్తున్న కొత్త సినిమా గర్ల్‌ఫ్రెండ్‌కు ఆయన నిర్మాతగా ఉన్న విషయం తెలిసిందే. గతంలో బేబీ సినిమాకు సహ నిర్మాతగా కూడా ఉన్నారు. ఇప్పటి వరకు సుమారు 100కు పైగా సినిమాలను ధీరజ్ డిస్ట్రిబ్యూట్ చేశారు. తాను ఎక్కువగా క్రిష్ణా, గుంటూరు, సీడెడ్‌లలో చాలా సినిమాలను డిస్ట్రిబ్యూటర్‌గా కొనసాగారు.
ప్రముఖ నిర్మాత నాగవంశీతో తనకు ఎక్కువ అనుబంధం ఉన్నట్లు ధీరజ్ పేర్కొన్నారు. వంశీతో ఉన్న పరిచయం వల్ల దేవర సినిమాను క్రిష్ణా, అనంతపురం జిల్లాలలో డిస్టిబ్యూటర్‌గా విడుదల చేశానన్నారు. అయితే, తాను అనుకున్న లాభం కంటే ఎక్కువగానే వచ్చినట్లు ఆయన ఇలా తెలిపారు. ‘దేవర సినిమా చాలామందికి డబ్బులు మిగిల్చింది. అయితే, ఒకరిద్దరు నష్టపోయి ఉండొచ్చు కూడా.. వారికి ఏదోరూపంలో వంశీ న్యాయం చేస్తారు. నాగవంశీ సినిమాలు తీసుకున్నవారు ఎవరూ నష్టపోరు. ఒకవేళ ఎవరైనా నష్టపోతే వారిన తప్పకుండా ఆదుకుంటారు. ఇండస్ట్రీలో ఈ విధంగా డిస్ట్రిబ్యూటర్స్‌ను ఆదుకునే ఏకైక నిర్మాత నాగవంశీ మాత్రమే.. కానీ, వార్2 సినిమాతో మాతో పాటు ఆయన కూడా భారీగా నష్టపోయారు. వార్2 మూవీ బాలీవుడ్ వాళ్లది కాబట్టి నష్టపోయిన వారికి ఆయన కూడా ఏం చేయలేకపోయారు. అయినప్పటికీ ఏదో రూపంలో న్యాయం చేస్తారు.’ అని ధీరజ్ అన్నారు. ఏపీలో ఓజీ సినిమా డిస్ట్రిబ్యూట్ చేయాలని తాను అనుకున్నట్లు ధీరజ్ ఇలా చెప్పారు. క్రిష్ణా జిల్లాలో ఓజీ డిస్ట్రిబ్యూట్ కోసం ఏకంగా రూ. 12 కోట్లు అడిగడంతో రిస్క్ చేయడం ఎందుకని వదిలేసినట్లు ఇలా తెలిపారు. ‘ఓజీ సినిమాకు మంచి మార్కెట్ ఉంది. కానీ, అంతకు మించి ఎక్కువ డీల్స్ జరిగాయి. ఓజీ మేకర్స్ చెప్పిన మొత్తానికి కొంటే నష్టం తప్పదని వదిలేశాను. మొదటిరోజు భారీ కలెక్షన్స్ వచ్చినప్పటికీ లాంగ్ రన్‌లో రూ. 5 కోట్లకు పైగా కలెక్షన్స్ రావచ్చని ఒక అంచనా ఉంది. కానీ, ఓజీ కోసం రూ. 12 కోట్లు అడగడంతో వద్దని వదిలేశాను. అని ధీరజ్ చెప్పారు. అయితే, బాక్సాఫీస్ లెక్కల ప్రకారం క్రిష్ణా జిల్లాలో ఓజీ రూ. 8 కోట్లు రాబట్టిందని సమాచారం.



# రవితేజ మాస్ జాతరలో ఆ ఇద్దరు కమెడియన్లు మిస్..

## రన్‌టైం ఎంత ట్రిమ్ చేశారంటే..?

టాలీవుడ్ యాక్టర్ రవితేజ నటించిన మాస్ జాతర థియేటర్లలో సందడి చేస్తున్న విషయం తెలిసిందే. సామజవరగమన ఫేం రైటర్ భాను బొగవరపు డైరెక్ట్ చేసిన ఈ మూవీలో రవితేజ రైల్వే పోలీసాఫీసర్‌గా నటించాడు. అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. మొదట ఈ చిత్రంలో కమెడియన్స్ సత్య, గెటప్ శ్రీను నటిస్తున్నట్టు ఇప్పటికే ప్రమోషనల్ పోస్టర్ల ద్వారా తెలియజేశారు. అయితే ఫైనల్ కట్ వచ్చే సరికి మాత్రం వారి సన్నివేశాలు మిస్సయ్యాయి. ముందుగా మేకర్స్ 160 నిమిషాల రన్‌టైం ప్లాన్ చేశారట. అయితే ఆ తర్వాత ఈ నిడివిని 144 నిమిషాలకు ట్రిమ్ చేశారు. రవితేజ ఎంటర్‌టైనింగ్ స్టైల్ ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే సత్యలాంటి పర్‌ఫెక్ట్ కామిక్ స్టైల్ ఉన్న కమెడియన్ సన్నివేశాలుంటే సినిమాకు మరింత ప్లస్ అయ్యేదనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంతకీ మేకర్స్ ఫైనల్ కట్‌లో సత్య, గెటప్ శీను సీన్లు ఎందుకు ట్రిమ్ చేశారనేది సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెరకెక్కించారు. ఈ చిత్రానికి బలగం ఫేమ్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com